ప్రతి నిత్యం తాజా వార్తలతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక
సుఫల అక్షరం
తెలుగు దినపత్రిక సామాన్యుడి అస్త్రం
Your Ad Here.
ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్ ) కొరకు సంప్రదించండి
EDITOR & PUBLISHER: 9391690609, OFFICE: 7893003409.
aksharamtsnews@gmail.com .... www.aksharamtelugudaily.com

www.aksharamtelugudaily.com
RNI NO: TELTEL/2018/75419

# సుఫల అక్షరం
సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక
SUPHALA AKSHARAM

SUNDAY 28TH SEPTEMBER 2025 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 08 ISSUE : 181 COST : 3\- KHAMMAM, TELANGANA

ఆదివారం 28 సెప్టెంబర్ 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 181 వెల : రూ.3/- ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## ఫ్రెండ్లీ పోలీసింగ్‌తో ముందుకు వెళతా

నూతన డీజీపీగా నియమితులైన శివధర్ రెడ్డి



# కన్నీటి కరూర్

## తొక్కిసలాటలో 38 మంది దుర్మరణం..

-వందమందికి పైగా క్షతగాత్రులు
-తమిళనాడు కరూర్‌లో టీవీకే ప్రచార సభ..
ఉదయం నుంచే జనం పడిగాపులు
-నాలుగు గంటలు ఆలస్యంగా వచ్చిన విజయ్..
ఇరుకు రోడ్డులో కిక్కిరిసిన జనం
-సభ ముగియగానే అదుపుతప్పిన పరిస్థితి..
ఒకరిమీద ఒకరు పడి తొక్కిసలాట
-హుటాహుటిన కరూర్ చేరుకున్న సీఎం స్టాలిన్..
హైకోర్టు రిటైర్డ్ జడ్జితో విచారణ





**చెన్నై, సెప్టెంబరు 27 :** తమిళనాట పెను విషాదం చోటుచేసుకుంది. ఒక రాజకీయ సభ... మృత్యు వేదికగా మారింది. తమిళ సినీ నటుడు, తమిళ వెట్రి కళగం (టీవీకే) అధ్యక్షుడు విజయ్ శనివారం కరూర్‌లో నిర్వహించిన రోడ్‌షోలో మరణ మృదంగం మోగింది. లెక్కకు మిక్కిలిగా జనం తరలివచ్చారు. దారులు మొత్తం కిక్కిరిసిపోయాయి. పరిస్థితి అదుపు తప్పి... తొక్కిసలాటకు దారి తీసింది. అధికార వర్గాలు అందించిన సమాచారం ప్రకారం... ఈ విషాదంలో 38 మంది మరణించారు. వంద మందికిపైగా గాయపడ్డారు. మృతుల్లో ఏడుగురు పిల్లలు, 17 మంది వరకు మహిళలు ఉన్నారు. 12మంది పరిస్థితి విషమంగా ఉందని... మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశముందని తెలుస్తోంది. తమిళ నటుడు విజయ్ టీవీకే పేరుతో రాజకీయ పార్టీ ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. వచ్చే ఏడాది జరగనున్న అసెంబ్లీ ఎన్నికల కోసం ఇప్పటి నుంచే ప్రచారం ప్రారంభించారు. గత మూడు వారాలుగా ప్రతి శని, ఆదివారాల్లో 'ర్యాలీ'లు నిర్వహిస్తున్నారు. శనివారం... నామక్కల్, కరూర్‌లో సభలు ఏర్పాటు చేశారు. ఉదయం పది గంటలకు నామక్కల్ రావాల్సిన విజయ్... మూడు గంటలు ఆలస్యంగా అక్కడికి చేరుకున్నారు. సాయంత్రం 3 గంటలకు కరూర్‌లోని వేలుచామిపురం వద్దకు విజయ్ వస్తారని నిర్వాహకులు ప్రకటించారు. కానీ... ఉదయం 11 గంటల నుంచే కరూర్ వీధులు జనంతో కిక్కిరిసిపోయాయి. తమ అభిమాన (కథా)నాయకుడిని చూసేందుకు యువకులతోపాటు... పిల్లలు, మహిళలూ భారీగా తరలి వచ్చారు. ఎండ మండిపోతున్నా లెక్క చేయకుండా గంటలకొద్దీ వేచి చూశారు. చివరికి... నాలుగు గంటలు





## తెలంగాణ పెట్టుబడులకు గమ్యస్థానం

ఎన్నో పర్యాకట కేంద్రాలు ఉన్నాయి
శాంతిభద్రతల విషయంలోనూ ముందున్నం
ప్రపంచ నగరాలతో పోటీపడుతున్న హైదరాబాద్
టూరిజం కంక్లేవ్‌లో సిఎం రేవంత్ రెడ్డి వెల్లడి

**హైదరాబాద్,సెప్టెంబర్27:** తెలంగాణలో నూతన టూరిజం పాలసీ తీసుకొచ్చామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. హైదరాబాద్‌లో రక్షణ, శాంతిభద్రతల గురించి ఆలోచించాల్సిన అవసరం లేదు. శాంతిభద్రతల విషయంలో దేశంలోనే హైదరాబాద్‌కు మొదటి స్థానంలో ఉందని కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రపంచ ప్రఖ్యాత నగరాలతో హైదరాబాద్ పోటీ- పడుతోంది. తెలంగాణలో పెట్టు-బడులు పెట్టండి.. మీకు అండగా



## ఒడిశాలో రూ. 60,000 కోట్ల అభివృద్ధి పనులు ప్రారంభించిన మోదీ

ఒడిశాకు ప్రధాని మోదీ భారీ కానుక గ్రీన్ టెలికాం టవర్ కాంప్లెక్స్ ఆరంభం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శనివారం (సెప్టెంబర్ 27) ఒడిశాలోని ఝార్సుగూడ జిల్లాలో రూ.60,000 కోట్లకు పైగా విలువైన అభివృద్ధి ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఒడిశా ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మాఝీ కూడా హాజరయ్యారు. టెలికమ్యూనికేషన్, రైల్వేలు, ఆరోగ్య సంరక్షణ, ఉన్నత విద్య, నైపుణ్యాభివృద్ధి, గ్రామీణ గృహనిర్మాణం వంటి విభాగాల్లో పలు కీలక ప్రాజెక్టులు ప్రారంభం అయ్యాయి. టెలికమ్యూనికేషన్ రంగంలో దాదాపు రూ.37,000 కోట్ల వ్యయంతో 97,500 పైగా 4%+% మొబైల్ టవర్లు ఏర్పాటు చేశారు. వీటిలో ఏర్పాటు చేసిన 92,600 టవర్లు, అలాగే డిజిటల్ ఇండియా ఫండ్ కింద నిర్మించిన 18,900 టవర్లు ఉన్నాయి. ఈ



టవర్లు సుమారు 26,700 గ్రామాలను కలుపుతూ, రెండు

## తెలంగాణలో పలువురు ఐపీఎస్‌ల బదిలీ

నగర పోలీస్ కమిషనర్‌గా సజ్జన్నార్
హోంశాఖ ప్రత్యేకకార్యదర్శిగా సివి ఆనంద్
ఆర్టీసీ ఎండిగా నాగిరెడ్డి నియామకం

**హైదరాబాద్,సెప్టెంబర్27:** తెలంగాణలో భారీగా ఐపీఎస్, ఐఏఎస్ అధికారులను బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. తెలంగాణలో 23 మంది ఐపీఎస్ అధికారులను ప్రభుత్వం బదిలీ చేసింది.




## బిసిలకు రిజర్వేషన్లు అడ్డుకోవద్దు

మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి



## ఉధృతంగా ప్రవహిస్తున్న మూసీ

పరివాహక ప్రాంత ప్రజలకు హెచ్చరిక
గత 30 ఏళ్లలో ఎన్నడూ లేనంతగా వరద
మూసీ ప్రాంతాల్లో హైడ్రా కమిషనర్ రంగనాథ్ పర్యటన
ఎంజిబిఎస్ సందర్శించి పరిస్థితిపై ఆరా



# కన్నీటి కరూర్

ఆలస్యంగా రాత్రి 7 గంటల తర్వాత విజయ్ అక్కడికి చేరుకున్నారు. తన సభల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసుకున్న బస్సు పైకి ఎక్కి విజయ్ ప్రసంగం ప్రారంభించగానే... అభిమానులు ఉద్రేకాలుగాపోయారు. ఆయన ప్రసంగం ముగియడానికి కొద్దిసేపటి ముందే తొక్కిసలాట మొదలైంది. తీవ్రమైన ఎండ, ఉక్కపోతతో అప్పటికే నీరసించిన జనంలో కొందరు స్పృహతప్పి పడిపోయారు.

ఇది గమనించిన విజయ్ టీమ్ అప్రమత్తమైంది. విజయ్ కూడా తన ప్రసంగాన్ని ఆపివేసి... బస్సు పైనుంచే వాటర్ బాటిళ్లు విసిరేశారు. విజయ్ అక్కడి నుంచి బస్సులో బయలుదేరగానే... పరిస్థితి పూర్తిగా అదుపు తప్పింది. ఉదయం నుంచి ఎండలో ఉండి... మాడిపోయిన జనం ఒక్కసారిగా అక్కడి నుంచి కదిలారు. విజయ్‌ని స్పష్టంగా చూడాలని గోడలు, చెట్లు ఎక్కిన వాళ్లు కిందికి దూకారు. విద్యుత్ సరఫరా ఆగిపోవడంతో చీకట్లు అలుముకున్నాయి. అసలే ఇరుకు రోడ్డు... చీకటి... అటు జన ప్రవాహం, ఇటు ఒకరిమీద ఒకరు పడటంతో తొక్కిసలాట మొదలైంది. పెను విషాదానికి ఇదే కారణమైంది.

హాహాకారాలు... ఆర్తనాదాలు

తొక్కిసలాట సమయంలో పోలీసులూ అసహాయులుగా మారిపోయారు. పరిస్థితిని అదుపులోకి తేవడం వారికి అసాధ్యంగా మారింది. చీకట్లో ఏం జరుగుతోందో ఎవరికీ అర్థం కాలేదు. తొక్కిసలాటలో చిక్కుకున్న జనం ఊపిరాడక ఉక్కిరిబిక్కిరైపోయారు. 'సాయం చేయండి... ప్లీజ్... పోలీస్' అంటూ ఆర్తనాదాలు చేశారు. చాలామంది అక్కడే స్పృహ కోల్పోయారు. దారులన్నీ జనసంద్రంగా మారడంతో అంబులెన్స్‌లు కూడా వేగంగా చేరుకోలేకపోయాయి.

కన్నీటి సంద్రంలా కరూర్ ప్రభుత్వాస్పత్రి

క్షతగాత్రులను తరలించేందుకు సమారు 50 అంబులెన్స్‌లను ఉపయోగించారు. క్షతగాత్రులు, మృతదేహాలు, బాధిత కుటుంబీకుల రోదనలతో కరూర్ ప్రభుత్వాస్పత్రి శోకసముద్రంలా మారింది. ఒక్కో అంబులెన్స్‌లో నలుగురైదుగురు క్షతగాత్రులను కూడా తీసుకొచ్చారు. ఇక్కడ 80 మందికి పైగా క్షతగాత్రులు ఈ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. మరికొంతమంది క్షతగాత్రులు ప్రైవేటు ఆసుపత్రుల్లో చేరి చికిత్స పొందుతున్నారు.

విచారణకు ఆదేశం...

ఈ విషాదంపై ముఖ్యమంత్రి స్టాలిన్ సచివాలయంలో ఉన్నతస్థాయిలో సమీక్షించారు. మృతుల కుటుంబాలకు రూ.10 లక్షల పరిహారం ప్రకటించారు. క్షతగాత్రులకు రూ.లక్ష చొప్పున అందిస్తామని ప్రకటించారు. అలాగే... ఈ ఘటనపై హైకోర్టు రిటైర్డ్ న్యాయమూర్తి జస్టిస్ అరుణా జగదీశన్ నేతృత్వంలో న్యాయ విచారణకు ఆదేశించారు. ఆదివారం ఉదయం కరూర్ వెళ్లాలని భావించినప్పటికీ... శనివారం రాత్రికే ప్రత్యేక విమానంలో అక్కడికి చేరుకున్నారు. జరిగిన విషాదంపై విచారణకు ఆదేశించారు. ఇక... స్టాలిన్ కుమారుడు, మంత్రి ఉదయనిధి స్టాలిన్ తన దుబాయ్ పర్యటనను రద్దు చేసుకుని, విమానాశ్రయం నుంచి నేరుగా కరూర్ చేరుకున్నారు.

నా గుండె బద్దలైంది: విజయ్

కరూర్ నుంచి తిరుచ్చి విమానాశ్రయం చేరుకున్న నటుడు విజయ్.. మీడియాతో మాట్లాడకుండానే వెళ్లిపోయారు. ఆ తర్వాత ఆయన దీనిపై ఒక ప్రకటన విడుదల చేశారు. "నా గుండె బద్దలైపోయింది. భరించలేని బాధతో విలవిలలాడుతున్నాను. ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నాను" అని విజయ్ పేర్కొన్నారు.

ప్రముఖుల దిగ్భ్రాంతి

కరూర్ విషాదంపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని నరేంద్ర మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు సంతాపం ప్రకటించారు. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, తమిళనాడు గవర్నర్ రవి, ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తదితర ప్రముఖులు కూడా బాధితులకు తమ ప్రగాఢ సానుభూతి ప్రకటించారు.

అదుపు చేయలేకనే.. విషాదాలు

ఫిబ్రవరిలో ఢిల్లీలోని రైల్వేస్టేషన్‌లో తొక్కిసలాట జరిగి 18 మంది ప్రాణాలు కోల్పోయారు. జూన్‌లో బెంగళూరులో ఆర్సీబీ జట్టు ఐపీఎల్ విజయోత్సవ కార్యక్రమం నేపథ్యంలో తొక్కిసలాట జరిగి 11 మంది చనిపోయారు.. ఇప్పుడు తమిళనాడులో విజయ్ రాజకీయ సభలో తొక్కిసలాటలో 38 మంది వరకు మృతి చెందారు.. వీటన్నింటికీ కారణం తక్కువ స్థలంలో ఎక్కువ మంది గుమిగూడటం, ఎవరికి వారు తామే ముందుకు దూసుకుపోవడానికి ప్రయత్నించడం.. అన్నింటికన్నా ముఖ్యంగా గుంపును కట్టడి (క్రౌడ్ మేనేజ్‌మెంట్) చేయలేకపోవడమే. మన దేశంలో రైల్వేస్టేషన్లు, బస్టాండులు, మార్కెట్లు, సినిమా హాళ్లు వంటివి ఎప్పుడూ కిక్కిరిసే కనిపిస్తాయి. ఇక జాతరలు, వేడుకల సమయంలో జనం గుమిగూడటమూ సాధారణమే. దానికితోడు సినీ నటుల కార్యక్రమాలు, రాజకీయ సభలు, ర్యాలీలకు భారీగా జనం పోటెత్తుతుంటారు. అలాంటి చోట్ల తొక్కిసలాట జరగకుండా జనాన్ని కట్టడి చేయడమే కీలకం. తగిన భద్రతా ఏర్పాట్లు చేయడం నుంచి ఆధునిక సాంకేతికతను వినియోగించడం దాకా ఇందుకు ఎన్నో మార్గాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. వరల్డ్ రీసోర్సెస్ ఇన్‌స్టిట్యూట్ ఇండియా నివేదిక ప్రకారం.. ఏ ప్రదేశంలోనైనా ప్రతి చదరపు మీటరుకు నలుగురు వ్యక్తులు ఉంటే అది కిక్కిరిసిన పరిస్థితి. అదే ఆరుగురి చొప్పున ఉంటే ప్రమాదకర పరిస్థితి. తొక్కిసలాటలకు అవకాశం ఎక్కువ.

ప్రస్తుతం హెచ్‌డీ కెమెరాలు, అవి చిత్రీకరించే దృశ్యాల ఆధారంగా గుమిగూడిన జనం పరిస్థితిని విశ్లేషించే సాంకేతికతలు అందుబాటులోకి వచ్చాయి. ఎక్కడ ఎక్కువ జనం గుమిగూడారు? గుంపులో జనం ఎటువైపు కదులుతున్నారు? తొక్కిసలాట జరిగే పరిస్థితి నెలకొందా? అన్నది ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ.. జనాన్ని నియంత్రించేలా, మరోవైపు మళ్లించేలా క్షేత్రస్థాయిలోని సిబ్బందిని సూచనలు ఇచ్చేందుకు అవకాశం ఉంటుంది. ఇక భారీగా గుమిగూడిన జనం మధ్య అక్కడక్కడా ఖాళీ ప్రదేశం ఉండేలా ఏర్పాట్లు చేయాలని.. ఏదైనా ఇబ్బంది ఏర్పడితే తొక్కిసలాట జరగకుండా ఉపకరిస్తుందని నిపుణులు చెబుతున్నారు. జనం గుమిగూడిన ప్రాంతానికి సినీ నటులు, రాజకీయ నాయకులు, ప్రముఖులు వస్తే.. వారిని చూడటానికి అంతా ఒక్కసారిగా ఎగబడి తొక్కిసలాట దారితీస్తుంది. అలాంటి సమయంలో కచ్చితమైన ముందుజాగ్రత్త చర్యలు చేపట్టేలా కఠినమైన నిబంధనలు అమలు చేయాలి. జనం కిక్కిరిసిపోయే పరిస్థితి ఏర్పడితే ముందుగానే జాగ్రత్తపడేలా ప్రజల్లో అవగాహన కల్పించడమూ కీలకం.

ప్రభంజనం... ఆంక్షలు... వివాదాలు!

ప్రేక్షకులకు, ప్రజలకు విజయ్‌గా సుపరిచితుడైన ఆయన పూర్తి పేరు... జోసెఫ్ విజయ్ చంద్రశేఖర్. తమిళనాట 'ఇలయ దళపతి'గా పేరు తెచ్చుకున్నారు. తమిళనాట విజయ్ రాజకీయ రంగ ప్రవేశం పెను సంచలనం సృష్టించింది. గత ఏడాది 'తమిళ వెట్రి కళగం' (తమిళ విజయం పార్టీ) ఏర్పాటు చేశారు. అక్టోబరు 27న విల్లుపురంలో తొలి రాజకీయ సభకు భారీగా జనం తరలి వచ్చారు. ఆ తర్వాత... నిర్వహించిన సభల్లోనూ ఇదే పరిస్థితి. సభలకు వచ్చే జనాన్ని అదుపు చేయడం పోలీసులకు కష్టసాధ్యంగా మారింది. దీంతో విజయ్ ప్రచారానికి పలు నిబంధనలు విధించారు. అయితే దీనిని సవాల్ చేస్తూ ఆయన పార్టీ హైకోర్టును ఆశ్రయించింది. న్యాయస్థానం పోలీసుల నిబంధనల పట్ల అసంతృప్తి వ్యక్తం చేస్తూనే, అన్ని పార్టీల నేతల ప్రచారానికి ఒకే విధమైన నిబంధనలు రూపొందించాలని ఆదేశించింది.


## తెలంగాణ పెట్టుబడులకు

# గమ్యస్థానం

ఉండటంతో పాటు.. లాభాలను అందించే బాధ్యత కూడా ప్రభుత్వం తీసుకుంటుందని సీఎం అన్నారు. హైదరాబాద్ శిల్పారామంలో ఏర్పాటు చేసిన వరల్డ్ టూరిజం డే మొదటి కాంక్లేవ్‌లో సీఎం పాల్గొని ప్రసంగించారు. 'గోల్కొండ, రామోజీ ఫిల్మ్‌సిటీ- వంటి ప్రముఖ పర్యాటక ప్రాంతాలు హైదరాబాద్‌లో ఉన్నాయి. ఎకో, మెడికల్, హెల్త్ -టెంపుల్ టూరిజాన్ని ప్రోత్సహించాలని నిర్ణయించాం. హైదరాబాద్ ఓల్డ్ సిటీ- కాదు.. ఒరిజినల్ సిటీ-. ఆపరేషన్ సిందూర్ సమయంలోనూ.. హైదరాబాద్‌లో ప్రపంచ సుందరీమణుల పోటీలు నిర్వహించాం. ఇది అత్యంత సురక్షితమైన నగరమని నిరూపించామన్నారు. తెలంగాణలో పెట్టుబడులకు ఎలాంటి ఢోకా లేదన్నారు. పెట్టుబడులకు హైదరాబాద్ అత్యంత అనుకూలమైన నగరం అని అన్నారు. పారులకు అత్యుత్తమ భద్రత కల్పిస్తున్నామని సీఎం రేవంత్ చెప్పారు. పదేండ్లు టూరిజానికి పాలసీ లేదన్న సీఎం రేవంత్.. కాంగ్రెస్ వచ్చాక సమగ్ర పాలసీ తెచ్చామన్నారు. ఏ రాష్ట్రానికి లేని టూరిజం స్పాట్లు- తెలంగాణకు ఉన్నాయన్నారు. ఎకో, హెల్త్, మెడికల్ టూరిజాన్ని ప్రోత్సహించాలని నిర్ణయించామని తెలిపారు. తెలంగాణలో పెట్టు-బడులు పెడితే.. భద్రత కల్పించే బాధ్యత తమదేనన్నారు. టెంపుల్ టూరిజాన్ని మరింతగా ప్రోత్సహిస్తున్నామని చెప్పారు. హైదరాబాద్ లో రక్షణ శాంతిభద్రతల గురించి ఆలోచించాల్సిన అవసరం లేదన్నారు. హైదరాబాద్ లో 15 వేలకోట్ల పెట్టు-బడులు అభినందనీయమని.. టూరిజం మినిస్టర్ జూపల్లిని అభినందిస్తున్నానని సీఎం రేవంత్ చెప్పారు. ప్రపంచ పర్యాటకులను ఆకర్షించే విధంగా సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. తెలంగాణ అద్భుతమైన రాష్ట్రం. రెండు జీవనదుల మధ్య ఉన్న దక్కన్ పీఠభూమి. గలగలపారే జీవనదులు, ఎత్తైన కొండలు, ప్రకృతి రమణీయ సుందర దృశ్యాలతో కూడిన అటవీ ప్రాంతం. పర్యాటకులకు తెలంగాణ పరిసర ప్రాంతాలు స్వర్గసీమ లాంటిదే. పర్యాటకులను పెద్ద ఎత్తున ఆకర్షిస్తున్న రాష్ట్రమిది. గత పదేళ్లు రాష్ట్రాన్ని పాలించిన భారత రాష్ట్రసమితి టూరిజంపై దృష్టి సారించకుండా, ఈ రాష్ట్ర ఔన్నత్యాన్ని ప్రపంచపటం మీదకు తీసుకెళ్లకుండా, పర్యాటకులను ఆకర్షించకుండా గాలికి వదిలేసిందని భట్టి విక్రమార్క విమర్శించారు. పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, టూరిజం కార్పొరేషన్ ఛైర్మన్ పటేల్ రమేష్‌రెడ్డి తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఉధృతంగా ప్రవహిస్తున్న మూసీ

హైదరాబాద్,సెప్టెంబర్27: భారీ వర్షాల కారణంగా హైదరాబాద్‌లో మూసీనది ఉధృతంగా ప్రవహిస్తున్నది. హిమాయత్‌సాగర్ గేట్లు- ఎత్తడంతో మూసీకి వరద పోటెత్తింది. దీంతో బాపూఘాట్ నుంచి దిగువ ప్రాంతాలను వరద ముంచెత్తింది. పురానాపూల్ వద్ద 13 అడుగుల మేర ప్రమాదకరంగా మూసీ ప్రవహిస్తున్నది. ఎంజీబీఎస్‌ను వరద చుట్టుముట్టింది. బస్టాండ్ లోపలికి వెళ్లే రెండు బ్రిడ్జిలపై నుంచి వరద ప్రవహించింది. బస్టాండ్‌లో ప్లాట్‌ఫామ్‌లు వరద నీటితో మునిగిపోయాయి. చాదర్‌ఘాట్ లోయర్ బ్రిడ్జ్ పైనుంచి మూసీ వరద ప్రవహిస్తున్నది. ముసారాంబాగ్ బ్రిడ్జి పైనుంచి 10 అడుగుల ఎత్తులో వరద పారుతున్నది. మూసీ చుట్టుపక్కల కాలనీలు, బస్తీల్లోకి వరద ముంచెత్తింది. భారీ వర్షాలతో హైదరాబాద్ నగరాన్ని వరదలు ముంచెత్తుతున్నాయి. మూసీ నది ఉధృతంగా ప్రవహిస్తోంది. పురానాపూల్ బ్రిడ్జి వద్ద మూసీ ఏకంగా 13 ఫీట్ల ఎత్తుతో పొంగిపొర్లుతోంది. గడిచిన 30 ఏళ్లలో మూసీకి ఈ స్థాయిలో వరద రావడం ఇదే తొలిసారి అని అధికారులు తెలిపారు. మూసీ వరద తాకిడికి పలు ప్రాంతాల్లో గుడులు కూడా మునిగిపోయాయి. పురానాపూల్ దగ్గర ఓ శివాలయంలో పూజారి కుటుంబం చిక్కుకుంది. వాళ్లు తమను ఆదుకోవాలని ఆర్తనాదాలు చేస్తున్నారు. ఈ క్రమంలో హైడ్రా, జీహెచ్ఎంసీ సిబ్బంది వారికి అల్పాహారం అందించారు. వారిని బయటికి తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు. మరోవైపు ఎంజీబీఎస్ బస్టాండ్‌కు వెళ్లే రెండు వంతెనల పైనుంచి వరద నీరు ప్రవహిస్తోంది. దాంతో ఆ బస్టాండును అధికారులు తాత్కాలికంగా మూసేశారు. మరోవైపు చాదర్‌ఘాట్ వద్ద చిన్నవంతెనపై వరద ప్రమాదకరంగా ప్రవహిస్తుండటంతో ఆ వంతెనపై నుంచి రాకపోకలను నిలిపేశారు. దాంతో పెద్ద వంతెన పైనుంచే రాకపోకలు కొనసాగుతున్నాయి. ఫలితంగా చాదర్‌ఘాట్ పరిసర ప్రాంతాల్లో గంటల తరబడి ట్రాఫిక్ నిలిచిపోయింది. మరోవైపు ముసారాంబాగ్ వద్ద మూసీ ప్రమాదకర స్థాయిలో ప్రవహిస్తోంది. దాంతో అంబర్‌పేట్ నుంచి దిల్‌సుఖ్‌నగర్ వెళ్లే ప్రధాన రహదారిని అధికారులు మూసేశారు. ముసారాంబాగ్ -పాత వంతెనపై 10 అడుగుల మేర వరద ప్రవహిస్తోంది. నిర్మాణంలో ఉన్న వంతెనను కూడా తాకుతూ వరద ప్రవాహం కొనసాగుతోంది. దాంతో వరద నీటిలో కొత్త వంతెన నిర్మాణ సామాగ్రి కొట్టు-కుపోయింది. మూసీ నది ఉప్పొంగి ప్రవహించడంతో దీంతో హైదరాబాద్ నగరంలోని మూసీ పరివాహక ప్రాంతాలన్నీ



జలమయమయ్యాయి. రెవెన్యూ, హైడ్రా, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ రంగంలోకి దిగి సహాయక చర్యలు చేపడుతున్నాయి. హైడ్రా కమిషనర్ రంగనాథ్ మూసీ పరివాహక ప్రాంతాల్లో పర్యటించారు. ఎంజీబీఎస్‌ను చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. ప్రయాణికులు ఇబ్బంది పడకుండా తీసుకోవాల్సిన చర్యలపై అక్కడి అధికారులకు పలు సూచనలు చేశారు. సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. హైదరాబాద్‌లోని జంట జలాశయాలు హిమాయత్ సాగర్, ఉస్మాన్ సాగర్ గేట్లను ఎత్తి నీటిని విడుదల చేశారు. నగరంలోని మహాత్మాగాంధీ బస్సు స్టేషన్‌కు వరద ప్రవాహం పోటెత్తడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు గురయ్యారు. అధికారులు వెంటనే రంగంలోకి దిగి సహాయక చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో హైడ్రా కమిషనర్ రంగనాథ్ శనివారం మూసీ పరివాహక ప్రాంతాల్లో పర్యటించి హైడ్రా సహాయక చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. రిటైనింగ్ వాల్ పడిపోవడంతో ఎంజీబీఎస్‌కు వరద పోటెత్తిందని చెప్పుకొచ్చారు. ఎంజీబీఎస్‌లో డీఆర్ఎఫ్ బృందాలు సహాయక చర్యలు చేపట్టాయని రంగనాథ్ తెలిపారు. ప్రస్తుతం ఎంజీబీఎస్‌లో వరద పరిస్థితి అదుపులోకి వచ్చిందని పేర్కొన్నారు. బాధితుల కోసం పునరావాస కేంద్రాలను ఏర్పాటు- చేశామని వివరించారు. వరద తగ్గే వరకు పునరావాస కేంద్రాల్లోనే ఉండాలని సూచించారు. మూసీ పరివాహ ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హైడ్రా కమిషనర్ రంగనాథ్ అప్రమత్తం చేశారు.

## బీసిలకు రిజర్వేషన్లు అడ్డుకోవద్దు

హైదరాబాద్,సెప్టెంబర్ 27: బలహీనవర్గాల నోటికాడి ముద్ద లాగవద్దని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు నలభై రెండు శాతం రిజర్వేషన్లు బలహీనవర్గాల నోటికాడి ముద్ద లాగవద్దని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు నలభై రెండు శాతం రిజర్వేషన్లు కల్పించాలన్న తమ సంకల్పానికి ఎవరూ అడ్డుపడ వద్దని ఆయన కోరారు. పది శాతం ఐడబ్ల్యుఎస్ రిజర్వేషన్లు ఇచ్చినప్పుడు ఎవరూ వ్యతిరేకించ లేదని ఆయన శనివారం మీడియాతో మాట్లాడుతూ గుర్తు చేశారు. బీసీలకు నలభై రెండు శాతం రిజర్వేషన్లు ఇవ్వడం ద్వారా రాజ్యాంగబద్ధంగా వచ్చిన ఎస్సీ, ఎస్టీల రిజర్వేషన్లకు ఎటు-వంటి నష్టం జరగదని అన్నారు. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కుల సర్వే నిర్వహించిందని ఆయన తెలిపారు. కుల గణన సర్వే ఆధారంగా ఎవరెంత ఉన్నారో తెలుసుకుని రిజర్వేషన్లు అమలు చేయడానికి సబ్ కమిటీ- వేసి నలభై రెండు శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని మంత్రివర్గం నిర్ణయం తీసుకున్నదని, ఆ తర్వాత అసెంబ్లీ, కౌన్సిల్‌లో చర్చించి అన్ని పార్టీల మద్దతు కూడగట్టామని అన్నారు. దానిని గవర్నర్‌కు పంపించడం జరిగిందని, గవర్నర్ దానిని రాష్ట్రపతికి పంపించడం జరిగిందని ఆయన చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్రం ఆమోదించిన బిల్లులు మూడు నెలల పాటు- పెండింగ్‌లో ఉంటే ఆ తర్వాత వాటిని చట్టాలుగా అమలు చేసుకోవడానికి వీలు కల్పిస్తూ సుప్రీం కోర్టు ఆదేశాలు జారీ చేసిన విషయాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ గుర్తు చేశారు. తమిళనాడులో అరవై శాతానికి పైగా రిజర్వేషన్లు అమలవుతున్నాయని ఆయన తెలిపారు. చట్టాలు, న్యాయాల పట్ల తమకు గౌరవం ఉందన్నారు. బీసీలకు ప్రభుత్వం అండగా ఉందని ఆయన భరోసా ఇచ్చారు.

## తెలంగాణలో పలువురు

# ఐపీఎస్‌ల బదిలీ

హైదరాబాద్ కమిషనర్‌గా సజ్జనార్‌ను..హోంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా సీవీ ఆనంద్‌ను నియమించింది. ఆర్టీసీ ఎండీగా ఉన్న సజ్జనార్ తిరిగి నగర కమిషనర్‌గా నియమితులు అయ్యారు. విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డీజీగా శిఖా గోయల్, ప్రస్తుతం సీఐడీ అదనపు డీజీగా ఉన్న చారుసిన్హాకు ఏసీబీ డీజీగా అదనపు బాధ్యతలు అప్పగించారు. స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ డీజీగా స్వాతిలక్రాకు అదనపు బాధ్యతలు అప్పగించారు. ఆర్టీసీ ఎండీగా నాగిరెడ్డి నియమితులయ్యారు. ఇంటెలిజెన్స్ డీజీగా విజయ్ కుమార్, పౌరసరఫరాల ప్రిన్సిపల్ సెక్రటరీగా స్టీఫెన్ రవీంద్ర, గ్రేహౌండ్స్ ఆక్టోపస్ అదనపు డీజీగా అనిల్ కుమార్, మల్టీజోన్ 2 ఐజీగా డీఎస్ చౌహాన్, విపత్తు నిర్వహణ, ఫైర్ డీజీగా విక్రమ్ సింగ్ మాన్ హైదరాబాద్ నేర విభాగ అదనపు సీపీగా శ్రీనివాసులు, హైదరాబాద్ లా అండ్ ఆర్డర్ జాయింట్ కమిషనర్‌గా తఫ్సీర్ ఇక్బాల్, సిద్దిపేట కమిషనర్‌గా ఎస్.ఎమ్ విజయ్ కుమార్, ఏసీబీ జాయింట్ డైరెక్టర్‌గా సింధు శర్మ, నారాయణపేట ఎస్పీగా జి. వినీత్, ఎల్బీనగర్ డీసీపీగా బి. అనురాధ, ఏసీబీ జాయింట్ డైరెక్టర్‌గా సీహెచ్ ప్రవీణ్ కుమార్, రాజేంద్రనగర్ డీసీపీగా యోగేష్ గౌతమ్, వెస్ట్ జోన్ డీసీపీగా సీహెచ్ శ్రీనివాస్, మాదాపూర్ డీసీపీగా రితు రాజ్, సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ వైస్ ఛైర్మన్‌గా రవి గుప్తా నియమితులయ్యారు. తెలంగాణ డీజీపీగా ఇప్పటికే బత్తుల శివధర్‌రెడ్డిని ప్రభుత్వం నియమించింది. అయితే, రాజన్న సిరిసిల్ల కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తీరు ఇటీవల వివాదాస్పదంగా మారింది. దీంతో అతడిపై తాజాగా బదిలీ వేటు పడింది. ఈ నేపథ్యంలో సిరిసిల్ల కలెక్టర్‌గా హరితను నియమించారు. ఇక, హైదరాబాద్ సీపీగా పని చేసిన సివిఆనంద్‌ను తెలంగాణ ప్రభుత్వం బదిలీ చేసింది. అతడికి హోంశాఖ సెక్రటరీగా బాధ్యతలను అప్పగిస్తూ ఆదేశాలు జారీ చేసింది.

## ఒడిశాలో

# రూ. 60,000 కోట్ల అభివృద్ధి పనులు ప్రారంభించిన మోదీ

మిలియన్లకు పైగా కొత్త వినియోగదారులకు సౌరశక్తి ఆధారిత సేవలను అందిస్తాయి. దీని వల్ల ఈ కాంప్లెక్స్ దేశంలోనే అతిపెద్ద గ్రీన్ టెలికాం టవర్ హబ్‌గా నిలుస్తుంది.

**అమృత్ భారత్**

అదే విధంగా, మోదీ పలు రైల్వే ప్రాజెక్టులకు శంకుస్థాపన చేసి, మరికొన్నింటిని జాతికి అంకితం చేశారు. సంబల్పూర్-సరళ రైలు ఫ్లైఓవర్, కోరాపుట్-బైగూడ లైన్ డబ్లింగ్, మనబార్-కోరాపుట్-గోర్పూర్ లైన్ విస్తరణ వంటి ప్రాజెక్టులు కనెక్టివిటీని పెంచుతాయి. ఈ ప్రాజెక్టులు ఒడిశాతో పాటు పొరుగు రాష్ట్రాల మధ్య రవాణా, పరిశ్రమలు, వాణిజ్యానికి ఊతమిస్తాయి.అలాగే, బెర్హంపూర్-ఉధ్నా (సూరత్) మధ్య అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్‌ను ప్రధాని జెండా ఊపి ప్రారంభించారు. ఈ రైలు రాష్ట్రాల మధ్య ప్రయాణాన్ని సులభతరం చేసి, పర్యాటకానికి తోడ్పడుతుంది. ఉపాధి అవకాశాలను పెంచుతుంది.

ఆరోగ్యరంగంలో భాగంగా బెర్హంపూర్‌లోని ఎమ్‌కేసీజీ మెడికల్ కాలేజీ, సంబల్పూర్‌లోని వీఐఎంఎస్‌ఏఆర్‌లను ప్రపంచ స్థాయి సూపర్-స్పెషాలిటీ ఆసుపత్రులుగా అప్‌గ్రేడ్ చేయడానికి శంకుస్థాపన చేశారు. ఈ ప్రాజెక్టులు ఒడిశా ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయాలను అందించనున్నాయి.

## సాంకేతిక నైపుణ్యంతోనే ఉద్యోగావకాశాలు

**ఇంగ్లీష్ ఒక్కటే ఉంటే ఉద్యోగం రాదు**
**యువతలో స్కిల్స్ కోసమే టాటా కన్సల్టెన్సీతో చర్చలు**
**వారి సహకారంతోనే ఐటిఐ సెంటర్లు ఏర్పాటు**
**స్కిల్ ఉంటే జపాన్, జర్మనీల్లో ఉద్యోగావకాశాలు**
**మల్లేపల్లి ఐటిఐ సెంటర్ ప్రారంభోత్సవంలో సీఎం రేవంత్**

హైదరాబాద్,సెప్టెంబర్27: కేవలం సాఫ్ట్‌వేర్ కోర్సులతోనే విదేశాల్లో ఉద్యోగాలు వస్తాయని అనుకోవద్దని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఐటీఐలో శిక్షణ పొంది జర్మనీలో నెలకు రూ.3.50 లక్షల జీతం వచ్చే ఉద్యోగాలు పొందిన వారు ఉన్నారు. చదువు, సాంకేతిక నైపుణ్యం మాత్రమే మన తలరాతను మారుస్తాయి. సాంకేతిక నైపుణ్యం లేకపోతే ఈరోజుల్లో దేనికి కొరగాని పరిస్థితి. గంజాయి కేసుల్లో అధికంగా ఇంజినీరింగ్ విద్యార్థులే దొరకడం దురదృష్టకరం. గంజాయికి బానిసలై తల్లిదండ్రులకు క్షోభ కలిగించవద్దని రేవంత్‌రెడ్డి సూచించారు. హైదరాబాద్ నగరంలోని మల్లేపల్లి ఐటీఐ ప్రాంగణంలో అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో 65 ఏటీసీలను వర్చువల్ గా ప్రారంభించ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఐటీఐలను ఏటీసీలుగా ప్రభుత్వం మార్చింది.. చదువుతో పాటు- విద్యార్థులకు సాంకేతిక నైపుణ్యం నేర్పించాలి అన్నారు. స్టూడెంట్స్‌కు చదువుతో పాటు- నైపుణ్యం కూడా అవసరం.. యువతలో నైపుణ్యాలు పెంపు కోసం టాటా సంస్థతో చర్చలు జరిపామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. నైపుణ్యల కోసమే ఐటీఐలను అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లుగా మార్చామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. రూ. 2,400 కోట్ల ఖర్చు పెట్టి ఏటీసీలను అందుబాటులోకి తెచ్చాం.. సంకల్పం ఉంటే సాధ్యం కానిదంటూ ఏమీ లేదు.. టాటా సహకారంతో ఏటీ-సీలను అభివృద్ధి చేశామన్నారు. సరైన స్కిల్ ఉన్న ఉద్యోగులు దొరకడం లేదని ఆటోమొబైల్ వ్యాపారులు నాతో చెప్పారు.. త్వరలోనే మరో 53 ఏటీసీలను ఏర్పాటు చేస్తున్నాం.. భవిష్యత్ లో మొత్తం 116 ఏటీసీలను నెలకొల్పబోతున్నామని చెప్పుకొచ్చారు. సాంకేతిక నైపుణ్యం లేకపోతే ఇంజనీరింగ్ పట్టా కూడా నాలుక గీసుకోవడానికి పనికి రాదు అని సీఎం రేవంత్ ఎద్దేవా చేశారు. సాంకేతిక నైపుణ్యం ఉంటే జపాన్,జర్మనీలు కళ్లకు అద్దుకుని తీసుకుంటున్నారని అన్నారు. అయితే, గత పాలకుల నిర్లక్ష్యంతో పదేళ్లు ఏం జరగలేదు అని సీఎం రేవంత్ పేర్కొన్నారు. కేవలం ఇంగ్లీష్ నైపుణ్యం ఉంటే సరిపోదన్నారు. రాష్ట్రం వచ్చి పదేళ్లు గడిచినా యువత ఆకాంక్షలు ఇంకా నెరవేరలేదు.. చైనా, జపాన్ లాంటి దేశాలు మన కంటే ముందు మౌలిక వసతుల పరిస్థితుల్లో ఉన్నాయి.. చదువు ఒక్కటే మీ తలరాతను మారుస్తుందని ఆయన తెలిపారు. కేవలం సాఫ్ట్ వేర్ కోర్సులతోనే ఉద్యోగాలు వస్తాయని అనుకోవద్దు అని సూచించారు. ఏటీసీలో చేరే ప్రతి విద్యార్థికి రూ. 2 వేల స్టయిఫండ్ ఇస్తామన్నారు. విద్యార్థులే గంజాయి వ్యాపారం చేసే పరిస్థితి వచ్చింది.. వ్యసనాల బారిన పడితే తల్లిదండ్రుల బాధను మీరు అంచనా వేయలేరని ముఖ్యమంత్రి రేవంత్ వెల్లడించారు. 2034 నాటికి తెలంగాణ 1 ట్రిలియన్ డాలర్ ఎకానమీగా.. 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా ఎదగాలని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. విద్యార్థులకు చదువుతో పాటు- నైపుణ్యాలు అవసరమని భావించామన్నారు. యువతలో స్కిల్స్ పెంచడం కోసం టాటా టెక్నాలజీస్‌తో చర్చలు జరిపినట్లు తెలిపారు. వారి సహకారంతో ఐటీఐలను ఏటీసీలుగా అభివృద్ధి చేసినట్లు- వివరించారు. ఆటో మొబైల్ ఇండస్ట్రీలో విస్తృతంగా ఉద్యోగ అవకాశాలు ఉన్నాయి. కానీ పరిశ్రమకు అవసరమైన స్కిల్స్ యువతలో లేవు. రాష్ట్రంలో నైపుణ్యం ఉన్న ఉద్యోగులు దొరకడం లేదని ఆటోమొబైల్ వ్యాపారులు అన్నారు. రూ.2400 కోట్ల వ్యయంతో 65 ఏటీసీలను ఏర్పాటు- చేశాం. ఒక్కొక్క దాంట్లో సుమారు 200 మంది ప్రవేశాలు పొందుతున్నారు. వీటిలో శిక్షణ పొందుతున్న అందరికీ ఉద్యోగాలు లభిస్తున్నాయి. ఇదే స్ఫూర్తితో మరో 51 ఏటీసీలను మంజూరు చేస్తున్నాం. నిరుద్యోగుల పోరాటం వల్లే మనకు తెలంగాణ సాకారమైంది. రాష్ట్రం వచ్చాక పదేళ్లు గడిచినా యువత ఆకాంక్షలు నెరవేరలేదు.



# హుస్నాబాద్‌లో ఘనంగా ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ 110 వ జయంతి వేడుకలు.

**హుస్నాబాద్/సిద్దిపేట సెప్టెంబర్ 27(అక్షరం న్యూస్)**
తెలంగాణ గాంధీ తెలంగాణ సాధన కోసం అలుపెరుగని పోరాటం చేసిన ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 110వ జయంతిని హుస్నాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ ఆకుల వెంకన్న మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ బాపూజీ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఎనలేని కృషి చేశారని, అఖిల భారత సహకార సంఘాల బలోపేతానికి కృషి చేసిన వ్యక్తి ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ అని అన్నారు.నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాటాలు చేసి, నిజాం ప్రభుత్వంలో అక్రమ కేసులకు బలి అయినా చాకలి ఐలమ్మ వంటి ఉద్యమకారులను తన న్యాయ వాదనలతో ఉచితంగా గెలిపించిన ఉద్యమకారుడు అని హుస్నాబాద్ పట్టణ మరియు మండల అధ్యక్షులు బూర్ల రాజయ్య కోమటి స్వర్ణలత సత్యనారాయణ తెలిపారు. పదవుల కన్నా ఆశయ సాధనే గొప్పదని 1969 లో మొట్టమొదటిసారిగా తన పదవికి రాజీనామా చేసి తెలంగాణ సాధించేవరకు పదవులను తీసుకొని చెప్పిన రాజకీయ దురంధరుడు. 96 సంవత్సరాల వయసులో కూడా తెలంగాణ సాధన కోసం నిరాహార దీక్ష చేసి సంకల్ప బలానికి వయసు అడ్డు రాదని నిరూపించిన ఆదర్శనీయుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని హుస్నాబాద్ కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహ ప్రతిష్టాపన అధ్యక్షులు వడ్డేపల్లి వెంకటరమణ, కొయ్యడ కొమురయ్య కొనియాడారు.కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలు ఉద్యమ స్ఫూర్తి, సామాజిక బాధ్యత భావితరాలకు స్ఫూర్తిదాయకం అయ్యేటట్లు ఆయన జీవిత చరిత్రను పాఠ్య పుస్తకాలను చేర్చాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కోమటి స్వర్ణలత, అక్కు శ్రీనివాస్ గట్టు రాములు, మార్క అనిల్, పున్నసది, బిక్య నాయక్, కేశవేని రమేష్, పూదరి శ్రీనివాస్, స్వరూప రాణి, దూడం నాగభూషణం, లక్ష్మీపతి, వడ్డేపల్లి లక్ష్మయ్య, గుల్లపల్లి



కనుకయ్యా, బూర్ల సత్యనారాయణ, చింతకింది శ్రీనివాస్, బుర్ర భాస్కర్, వడ్డేపల్లి బాలయ్య, నారాయణ, గణపతి తదితరులు పాల్గొన్నారు.

# దుర్గామాత పూజలు చేసిన నాగాసీతారాములు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /27 సెప్టెంబర్/ అక్షరం న్యూస్ :**
నియోజకవర్గం పరిధిలోని లక్ష్మీదేవి పల్లి మండలం కారుకొండ రామవరం లో దేవీ శరన్నవరాత్రుల సందర్భంగా యువజన కాంగ్రెస్ నాయకులు ఏనుగుల పవన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దుర్గామాత మండపాన్ని మండప కమిటీ ఆహ్వానం మేరకు టిపిసిసి జనరల్ సెక్రెటరీ నాగాసీతారాములు దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు . ఈ సందర్భంగా నాగాసీతారాములు మాట్లాడుతూ పండుగలు ఐకమత్యానికి , ఆధ్యాత్మికత కు నిలయాలు అని ఆయన అన్నారు . అనంతరం మండవ కమిటీ ఆధ్వర్యంలో నాగా సీతారాములకు శాలువా కప్పి ఘనంగా సన్మానించడంతోపాటు తీర్ధ ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంవిధాన్ బచావ్ కమిటీ సభ్యులు ఏనుగుల. అర్జునరావు, వెంగళరావు,సతీష్,ఓబీసీ కొత్తగూడెం అధ్యక్షులు జయప్రకాశ్, సెక్రటరీ బొబ్బాల.వెంకట యాదవ్, రమేష్,లక్ష్మణ్ ,రేవంత్ మరియు మండప కమిటీ సభ్యులు , స్థానిక భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు .

# స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలి

## రాష్ట్ర మైనారిటీ మాజీ ఉపాధ్యక్షుడు: పతియుద్దీన్

**కామారెడ్డిజిల్లా/ ఎల్లారెడ్డి/ సెప్టెంబర్ 27/ అక్షరంన్యూస్:**
స్థానికసంస్థలఎన్నికల్లో కాం గ్రెస్ జెండాఎగరవేసికాంగ్రెస్ పార్టీసత్తాచా టుతామని రాష్ట్ర మైనార్టీ మాజీ ఉపాధ్య క్షుడు పతియుద్దీన్ అన్నారు ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ కామారెడ్డి మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ రేవంత్ రెడ్డిపై చేసి న అనుచిత వ్యాఖ్యలను వెంటనే వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేశారు ఎల్లారెడ్డి నియోజకవర్గంతో పాటు కామారెడ్డి జిల్లా లోనీ స్థానిక సంస్థల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు ప్రజా ప్రభుత్వం ప్రజలకుమేలు జరి గే పథకాలను అమలు చేస్తుంటే బిఆర్ఎస్ నాయకులు పొంతన లేని మాటలు మాట్లా డుతున్నారని ఆయనఎద్దేవా చేశారు ఎల్లా రెడ్డి నియోజకవర్గంలో ఎమ్మెల్యే మదన్మో హన్ రావు ఎన్నో అభివృద్ధి పథకాలు ప్రజ లకు చేరేలాకృషి చేస్తున్నారన్నారురాష్ట్ర ప్ర భుత్వంపై ముఖ్యమంత్రి పై కాంగ్రెస్ పార్టీ ఎ మ్మెల్యేలపై బిఆర్ఎస్ నాయకులు చేస్తున్న ఆరోపణలను ఆయన ఖండించారు రేషన్ కార్డుల జారీలో పార్టీలకు అతీతంగాప్రతి ఒ క్కరికి రేషన్ కార్డు వచ్చేలా కృషి చేసిన ఘ నత కాంగ్రెస్ పార్టీదేననిఅన్నారు మహిళల కు ఉచిత బస్సు ప్రయాణం గ్యాస్ సబ్సిడీ ఇందిరమ్మ గృహాలు తదితరపథకాలను ప్ర వేశపెట్టి నిరుపేదలనుఆదుకుంటున్న ప్రజా ప్రభుత్వమని ఆయన అన్నారు కెసిఆర్ ఫా మ్ హౌస్ కె పరిమితమై బిఆర్ఎస్ ఖేల్ క తం అయిందనిఆయన అన్నారుబిఆర్ఎస్ పార్టీ కుటుంబ కలహాలతో సతమతమవు తున్న విషయాన్ని ప్రజలు గమనిస్తున్నార నిఅన్నారుఈకార్యక్రమంలోసీనియర్ కాం గ్రెస్ నాయకుడు సజ్జాద్ ఉల్ల మార్కెట్ క మిటీ వైస్ చైర్మన్ రాజు సాయి సతీష్ వినో ద్ ప్రసాద్ రహీం తదితరులున్నారు



# ఎన్టిపిసి గుర్తింపు యూనియన్ ఎన్నికల్లో విజయం సాధించడం పట్ల బి ఎం ఎస్ స్వీట్లు పంపిణీ







**జ్యోతి నగర్ ఎన్టిపిసి సెప్టెంబర్ 27 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
ఎన్టిపిసి గుర్తింపు సంఘాల ఎన్నికల్లో కార్మిక సంఘ్ (బిఎమ్ఎస్) ఘన విజయం సాధించిన సందర్భంగా శనివారం గేట్ నెంబర్ 2 దగ్గర కాంట్రాక్ట్ కార్మిక సంఘ్ ఆధ్వర్యంలో కాంట్రాక్ట్ కార్మికులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంటాక్ట్ కార్మిక సంఘ్ అధ్యక్షులు బందారి కనకయ్య జనరల్ సెక్రెటరీ గొల్లూరి పురుషోత్తం వర్కింగ్ ప్రెసిడెంట్ త్రిదండపాణి శ్రీనివాస్ అగ్గు అజయ్ దాసరి రాజ్ కుమార్ ఈదునూరి కొమరయ్య మేకల సదానందం లెక్కల పవన్ కందలోకనాథన్ శ్రీకాంత్ పటేల్ మరియు అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు. కార్మిక సంఘ ఎన్నికలు కూడా త్వరలోనే జరుగుతాయని నాయకులు అన్నారు. బిఎంఎస్ ఆధ్వర్యంలో కాంట్రాక్టు కార్మికులకు అనేక అంశాల్లో న్యాయం జరుగుతుందని తెలిపారు.

# నగరపాలక సంస్థ కార్యాలయ ఆవరణలో ఘనంగా బతుకమ్మ









**జ్యోతి నగర్ ఎన్టిపిసి సెప్టెంబర్ 27 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

తెలంగాణ సంస్కృతికి ప్రతీక బతుకమ్మ పండుగని రామగుండం శాసన సభ్యులు ఎం ఎస్ రాజ్ ఠాకూర్ అన్నారు. స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా శనివారం రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో ఎకో ఫ్రెండ్లీ బతుకమ్మ వేడుకలు నిర్వహించారు . ఈ సంధర్భంగా నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ రామగుండం నగరంలో అభివృద్ధి దిశగా జరుగుతున్న మార్పు స్పష్టంగా గోచరిస్తున్న విషయం గమనించి ప్రభుత్వానికి అండగా నిలవాలని అన్నారు. ఈ సంధర్భంగా సమాఖ్య వారీగా బహుమతులు అందజేశారు. కార్తీక దీపం సమాఖ్య , శాంతి సమాఖ్య , వెన్నెల సమాఖ్యలకు వరుసగా ప్రథమ , ద్వితీయ , తృతీయ బహుమతులు సిరివెన్నెల , శాంతి నికేతన్ సమాఖ్యలకు కన్సోలేషన్ బహుమతులను ఎంఎల్ఎ చేతుల మీదుగా ప్రదానం చేశారు. అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె. అరుణ శ్రీ కూడా నగర పాలక సంస్థ మహిళా ఉద్యోగులు, మెప్మా సిబ్బంది , స్వశక్తి మహిళలతో కలిసి బతుకమ్మ ఆడుతూ వారిని ఉత్సాహపరిచారు. నగర పాలక సంస్థ అదనపు కమిషనర్ మారుతీ ప్రసాద్ , ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామన్ , మెప్మా టౌన్ మిషన్ కో ఆర్డినేటర్ మౌనిక , సి ఓ లు , ఆర్ పి లు , నగర పాలక సంస్థ సిబ్బంది , మాజీ కార్పొరేటర్లు మహంకాళి స్వామి , ముస్తాఫా పాల్గొన్నారు.

# ఘనంగా అట్ల బతుకమ్మ సంబరాలు



**కామారెడ్డిజిల్లా/ ఎల్లారెడ్డి/ సెప్టెంబర్ 27/ అక్షరంన్యూస్:**
ఎల్లారెడ్డి మున్సిపల్ కేంద్రం లోని ఆయావార్డులలో మహిళలు భక్తిశ్రద్ధ లతో బతుకమ్మను తీరొక్కపూలతో అలంక రించి వైభవంగా బతుకమ్మ పాటలు పాడు తూ ఆటలు ఆడుతూ ఘనంగా నిర్వహిం చుకున్నారు అనంతరం మహిళలందరూ కలిసి ఆయాకుంటలలో చెరువులలో బతు కమ్మలను నిమజ్జనంచేసారు మున్సిపల్ కమిషనర్ మహేష్ కుమార్ ఆధ్వర్యంలో ఆయా వార్డులలో బతుకమ్మలను పెట్టి ఆ డటానికి మహిళలకు మార్కింగ్ వేసిన స్థ లాలనుకేటాయించి మున్సిపల్ సిబ్బందితో ఆయా కుంటల వద్ద అన్ని జాగ్రత్త చర్యలు చేపట్టారు

# ఘనంగా శ్రీ చక్రనవావర్ణార్చన కార్యక్రమం.

**మహబూబాబాద్ /కేసముద్రం /సెప్టెంబర్ 27/అక్షరం న్యూస్ :-**
శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో బాగంగా ఆర్యవైశ్య భవన్ కేసముద్రం లో లలితా పంచమి సందర్భంగా అమ్మవారు శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవి గా అనుగ్రహించారు ఆ సందర్భంగా నవరాత్రుల్లో నే అత్యంత ముఖ్యమైన శ్రీచక్రనవావర్ణార్చన కార్యక్రమం బ్రహ్మశ్రీ లక్కావజ్జుల విజయ సుబ్రహ్మణ్య సిద్దాంతి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 2 నుండి 12 సంవత్సరాల వయసు గల చిన్నారులను ఒక్కొక్కరిగా ఒక్కో ఆవరణ అధిష్ఠాన దేవతగా అలంకరించి పూజించారు.శ్రీ చక్రం లో గల ఆవరణలు,అదీష్టాన దేవతలు గురించి వివరిస్తూ జరిగిన ఈ కార్యక్రమంలో ఆ అమ్మవారే తొమ్మిది రూపాల్లో ఆ పూజామండపంలో నడియాడినట్లు గా భావిస్తూ భక్తులు వారిని కొలిచారు

ఉదయం గోపూజ,చండీ హెూమం,అమ్మవారి అభిషేకం తర్వాత జరిగిన.ఈ కార్యక్రమంలో చిన్నారులు గడ్డం అభీక్ష,బానోతు మనోజ్ఞ, వెలిశాల నమస్విని ,సాయి అనన్య,వేముల లౌక్యశ్రీ , గార్లపాటి ఈషా,సంకటాల తన్వి,మాద వైశాలి,కొల్లూరు అశ్విని తదితరులను అమ్మవారి స్వరూపాలు గా అలంకరించి పూజించడం జరిగింది.



# హుజురాబాద్ సివిల్ హాస్పిటల్ లో ఘనంగా బతుకమ్మ సంబరాలు

**కరీంనగర్/హుజురాబాద్/సెప్టెంబర్ 27/అక్షరం న్యూస్:**
తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల మేరకు స్థానిక హుజురాబాద్ సివిల్ హాస్పిటల్ ఆవరణలో బతుకమ్మ సంబరాలు ఆటపాటలతో ఘనంగా నిర్వహించారు. ఈ యొక్క బతుకమ్మ సంబరాల్లో హాస్పిటల్ సూపరిండెంట్ నల్ల నారాయణరెడ్డి, ఆర్ఎంఓ రమేష్, డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ చందు, లిడాక్టర్ స్రవంతి ఎండి జనరల్ ఫిజీషియన్,లి ఐ సి టి సి సుజాత, మౌనిక, తోపాటు హాస్పిటల్ పాల్గొన్నారు.



# ఐక్యరాజ్యసమితిలో మరోమారు పాక్ ప్రేలాపనలు

## సింధూ జలాల కట్టడి అంతర్జాతీయ ఉల్లంఘనగా వెల్లడి

## గట్టిగా తిప్పికొట్టిన భారత్ ప్రతినిధి




న్యూఢిల్లీ,సెప్టెంబర్27,: ఐక్యరాజ్యసమితి వేదికగా దాయాది పాకిస్థాన్‌కు భారత్ మరోసారి గట్టిగా బదులిచ్చింది. న్యూయార్క్‌లో జరిగిన ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ లో పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ సంగిస్తూ.. ఈ ఏడాది ప్రారంభంలో భారత్ నుంచి ప్రేరేపిత దాడిని ఎదుర్కొన్నామంటూ వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా ఆపరేషన్ సిందూర్ గురించి, భారత్ సింధు జలాల ఒప్పందం నిలిపి వేయడంపై ప్రస్తావించారు. తమ సైన్యం అద్భుతమైన నైపుణ్యం, ధైర్యం, చతురతతో భారత్ దాడిని తిప్పికొట్టాయంటూ చెప్పుకొచ్చారు. భారత్ సింధు జలాల ఒప్పందం నిలిపివేయడాన్ని యుద్ధ చర్యగా అభివర్ణించారు. ఆయన వ్యాఖ్యలను భారత్ తిప్పికొట్టింది. ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్న పాక్.. అంతర్జాతీయ వేదికలపై అబద్ధాలు చెబుతోందని పేర్కొంది. పాక్ ప్రధాని వ్యాఖ్యలపై భారత దౌత్యవేత్త పేటల్ గ్లహోత్ స్పందిస్తూ.. తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. 'ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తోన్న పాక్.. అంతర్జాతీయ వేదికలపై అబద్ధాలు చెప్పడానికి సిగ్గుపడదు. అయితే, ఏ స్థాయిలోనూ వాస్తవాలను వారి అబద్ధాలు దాచలేవు. ఆ దేశం ఉగ్రవాదాన్ని ప్రోత్సహించడంలో మునిగిపోయింది. ఉగ్రవాదంపై యుద్ధంలో భాగస్వామిగా నటిస్తూనే.. ఒక దశాబ్దం పాటూ ఒసామా బిన్ లాడెన్‌కు ఆశ్రయం కల్పించింది' అంటూ వ్యాఖ్యానించారు. పాక్ ప్రాయోజిత ఉగ్రవాద సంస్థ ది రెసిస్టెన్స్ ఫ్రంట్ జమ్ము కశ్మీర్‌లో ఊచకోతకు పాల్పడింది. ఉగ్రదాడికి వ్యతిరేకంగా భారత్ ఆపరేషన్ సిందూర్ చేపట్టింది. మే 10న యుద్ధం ముగించాలంటూ పాక్ సైన్యమే భారత్‌ను వేడుకుంది. కానీ వాళ్లు (పాక్‌ను ఉద్దేశిస్తూ) మేము యుద్ధంలో గెలిచాము అంటూ, శాంతిని నెలకొల్పామంటూ చెప్పుకుంటు-న్నారు. ఆపరేషన్ సిందూర్‌లో ధ్వంసమైన రన్‌వేలు, హ్యాంగర్లను పాక్ విజయంగా భావిస్తే.. దాయాది దేశం దాన్ని ఆస్వాదించొచ్చు. భారత్‌లోని అమాయక పౌరులపై జరిగిన దాడికి పాక్ బాధ్యత వహించాలి. పాక్ నిజంగా శాంతిని కోరుకుంటే.. ఉగ్రవాదాన్ని ప్రోత్సహించడం ఆపి భారత్ కోరుకున్న ఉగ్రవాదులను అప్పగించాలి. అణు బెదిరింపులతో ఉగ్రవాదాన్ని ఎగదోయడాన్ని భారత్ ఎప్పటికీ సహించదు. అలాంటి వాటికి తలొగ్గదు' అని పేటల్ గ్లహోత్ స్పష్టం చేశారు. అంతకుముందు ఐరాసలో పాక్ ప్రధాని మాట్లాడుతూ.. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌పై ప్రశంసల వర్షం కురిపించారు. భారత్-పాక్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిరేందుకు ట్రంప్ సాహసోపేత చొరవ ప్రశంసనీయమన్నారు. ట్రంప్ చర్యలు, నిర్ణయాలతో దక్షిణాసియాలో పెద్ద ముప్పు తప్పిందని వ్యాఖ్యానించారు. ప్రపంచ వ్యాప్తంగా పలు వివాదాల ముగింపునకు ట్రంప్ నిజాయితీగా కృషి చేస్తున్నారంటూ చెప్పుకొచ్చారు. ఆయన ప్రపంచంలో శాంతి ఉండాలని కోరుకుంటు-న్నారని వ్యాఖ్యానించారు. ఆయన జోక్యం చేసుకోకపోయి ఉంటే భారత్-పాక్‌ల మధ్య పూర్తిస్థాయి యుద్ధం జరిగేదంటూ చెప్పుకొచ్చారు. దక్షిణాసియాలో శాంతి స్థాపనకు ట్రంప్ చేసిన విశేష కృషికి గాను పాక్.. ఆయన పేరును నోబెల్ శాంతి బహుమతికి నామినేట్ చేసినట్లు- పాక్ ప్రధాని చెప్పారు. అనంతరం సింధు జలాలు, కశ్మీర్ అంశంపై షరీఫ్ మాట్లాడుతూ.. సింధు నదీ జలాల ఒప్పందాన్ని భారత్ ఏకపక్షంగా రద్దు చేసిందని వ్యాఖ్యానించారు. 'సింధు నది జలాల విషయంలో భారత్ తీసుకున్న చర్యలు అంతర్జాతీయ చట్టాల్ని ఉల్లంఘిస్తున్నాయి. ఇది యుద్ధ చర్యతో సమానం. కశ్మీర్ సహా అన్ని వివాదాస్పద అంశాలపై భారత్‌తో సమగ్ర చర్చలకు సిద్ధంగా ఉన్నాం. ఉగ్రవాదాన్ని పాక్ తీవ్రంగా వ్యతిరేకిస్తోంది' అని తెలిపారు. కాగా, పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత పాక్‌తో సింధు జలాల ఒప్పందాన్ని భారత్ నిలిపివేస్తున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే.

# వంటింట్లో నూనెల మంట





## పెరిగిన వంటనూనెల ధరలు

## అంతగా కనిపించని జీఎస్టీ ప్రభావం

న్యూఢిల్లీ,సెప్టెంబర్27: పండుగ సీజన్‌లో వంటనూనెలు మంటపెడుతున్నాయి. వంట చేసుకోవాలంటేనే ఆలోచించాల్సి వస్తోంది. జీఎస్టీ తగ్గి ధరలు దిగివస్తాయనుకుంటున్న వేళ వంటనూనెలు మంటపుట్టిస్తున్నాయి. దసరా, దీపావళి వంటి కీలక పండుగల సమయంలో వంట నూనెల ధరలుభారీగా పెరగడం ఆందోళనకు గురి చేసింది. లీటర్ సన్‌ఫ్లవర్ ఆయిల్ ప్యాకెట్ ఏకంగా 172 రూపాయలకు చేరింది. జీఎస్టీ రేట్లు తగ్గించిన సమయంలో దిగిరావాల్సిన నూనెలు మండుతున్నాయి. ఈ మధ్య కాలంలో 142 వరకు ఉన్న సన్‌ఫ్లవర్ ధర ఏకంగా 30 రూపాయలు పెరిగింది. ఇలా ఒక్కటేమిటి..అన్ని నిత్యావసర ధరలు భారీగా పెరిగాయి. వీటికి తోడు నిత్యం వాడే నూనె ధరలు పెరగడం ప్రజల్లో ఆందోళన కలిగిస్తోంది. ప్రభుత్వ అధికారిక గణాంకాల ప్రకారం, ఈ నెల రోజుల్లో ఆవనూనె ధరలు 9.10 శాతం, పామాయిల్ ధరలు 14.16 శాతం పెరిగాయి. నెల రోజుల్లో, ఆవనూనె ధర ఇటు రిటైల్ మార్కెట్‌లో అటు ఆన్‌లైన్ కిరాణా కంపెనీల పోర్టల్స్‌లో 26 శాతం పెరిగింది. నెల రోజుల క్రితం ఆన్‌లైన్ కిరాణా పోర్టల్‌లో లీటరు ఆవనూనె రూ.139 కి లభించగా, ఇప్పుడు దీని ధర లీటరుకు రూ.230 కి చేరుకుంది. అంటే గత నెలలో ధరలు 26.61 శాతం పెరిగాయి. మస్టర్డ్ ఆయిల్‌ను ఉత్తర భారతదేశంలోని చాలా ప్రాంతాల్లో వంటనూనెగా ఉపయోగిస్తారు. ప్రభుత్వ లెక్కలు కూడా ఎడిబుల్ ఆయిల్ ధరల పెరుగుదల నిజమేనని చెబుతున్నాయి.

దిగుమతి సుంకాన్ని పెంచుతూ కేంద్ర ప్రభుత్వం ఇటీవల నిర్ణయం తీసుకుంది. దీనివల్లే వంటనూనెల దిగుమతులు ఖరీదయ్యాయి. క్రూడ్ సోయాబీన్ ఆయిల్, క్రూడ్ పామాయిల్, క్రూడ్ సన్‌ఫ్లవర్ ఆయిల్‌పై దిగుమతి సుంకాన్నిపెంచింది. ప్రభుత్వ నిర్ణయం వల్ల పామాయిల్ నుంచి సోయా వరకు అన్ని రకాల వంటనూనెల ఖరీదయ్యాయి. దేశీయ రైతుల ప్రయోజనాలను కాపాడేందుకు దిగుమతి సుంకాన్ని పెంచినట్లు కేంద్ర ప్రభుత్వం చెప్పినప్పటికీ, రేట్ల పెంపు ప్రభావం నేరుగా సామాన్య జనంపై పడింది. నూనెలను ఎక్కువగా వినియోగించే పండుగ సీజన్‌లో, సరైన టైమ్ చూసి సర్కారు దెబ్బకొట్టింది.

# మరణించిన వారి ఖాతాల క్లెయిమ్ 15 రోజుల్లోగా పరిష్కారం

## బ్యాంకులకు ఆర్‌బిఐ మార్గదర్శకాలు




ముంబయి,సెప్టెంబర్27: చనిపోయిన వారి బ్యాంకు ఖాతాలు, లాకర్లకు సంబంధించిన క్లెయిమ్ సెటిల్‌మెంట్ నిబంధనలను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సవరించింది. 15 రోజుల గడువులోగా సెటిల్‌మెంట్ పక్రియ పూర్తవ్వాలని, ఒక వేళ ఆలస్యమైతే నిర్దిష్ట పరిహారాన్ని నామినీలకు ఇవ్వాల్సి ఉంటుందని ఆర్‌బీఐ స్పష్టం చేసింది. ఆ మేరకు 'రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సెటిల్‌మెంట్ ఆఫ్ క్లెయిమ్స్ ఇన్ రెస్పెక్ట్ ఆఫ్ డిసీజ్డ్ కస్టమర్స్ ఆఫ్ బ్యాంక్స్ డైరెక్షన్స్ 2025' కింద సవరించిన నిబంధనలను

జారీ చేసింది. వీటిని సాధ్యమైనంత త్వరగా అమలు చేయాలని.. 2026 మార్చి 31 కంటే ఆలస్యం కారాదని తెలిపింది. నామినేషన్ లేదా సర్వైవర్‌షిప్ క్లాజ్‌తో ప్రారంభించిన డిపాజిట్ ఖాతాలకు సంబంధించి, డిపాజిటర్లు మరణించినపుడు నామినీ/సర్వైవర్‌కు వాటిని బదిలీ చేయడం బ్యాంకుల బాధ్యత అని ఆర్‌బీఐ తెలిపింది. నామినీ/సర్వైవర్‌షిప్ క్లాజ్ లేని ఖాతాల విషయంలో క్లెయిముల సెటిల్‌మెంట్‌కు సరళీకృత పక్రియ అవలంబించాలని స్పష్టం చేసింది. నిర్దిష్ట పరిమితికే ఇది వర్తిస్తుందని వివరించింది. ఖాతాలో సహకార బ్యాంకులకు రూ.5 లక్షలు, ఇతర బ్యాంకులకు రూ.15 లక్షలుగా ఈ పరిమితి ఉంది. ఈ పరిమితికి మించి మొత్తం ఉంటే వారసత్వ ధ్రువీకరణ పత్రం లేదా చట్టబద్ధ వారసత్వ ధ్రువపత్రం వంటి అదనపు పత్రాలను కోరవచ్చని తెలిపింది. ఆలస్యమైతే ఇదీ పరిహారం: 15 క్యాలెండర్ దినాల్లో క్లెయిమ్ సెటిల్‌మెంట్ చేయకపోతే.. బ్యాంకు ఖాతా విషయంలో 4శాతం వడ్డీ రేటుకు తక్కువ కాకుండా పరిహారం ఇవ్వాల్సి ఉంటుంది. సేఫ్ డిపాజిట్ లాకర్/కస్టడీలోని వస్తువుల విషయంలో.. ఆలస్యమైన ప్రతి రోజుకూ రూ.5000 చొప్పున చెల్లించాల్సి ఉంటుందని తెలిపింది.

# సోనమ్ వాంగ్‌చుక్ కు పాకిస్థాన్‌తో సంబంధాలు

## ఆరోపణలపై దర్యాప్తు చేస్తున్నాం

## డీజీపీ ఎస్‌డీ సింగ్ జామ్వాల్ వెల్లడి

శ్రీనగర్,సెప్టెంబర్27: లద్దాఖ్ ఉద్యమ నేత సోనమ్ వాంగ్‌చుక్ కు పాకిస్థాన్‌తో సంబంధాలు ఉన్నాయనే ఆరోపణలపై దర్యాప్తు చేస్తున్నట్లు- డీజీపీ ఎస్‌డీ సింగ్ జామ్వాల్ వెల్లడించారు. లేహ్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. వాంగ్‌చుక్‌తో సంబంధాలు కలిగి ఉన్నట్లు- అనుమానిస్తున్న ఓ పాకిస్థానీ గూఢచారిని ఇటీవల అరెస్టు చేసినట్లు- చెప్పారు. సోనమ్ నిరసనల వీడియోలను ఆ వ్యక్తి పాకిస్థాన్‌కు పంపినట్లు- తెలిపారు. లద్దాఖ్‌లో చెలరేగిన హింస వెనుక వాంగ్‌చుక్ కీలక వ్యక్తి. ఆయన రెచ్చగొట్టే ప్రసంగాలు చేశారు. నేపాల్, బంగ్లాదేశ్, శ్రీలంకలో చోటు- చేసుకున్న నిరసనలను ప్రస్తావించారు. ఆయన నేతృత్వంలో జరిగిన నిరసనల వీడియోలను పొరుగు దేశానికి రిపోర్ట్ చేస్తున్న ఓ పీఐవోను ఇటీ-వల అరెస్టు చేశాం. అదేవిధంగా వాంగ్‌చుక్ విదేశీ పర్యటనల్లో కొన్ని అనుమానాస్పదంగా ఉన్నాయి. పాకిస్థాన్‌లో 'ది డాన్' నిర్వహించిన కార్యక్రమానికి హాజరయ్యారు. బంగ్లాదేశ్‌నూ సందర్శించారు. వాంగ్‌చుక్ స్వచ్ఛంద సంస్థకు విదేశీ నిధులపై ప్రస్తుతం దర్యాప్తు జరుగుతోంది. కేంద్రం, లద్దాఖ్ ప్రతినిధుల మధ్య చర్చలను అడ్డుకునేందుకు ఆయన యత్నించారు. ఈ నెల 25న ఇరుపక్షాల మధ్య సమావేశం ఉందని తెలిసీ.. తన నిరాహార దీక్షను కొనసాగించారు. సమావేశానికి ఒక రోజు ముందు రెచ్చగొట్టే వీడియోలు, ప్రకటనలు చేశారు. శాంతియుత వాతావరణాన్ని దెబ్బతీసేందుకు ఉద్దేశపూర్వకంగా యత్నించారు. ఇది హింసకు, మరణాలకు దారితీసింది' అని డీజీపీ జామ్వాల్ తెలిపారు. లద్దాఖ్ హింసలో విదేశీ కుట్ర జరిగిందంటూ లెఫ్టినెంట్ గవర్నర్ కవీందర్ గుప్తా చేసిన ఆరోపణలపై డీజీపీ స్పందించారు. ఇటీ-వలి ఘటనల అనంతరం ముగ్గురు నేపాల్ పౌరులు బుల్లెట్ గాయాలతో ఆసుపత్రిలో చేరారని, మరికొందరి ప్రమేయం కూడా వెలుగులోకి వచ్చిందన్నారు. మొత్తం 50 మందిని అదుపులోకి తీసుకున్నట్లు- తెలిపారు. వారిలో దాదాపు 10-12 మందిని ప్రధాన నిందితులుగా అనుమానిస్తున్నట్టు- చెప్పారు. లద్దాఖ్‌కు రాష్ట్ర ప్రతిపత్తి కల్పించాలని, ఆ ప్రాంతాన్ని ఆరో షెడ్యూలు పరిధిలో చేర్చాలని కోరడంతో పాటు- పలు డిమాండ్ల సాధన కోసం సాగుతున్న ఉద్యమం ఇటీ-వల హింసాత్మకంగా మారిన విషయం తెలిసిందే. నలుగురు మృతిచెందగా.. 90 మంది గాయపడ్డారు. ఈ క్రమంలోనే వాంగ్‌చుక్‌ను శుక్రవారం జాతీయ భద్రతా చట్టం (ఎన్‌ఎస్‌ఏ) కింద అరెస్టు చేసి వేరే ప్రాంతానికి తరలించారు. ఆయన అరెస్టును కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీ సహా ప్రతిపక్షాలన్నీ ఖండించాయి.

# పనిని వాయిదా వేయరాదు !

తిరుమల,సెప్టెంబర్27: పనిని వాయిదా వేయడం సరికాదు. ఆజ్ కా కామ్ ఆజ్ కరో..కల్ కాక కామ్ ఆజ్ కరో అని పెద్దలు చెప్పారు. ఎప్పటి పని అప్పుడే చేయాలి. పని చేయడానికి కార్యాచరణ కూడ ఆముఖ్యమే. రేపటి పనిని నేడు, నేటి పనిని ఇప్పుడే చేయాలని కార్యదీక్ష కలవాళ్లు అనుకుంటారు. అలా చెయ్యడానికి పూనుకొంటారు. అప్పుడే పనులవేగం పెరుగుతుంది. తక్కువ సమయంలో ఎక్కువ పనులు చేయడానికి వీలవుతుంది. మన జీవితకాలంలో ఏమి సాధించామన్నదే జీవన సాఫల్య గణనలోకి వస్తుంది. అంతేతప్ప, ఎన్నాళ్లు జీవించామనేది లెక్కలోకి రాదు.సమయం విలువ తెలిసినవారు క్షణమైనా వ్యర్థం చెయ్యరు. ప్రతి క్షణాన్నీ ఎలా సద్వినియోగం చెయ్యాలో ముందుగానే ప్రణాళిక సిద్ధం చేసుకుంటారు. తాము ఎంచుకున్న రంగంలో మానసికంగా, భౌతికంగా నిమగ్నులై ఉంటారు. ఒక రచయిత, కవి, చిత్రకారుడు భౌతికంగా చేసే కృషి కన్నా ఎన్నో రెట్లు మానసికంగా చేసే భావనాత్మక కృషి ఉంటుంది. నిద్రలో మనసులో మథనం జరుగుతూనే ఉంటుంది. వాటిని చెదిరిపోకుండా పదిలపరచు కోగలిగితే అద్భుత సృజనలుగా ఆవిష్కృతమవుతాయి. బ్రహ్మ సృష్టికర్త అయితే కళాకారుడు, కవి సృజనకారులు. అయితే, దేనికైనా ప్రాతిపదిక పవిత్రంగా ఉండాలి. భావ ప్రసారంలో స్పష్టత ఉండాలి. అప్పుడే అది ఆశించిన ప్రయోజనాన్ని పొందుతుంది.

# బోయింగ్ మాజీ ఉద్యోగి బార్నెట్ మృతి

## కుటుంబంతో సెటిల్‌మెంట్ చేసుకున్న సంస్థ

న్యూయార్క్,సెప్టెంబర్27: బోయింగ్ విమానాల తయారీలో నాణ్యతా లోపాలను ఎత్తిచూసిన మాజీ ఉద్యోగి జాన్ బార్నెట్ అనుమానాస్పద మృతి అప్పట్లో సంచలనంకాగా, ఈ వ్యవహారాన్ని బోయింగ్ సెటిల్ చేసుకుంది. ఆయన మరణానికి కంపెనీ చర్యలు కారణమంటూ బార్నెట్ కుటుంబం వేసిన దావాను బోయింగ్ సెటిల్ చేసుకుంది. 50వేల డాలర్లు ఇచ్చి ఈ కేసు ముగించేందుకు అంగీకరించింది. అందులో 20వేల డాలర్లు చట్టపరమైన ఖర్చుల కింద చెల్లించనుంది. మిగిలినది కుటు-ంబ సభ్యులకు వెళ్లనుంది. బోయింగ్ 787 డ్రీమ్‌లైనర్ తయారు చేసే దక్షిణ చార్లెస్టన్ ప్లాంటులో బార్నెట్ 2010 నుంచి క్వాలిటీ-

మేనేజర్‌గా పనిచేశారు. ఉద్యోగులకు కంపెనీ కొన్ని లక్ష్యాలను నిర్దేశిరచి వాటిని చేరుకోవడానికి గడువు విధిస్తోందని 2019లో ఓ ప్రముఖ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో బార్నెట్ తెలిపారు. దీని వల్ల ఒత్తిడికి గురై నాణ్యత విషయంలో ఉద్యోగులు రాజీ పడాల్సి వస్తోందని ఆరోపించారు. కొన్ని విడిభాగాలను పాత విమానాల నుంచి తీసి కొత్త వాటికి బిగిస్తున్నారని చెప్పారు. మరోవైపు 787 డ్రీమ్‌లైనర్‌లో ఆక్సిజన్ వ్యవస్థలను పరీక్షించినప్పుడు 25 శాతం విఫలమయ్యాయని తెలిపారు. ఈ విషయాన్ని మేనేజర్ల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ.. ఎలాంటి చర్యలు తీసుకోలేదని వెల్లడించారు. నాణ్యత పరమైన అంశాల్లో ఆరోపణలకు సంబంధించిన పలు కేసులు కోర్టు పరిధిలో ఉన్నాయి. వాటిలో భాగంగా గత మార్చిలో విచారణకు హాజరుకావాల్సిన బార్నెట్ హోటల్ గదిలో విగతజీవిగా కనిపించారు. ఆ అనుమానాస్పద మృతిని తర్వాత ఆత్మహత్యగా నిర్ధారించారు. దాదాపు 32 ఏళ్ల పాటు- కంపెనీలో పనిచేసిన ఆయన 2017లో అనారోగ్య కారణాలతో ఉద్యోగ విరమణ చేశారు.

# విజయ్ సభలో తొక్కిసలాటకు



# కారణం ఇదేనా?

తమిళనాడులోని కరూరులో టీవీకే అధినేత, సినీ నటుడు తలపతి విజయ్ నిర్వహించిన ప్రచార ర్యాలీ దురదృష్టవశాత్తూ తొక్కిసలాటకు దారి తీసింది. ఈ ఘటనలో 29 మంది ప్రాణాలు కోల్పోవడం రాష్ట్ర ప్రజలను దిగ్భ్రాంతికి గురిచేసింది. చిన్న స్థలంలో వేలాదిమంది అభిమానులు, పార్టీ కార్యకర్తలు గుమిగూడటం వల్ల వాతావరణం నియంత్రణలో లేకపోవడంతో అనుకోని పరిస్థితులు ఏర్పడ్డాయి. ర్యాలీ వేదిక వద్ద తగినంత సదుపాయాలు, భద్రతా ఏర్పాట్లు లేవని ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. తలపతి విజయ్ నిర్ణీత సమయానికి రావాల్సిన చోట 5%-%6 గంటల ఆలస్యంగా రావడం పరిస్థితిని మరింత సంక్లిష్టం చేసిందని తమిళ మీడియా పేర్కొంటోంది. పెద్ద ఎత్తున గుమిగూడిన జనసందోహాన్ని నియంత్రించడానికి తగిన పోలీసులు లేకపోవడం, ర్యాలీ వేదిక సన్నకారం కావడం, సరైన ఎమర్జెన్సీ ప్రణాళిక లేకపోవడం వంటి అంశాలు ఈ తొక్కిసలాటకు ప్రధాన కారణాలుగా చర్చించబడుతున్నాయి. ర్యాలీ నిర్వాహకులు మరియు స్థానిక అధికారుల మధ్య సమన్వయం లోపించిందని కూడా విమర్శలు వస్తున్నాయి.

ఈ దుర్ఘటన భవిష్యత్తులో రాజకీయ, సామాజిక సభల్లో జనసందోహ నియంత్రణపై పునరాలోచన అవసరమని సూచిస్తోంది. పెద్ద ఎత్తున జరిగే కార్యక్రమాలకు ముందుగానే భద్రతా ఏర్పాట్లు, అత్యవసర వైద్య సదుపాయాలు, ప్రవేశ%-%నిష్క్రమణ మార్గాల స్పష్టత వంటి అంశాలను తప్పనిసరిగా అమలు చేయాల్సిన అవసరాన్ని ఈ ఘటన గుర్తుచేసింది. విజయ్ అభిమానులు మరియు ప్రజలు మృతుల కుటుంబాలకు సానుభూతి తెలుపుతూ, ప్రభుత్వం, నిర్వాహకులు ఈ విషాదం పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## హీరో విజయ్ ను అరెస్ట్ చేస్తారా?

తమిళనాడులోని కరూరులో విజయ్ పార్టీ సమావేశంలో జరిగిన తొక్కిసలాట దేశవ్యాప్తంగా ఆవేదన కలిగించింది. ఈ ఘటనలో 33 మంది మృతిచెందగా, డజన్లకొద్దీ మంది గాయపడ్డారు. చిన్న స్థలంలో వేలాదిమంది గుమిగూడడం, భద్రతా ఏర్పాట్లు సరిగా లేకపోవడం ఈ విషాదానికి కారణమని విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ దుర్ఘటన తర్వాత రాష్ట్రవ్యాప్తంగా రాజకీయ, సామాజిక వర్గాల్లో తీవ్ర చర్చలు జరుగుతున్నాయి.

ఈ సందర్భంగా చాలామంది "పుష్ప-2" మూవీ విడుదల సందర్భంగా హైదరాబాద్‌లోని సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట ఘటనను గుర్తు చేస్తున్నారు. ఆ ఘటనలో ఒక మహిళ మృతిచెందగా, నిర్వాహక లోపాలపై కేసు నమోదై హీరో అల్లు అర్జున్‌ను పోలీసులు విచారణకు పిలిచి అరెస్ట్ చేసిన విషయం అప్పట్లో సంచలనం రేపింది. అదే తరహాలో కరూర్ ఘటనలోనూ పదుల సంఖ్యలో ప్రజలు ప్రాణాలు కోల్పోవడంతో తలపతి విజయ్(%ఎఅయిుఎ%)పై కూడా చట్టపరమైన చర్యలు తీసుకుంటారా? అనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి.

అయితే న్యాయనిపుణుల అభిప్రాయం ప్రకారం.. ఇటువంటి సంఘటనల్లో నిర్వాహకులు, భద్రతా అధికారులపైనే ఎక్కువగా బాధ్యతలు పడతాయి. ఈ ఘటనపై దర్యాప్తు పూర్తయిన తర్వాతే ఎవరి పాత్ర ఏమిటో స్పష్టమవుతుందని వారు అంటున్నారు. అయినప్పటికీ, కరూర్ విషాదం అనంతరం విజయ్ అరెస్టు చేస్తారా అనే అంశం రాజకీయ వర్గాల్లో, సోషల్ మీడియాలో పెద్ద చర్చనీయాంశంగా



## ఏ.టి.సి నైపుణ్య కోర్సులను

# యువత సద్వినియోగం చేసుకోవాలి




**పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు**

**నైపుణ్య కోర్సులతో ఉపాధి గ్యారెంటీ**

**పెద్దపల్లి లో ఆధునాతన సాంకేతిక కేంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే**

**పెద్దపల్లి, ప్రతినిధి సెప్టెంబర్-27 అక్షరం న్యూస్**

ఏ.టి.సి నైపుణ్య కోర్సులను యువత సద్వినియోగం చేసుకోవాలని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. శనివారం పెద్దపెల్లి ఐటిఐ కేంద్రం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఆధునాతన సాంకేతిక కేంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు పాల్గొన్నారు. లిలిపెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు మాట్లాడుతూ,లి 2324 కోట్లు పైగా ఖర్చు చేసి ప్రజా ప్రభుత్వం 65 ఐటిఐ సెంటర్ లను ఆధునాతన సాంకేతిక కేంద్రాలుగా అప్ గ్రేడ్ చేస్తున్నామని అన్నారు. ఏ.టి.సి నందు నైపుణ్య శిక్షణ పోందిన పిల్లలకు కనీసం 20 వేల రూపాయల ప్రారంభ వేత్తనంతో ఉపాధి లభించేలా అనేక కంపెనీలతో ప్రభుత్వం ఒప్పందం చేసుకుందని అన్నారు. పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలు విద్యార్థులకు అందించేందుకు టాటా సంస్థ సహకారంతో వివిధ కోర్సులు ఏ.టి.సి లో విద్యార్థులకు నేర్పిస్తున్నామని అన్నారు. మన జిల్లాలో ఏ.టి.సి లో 250 పైగా విద్యార్థులు శిక్షణ పొందుతున్నారని తెలిపారు. పెద్దపల్లి లలో ఐటిఐ ఏర్పడి 65 సంవత్సరాలు దాటిందని, ఇక్కడ కోర్సులు చేసిన అభ్యర్థులు సింగరేణి లో కూడా అనేక అవకాశాలు పొందారని అన్నారు. ప్రస్తుత ఏ.టి.సి సెంటర్ ద్వారా అందించే నైపుణ్య శిక్షణ చాలా ప్రాముఖ్యమైందని అన్నారు. తల్లిదండ్రులు ఇంజనీరింగ్, ఎంబిఏ వంటి కోర్సులనే కాకుండా మంచి ఉపాధి అవకాశాలు సత్వరం లభించే ఏ.టి.సి కోర్సుల వైపు కూడా తమ పిల్లలను ప్రోత్సాహించాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు.

తల్లిదండ్రుల ఆశలను నెరవేర్చే దిశగా పిల్లలు బాగా చదువుకొని మన జిల్లాకు మంచి పేరు తీసుకుని రావాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నన్నయ గౌడ్, ఐటిఐ ప్రిన్సిపల్ బుసిరెడ్డి వెంకటరెడ్డి, సంబంధిత అధికారులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# స్టేట్ చాంపియన్ ఆఫ్ చేంజ్ నిఫా

## - 2025 అవార్డు గ్రహీతకు ఆత్మీయ సన్మానం



**జ్యోతి నగర్ ఎన్టిపిసి, సెప్టెంబర్ 27: పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

ఎన్టిపిసి అన్నపూర్ణ కాలనీకి చెందిన సమతా ఫౌండేషన్, సమతా గ్రంథాలయ నిర్వాహకురాలు చందనగిరి ప్రమీల ఈనెల 21న దేశ రాజధాని న్యూఢిల్లీలోని భారత మండపంలో నేషనల్ ఇంటిగ్రేటెడ్ ఫోరం ఆఫ్ ఆర్టిస్ట్స్ - యాక్టివిట్స్ సంస్థ వారి 2025 రాష్ట్ర ఛాంపియన్ ఆఫ్ చేంజ్ అవార్డును, వరల్డ్ రివార్డ్ ఆఫ్ ఎక్సలెన్స్ ఇంగ్లాండ్ సర్టిఫికెట్ తో పాటు పదివేల రూపాయలు నగదును, మెమోంటోను గీతా మనిషి జ్ఞానానంద మహారాజ్ , నిఫా ఫౌండర్ అండ్ చైర్మన్ ప్రిత్పాల్ సింగ్ పన్ను, అశ్విని శెట్టి, దిలీప్ కుమార్, అమిత్ గుప్తా ల చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని శనివారం సమతా సైనిక దళ్ నాయకులు, సమత ఫౌండేషన్ సభ్యులు నిఫా అవార్డు గ్రహీత చందనగిరి ప్రమీల మెడలో పూలమాలవేసి, స్వీట్ తినిపించి శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో పే బ్యాక్ టు ద సొసైటీ నినాదంతో సమతా సైనిక దళ్, సమతా ఫౌండేషన్, సమత గ్రంథాలయం ద్వారా ప్రమీల- నగేష్ దంపతులు చేస్తున్న సేవలను కొని యాడారు. 2025 సంవత్సరానికి నేషనల్ ఇం టిగ్రే టెడ్ ఫోరం ఆఫ్ ఆర్టిస్ట్స్ యాక్టివిట్స్ సంస్థ దేశవ్యాప్తంగా వివిధ కళా, సేవా రంగాలలో అత్యుత్తమ సేవలందించిన వారిని రాష్ట్రానికి ఇద్దరు చొప్పున ఎంపిక చేసిన 48 మందిలో తెలంగాణ రాష్ట్రం, ఎన్టిపిసి నుండి సమతా ఫౌండేషన్ నిర్వాహకురాలు ప్రమీల ఎంపిక కావడం తమకు గర్వంగా ఉందన్నారు. భవిష్యత్తులో మరెన్నో అవార్డులు పొందాలని వారందరికీ ఇంకా ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సమతా సైనిక దళ రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం నగేష్, పెద్దపల్లి జిల్లా నాయకులు ముడిమడుగుల సురేష్, చీమల ఆనంద్, జిమ్మిడి అశోక్, గూడూరి లవన్ కుమార్, గన్న మహేష్, దుర్గం వెంకట నరసయ్య, ధార మొండయ్య, బెక్కం నిఖిల్ సాయి, హరక్షిత తదితరులు పాల్గొన్నారు.

# నాగేపల్లి గ్రామంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన



**రామగిరి (పెద్దపల్లి జిల్లా) సెప్టెంబర్ 27 అక్షరం న్యూస్:**

రాష్ట్ర ఐటీ, శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు గ్రామ అభివృద్ధి కొరకు మంజూరి చేసిన అంగన్వాడీ సెంటర్స్ బిల్డింగ్స్, సీసీ రోడ్డు కల్వర్టు, పాఠశాల బిల్డింగ్ రిపేర్ తదితర అభివృద్ధి పనులకు శనివారం రామగిరి మండలం నాగేపల్లి గ్రామంలో అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు భూమి పూజ, శంకుస్థాపన ల కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎల్లె రామ్మూర్తి,తీగల సమ్మయ్య, వేగోలపు శ్రీనివాస్ ,ఎరుకల బాపురావు, వేగోలపు అంజయ్య, పొన్నం తిరుపతి, వేగోలపు రాయమల్లు, సట్ల రాజు కుమార్, తీగల సదయ్య, వేగోలపు సంతోష్ నాడెం శ్రీనివాస్ వేగోలపురవి వేగోలపు అశోక్ , భద్రయ్య ,బాద్రపు శ్రీనివాస్ యాసం మహేష్,యాసం శ్రావణ్, సంకే సదానందం,తొట్ల సదానందం తదితరులు పాల్గొన్నారు.

# కార్లాయి గ్రామ యువకులకు

## వాలీబాల్ కిట్ పంపిణీ




**మహబూబాబాద్ జిల్లా/కొత్త గూడ/సెప్టెంబర్ 27(అక్షరం న్యూస్)**

మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం కార్లాయి గ్రామంలో ఈరోజు ప్రత్యేక కార్యక్రమం జరిగింది. కొత్తగూడ పోలీస్ స్టేషన్ ఎస్సై రాజకుమార్ గ్రామంలోని యువకులకు వాలీబాల్ కిట్‌ను అందజేశారు. యువత క్రీడలలో చురుకుగా పాల్గొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని, సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆయన ఈ సందర్భంగా సూచించారు.గ్రామ యువకులు కిట్ అందించినందుకు ఎస్సై రాజకుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు

# బాపూజీ త్యాగాలతో నూతన సమాజం నిర్మిద్దాం

**జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాడూరి శ్రీమన్నారాయణ**



**పెద్దపల్లి టౌన్ సెప్టెంబర్ 27 అక్షరం న్యూస్**

బాపూజీ కొండ లక్ష్మణ్ ఆశయాలను త్యాగాలను వృధాగా పోనివద్దని వారి ఆశయాలతో నూతన సమాజా నిర్మాణానికి కృషి చేద్దామని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాడూరి శ్రీమన్నారాయణ పిలుపునిచ్చార 110 వ కొండ లక్ష్మణ్ జయంతి ఉత్సవాలు భాగంగా పెద్దపల్లి కలెక్టర్ రేట్లో జరిగిన కార్యక్రమంలో బాబూజీ చిత్రపటానికి పూలమాల అంకృతం చేశారు ఈ సందర్భంగా తాండూరు శ్రీమన్నారాయణ మాట్లాడుతూ ఆయన పోరాటాల స్ఫూర్తి ఫళంగా తెలంగాణ సాధించుకున్నామని అన్నారు ఆయన ఆశయం మేరకు సాధించుకున్న తెలంగాణలో బహుజన రాజ్యాధికార స్థాపన జరిగేందుకు అందరు కృషి చేయాలని ఆయన కోరారు కొండ లక్ష్మణ్ బాపూజీ ఉత్పత్తి కులాల వారికి ఆర్థిక తోడ్పాటు అందించే దిశలో సహకార సంఘాల నెలకొల్పిన నాయకుడని ఆయన అన్నారు చేనేత సహకార సంఘాలు కాకుండా రైతు సహకార సంఘాలు కూడా కొండ లక్ష్మణ్ బాపూజీ ఆలోచనల నుంచి పుట్టిన వేనని తెలిపారు ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం నాయకులు శ్రీనివాస్ రమేష్ తిరుపతి లింగయ్య సుధాకర్ తదితరులు పాల్గొన్నారు

# సేవా పక్వాడ్‌లో భాగంగా చిత్రలేఖన పోటీలు..!



**జ్యోతి నగర్ ఎన్టివిసి సెప్టెంబర్ 27 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినాన్ని పురస్కరించుకుని రాష్ట్ర బీజేపీ పిలుపు మేరకు పక్షంరోజులపాటు నుండి నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలలో భాగంగా శనివారం గోదావరిఖని శ్రీ కాకతీయ జూనియర్ కాలేజీలో చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. లక్ష్మీ నగర్ మండల అధ్యక్షురాలు ఊరకొండ అపర్ణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి బిజేపి రామగుండం ఇంచార్జీ కందుల సంధ్యారాణి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ పోటీలలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ సృజనాత్మకతను ప్రదర్శించారు... గెలుపొందిన విజేతలకు ముఖ్య అతిథుల చేతుల మీదుగా బహుమతులు అందజేసి విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా కందుల సంధ్యారాణి మాట్లాడుతూ ...నరేంద్ర మోడీ స్ఫూర్తితో ప్రజాసేవ పట్ల యువతలో ఆసక్తి పెంపొందించడమే ఈ సేవా పక్వాడ్ కార్యక్రమ ఉద్దేశమని పేర్కొన్నారు.....విద్యార్థుల ప్రతిభను వెలికితీయడానికి ఇలాంటి పోటీలు కీలకమని తెలిపారు.. బీజేపీ తరపున పలు సేవా కార్యక్రమాలు, విద్యా ప్రోత్సాహక కార్యక్రమాలు కొనసాగుతాయని ఈ సందర్భంగా తెలిపారు...ఈ కార్యక్రమంలో సేవా పక్వాడ్ కార్యక్రమం ఇంచార్జీ కొండపర్తి సంజీవ్,జిల్లా ప్రధాన కార్యదర్శి కోమల మహేష్, జిల్లా ఉపాధ్యక్షులు ముస్కుల భాస్కర్ రెడ్డి ,తిలక్ నగర్ మండల అధ్యక్షులు ఐత పవన్,మాజీ మండల అధ్యక్షులు కోడూరి రమేశ్ మచ్చ విశ్వాస్,మండల జనరల్ సెక్రటరీ జక్కన బాలు,మాదరబోయిన రాకేష్,మెరుగు శ్రీనివాస్,పవన్,అందె రాజకుమార్ చారి,బుంగ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# హిందువులను ఐక్యం చేసేందుకే పంచ పరివర్తన్

-వ్యక్తి నిర్మాణం ద్వారానే దేశానిర్మాణం..
-విభాగం బౌద్ధిక్ ప్రముఖ్ సామల కిరన్..



**పెద్దపల్లి, ప్రతినిధి సెప్టెంబర్ 27 అక్షరం న్యూస్**

హిందువులలో ఐక్యతను పెంచేందుకు పంచ పరివర్తన్ పేరుతో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) కృషి చేస్తున్నదని ఆర్ఎస్ఎస్ విభాగ్ బౌద్ధిక్ ప్రముఖ్ సామల కిరణ్ తెలిపారు. ఆర్ఎస్ఎస్ వందేళ్ల స్థాపన ఉత్సవాలలో భాగంగా శుక్రవారం అమర్ చంద్ కళ్యాణ మండపంలో జరిగిన విజయదశమి ఉత్సవంలో ఆయన ప్రసంగించారు. 1925లో ప్రారంభమైన ఆర్ఎస్ఎస్ నేడు దేశవ్యాప్తంగా విస్తృత శాఖలతో, విభిన్న రంగాలలో దేశభక్తిపూరిత, హిందుత్వ ఆధార సంస్థలతో ప్రపంచంలోని అనేక దేశాలలో పనిచేస్తుందని తెలిపారు. హిందువులలో ఐక్యతను నిత్యం జరిగే ఆర్ఎస్ఎస్ శాఖ ఆధారంగా సంఘము పెంపొందిస్తుందని పేర్కొన్నారు. హిందుత్వం జీవన విధానం, విశ్వశాంతికి ఆధారం, ప్రపంచంలోని వివిధ మతాలను సమన్వయపరిచే సనాతన జీవన విలువలు హిందుత్వంలో ఉన్నాయని కిరణ్ వివరించారు. దేశ అభివృద్ధి కొరకు హిందువులు పంచ పరివర్తన కోసం పాటుపడాలని సూచించారు. సామాజిక సమరసత, కుటుంబ జీవన విలువలు, స్వ ఆధారిత జీవనం, పర్యావరణ పరిరక్షణ, పౌరవిధులు ప్రతి ఒక్కరి కుటుంబంలో పాటించబడాలని అన్నారు. ఆర్ఎస్ఎస్ జన్మ శతాబ్దిలో భాగంగా రాబోయే రోజులలో ఇంటింటి జనజాగరణ చేపట్టబోతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా గా పాల్గొన్న టీఎన్జీఓ జిల్లా అధ్యక్షుడు బొంకూరి శంకర్ మాట్లాడుతూ, ఆర్ఎస్ఎస్ ఈ దేశ అఖండతకు, వ్యక్తి నిర్మాణానికి, హిందుత్వ పరిరక్షణకు చేపడుతున్న చర్యలు అందరూ స్వాగతించాలని కోరారు. దేశ వ్యాప్తంగా చేస్తున్న సేవా కార్యక్రమాలు ఆర్ఎస్ఎస్ ను ప్రజలకు చేరువ చేసిందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ స్వయం సేవకులు రామగిరి శ్రీనివాస్, ప్రయకరావు నాగరాజు, గోపు మోహన్, జార్తి సంతోష్, ముప్పిడి మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు



**కామారెడ్డిజిల్లా/ఎల్లారెడ్డి/ సెప్టెంబర్27/ అక్షరంన్యూస్:**

స్వాతంత్ర సమరయోధులు తెలంగాణ రాష్ట్ర ఉద్యమ వీరుడు మాజీ మంత్రివర్యులుకొండాలక్ష్మణ్ బాపూజీ110 వ జయంతి వేడుకలను శనివారం ఎల్లారె డ్డి మండల కేంద్రంలోని పద్మశాలి సంఘ భ వనంలో పద్మశాలి సంఘం పట్టణ అధ్యక్షు డు విద్య రవికుమార్ ఆధ్వర్యంలో ఘనం గా నిర్వహించారుఆయనచిత్రపటానికి పూ లమాలలువేసి ఘనంగా నివాళులు అర్పిం చారు ఈ సందర్భంగాపట్టణ అధ్యక్షుడు వి ద్య రవికుమార్ మాట్లాడుతూక్విట్ ఇండి యా పోరాటం గైరీ ముల్కీ ఆందోళనలో తె లంగాణ తొలిదశ మలిదశ ఉద్యమంలో త నదైన పాత్ర పోషించిన స్వాతంత్ర సమర యోధుడనీ కొనియాడారు కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయసాధనలో ప్రతి ఒక్కరూ న డవాలని కోరారుఈ కార్యక్రమంలో ఎల్లారె డ్డి మండల పద్మశాలి సంఘం అధ్యక్షులు పద్మ పండరి నేత మండల ప్రధాన కార్యద ర్శి షేర్ల ప్రభులింగంనేతఎల్లారెడ్డిడివిజన్ ప ద్మశాలిఅధ్యక్షులుదేవసానిపోశెట్టినేతజిల్లా పద్మశాలి కార్యవర్గ సభ్యులుఎల్లారెడ్డి పట్ట ణ పద్మశాలిప్రధానకార్యదర్శిపద్మ కాశీరాం నేతపద్మబాలకిషన్ నేత గుజ్జరి లక్ష్మీనారా యణ నేత కోశాధికారి గూడరామకృష్ణనేత ఉపాధ్యక్షులుతమ్మలశ్యాంసుందర్ నేత మూడ దుర్గయ్య నేత కార్యదర్శిలు తాటి చెట్టు శ్రీనివాస్ నేత చెన్నశ్రీనివాస్ నేతమలి పెద్ది లింగమూర్తి నేతశిలివారిరాజశేఖర్ నే తఎల్లారెడ్డి మండలకార్యవర్గంగంజిలక్ష్మీనా రాయణ నేత కొంక ఆంజనేయులు నేత కా శీరాంనేత తదితరులు పాల్గొన్నారు

# పంట నష్టానికి రైతులకు ఎకరాకు 30 వేల పరిహారం చెల్లించాలి

- సొసైటీ చైర్మన్: ఏగుల నర్సింలు



**కామారెడ్డిజిల్లా/ఎల్లారెడ్డి/ సెప్టెంబర్27/ అక్షరంన్యూస్**

:ఇటీవల కురిసిన భారీ వర్షా లకు నష్టపోయిన రైతులకు ఎకరాకు 30వే లనష్టపరిహారాన్నిప్రభుత్వంవెంటనే ప్రకటిం చాలని సొసైటీ చైర్మన్ ఏగుల నర్సింలు డి మాండ్ చేశారు శనివారం ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం భవనంలో సొసైటీచైర్మన్ ఏగుల న ర్సింలు అధ్యక్షతనసొసైటీసర్వసభ్య సమా వేశాన్ని నిర్వహించారు ఈ సమావేశానికి కార్యవర్గ సభ్యులు సంఘసభ్యులు హాజర య్యారుసొసైటీకార్యదర్శివిశ్వనాథం సభ్యు లకు సొసైటీ జమాఖర్చులను చదివి విని పించారు అనంతరం సొసైటీ చైర్మన్ ఏగుల నర్సింలుమాట్లాడుతూఇటీవలకురిసిన భా రీ వర్షాలకునష్టపోయినరైతులకుప్రభుత్వం వెంటనే 30 వేల నష్ట పరిహారాన్ని చెల్లించా లని డిమాండ్ చేశారు అనంతరంయాసంగి లో కొనుగోలుచేసిన సన్నవడ్లకు500రూపా యలు బోనస్ మంజూరు చేయాలని రైతు లకు ఏకకాలంలో ఋణ మాఫీ చేయాలని లక్ష్మపూర్ గ్రామంలో నూతన షెడ్డు నిర్మా ణానికి తీర్మానం చేశారు ఈ కార్యక్రమంలో పాలకవర్గసభ్యులు బాలరాజు లక్ష్మణ్ తది తరులు రైతులు సొసైటీ సిబ్బంది పాల్గొ న్నారు

# ఘనంగా బతుకమ్మ వేడుకలు





**మహబూబాబాద్ /కేసముద్రం /సెప్టెంబర్ 27/అక్షరం న్యూస్ :**

–కేసముద్రంమండల కేంద్రంలో అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం( ఏఐ డిడబ్ల్యూఏ )మండల కమిటీ ఆధ్వర్యంలో హరిహర గార్డెన్ లో బతుకమ్మ వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా మండల కార్యదర్శి అల్పుగొండ సావిత్ర మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 18సంవత్సరలు నిండిన మహిళాలకు అందరికీ బతుకమ్మ చీరలు ఇవ్వాలన్నారు,నెలకు 2500,భూమిలేని నీరు పేదలందరికీ కూలి బందు 12000 ఇవ్వాలన్నారు మండల అధ్యక్షురాలు పొన్నాల జ్యోతి,తోట యాకమ్మ,నూకల కవిత, జాన్ పాటి జ్యోతి, అల్పుగొండ మేఘన, తోట సునీత,బోడ శిరీష,మేకల లక్ష్మి,మేకల నాగమ్మ,భద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా భగత్ సింగ్ జయంతి వేడుకలు



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )సెప్టెంబరు 27:**

బ్రిటిషు వలస పాలనకు వ్యతిరేకంగా పోరాడి వారి చేతిలో ఉరి తీయబడ్డ భగత్ సింగ్ ఆశయ సాధన కోసం అందరూ కృషి చేయాలని ఎస్ఎస్ఐ జిల్లా అధ్యక్షుడు పొదల లవకుమార్ అన్నారు. భగత్ సింగ్ 118వ జయంతి సందర్భంగా మండలంలోని ఆశ్వరావుపల్లిలో శనివారం ఆయన చిత్రపటానికి ఎస్ఎస్ఐ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సాంబరాజు, వంశీ, వెంకటేష్, సాయి, శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు

# కొండ లక్ష్మణ్ బాపూజీ ఆశయాలు కడదాక కొనసాగిద్దాం..



**మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్**

**కరీంనగర్/జమ్మికుంట/సెప్టెంబర్ 27/అక్షరం న్యూస్ :**

తెలంగాణ మలిదశ ఉద్యమంలో అలుపెరగని పోరాటం చేసిన వ్యక్తులలో కొండ లక్ష్మణ్ బాపూజీ ప్రముఖుడని, ఆయన ఆశయాలను అందరూ కడదాక కొనసాగించాలని మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ అన్నారు. శనివారం రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మున్సిపాలిటీ కార్యాలయంలో ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను కమిషనర్ మహమ్మద్ అయాజ్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ ఆనాడు నిజం నిరంకుశ పాలనకు, బడుగు బలహీన వర్గాలపై జరుగుతున్న అత్యాచారాలకు వ్యక్తిరేకంగా పోరాటం చేసిన మహోన్నతమైన వ్యక్తి లక్ష్మణ్ బాపూజీ అన్నారు. తెలంగాణ మలి దశ ఉద్యమంలో గాంధీయ మార్గంలో పోరాటం చేసిన వ్యక్తి లక్ష్మణ్ బాపూజీ అన్నారు. తెలంగాణ మలిదశ ఉద్యమంలో తన ఇంటిని సైతం త్యాగం చేసిన వ్యక్తి ఆయన అని కమిషనర్ అయాజ్ కొనియాడారు. తెలంగాణ వస్తే మన నీళ్ళు మనకు వస్తాయని, మన నిధులు మనకు వస్తాయని, మన యువతకు ఉద్యోగాలు లభించే అవకాశం ఉందని ఆయన చేసిన పోరాటం ఒక పునాది అని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ స్మారకంగా నేడు ఆర్టికల్ యూనివర్సిటీని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఆయన 1952లో శాసన సభ్యునిగా, రెండు పర్యాయాలు రాష్ట్ర మంత్రిగా, డిప్యూటీ స్పీకర్ గా పదవులు అధిరోహించారని, చివరకు రాష్ట్ర మంత్రిగా అవకాశం వచ్చిన తెలంగాణ ప్రత్యేక సాధన కోసం తృణప్రయంగా లక్ష్మణ్ బాపూజీ వదులుకున్నాడని ఆయన అన్నారు. నేటి యువత ఆయన చూపిన మార్గంలో, ఆయన ఆశయాలను కొనసింగించాలని ఆయన కోరారు. ముందుగా ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, ఏఈ వికాస్, జె. ఏ. వో రాజశేఖర్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్లు భాస్కర్, వాణి, శ్రీనివాస్, శానిటరీ ఇన్స్ పెక్టర్లు మహేష్, సదానందంలతో ఈ ఈ శ్రీకాంత్, వార్డ్ ఆఫీసర్లు పలువురు పాల్గొన్నారు.

# రఘునాదపల్లి మండలంలోని ఎంపీటీసీలు, రిజర్వేషన్లు ఖరారు




**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) సెప్టెంబరు 27:**

కలెక్టర్ కార్యాలయంలో జడ్పీటీసీ, ఎంపిపి స్థానాలకు, రఘునాథపల్లి మండలంలోని 15 ఎంపీటీసీ స్థానాలకు రిజర్వేషన్లను వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో జిల్లా అధికారులు శనివారం ఖరారు చేశారు. రఘునా ధపల్లి జడ్పీటీసీ– బీసీ మహిళకు, ఎంపీపీ– బీసీ జనరల్ రిజర్వ్ చేయ బడ్డాయి. మండలంలోని 15 ఎంపీటీసీ స్థానాలకు గాను.. గబ్బెట, మంగలి బండతండ– జనరల్, మేకలగట్టు జనరల్ మహిళ కంచనపల్లి, నిడిగొండ, శ్రీమన్నార యణపురం– బీసీ జనరల్, శివాజీనగర్, ఖిలాషాపూర్, బాంజీపేట– బీసీ మహిళ కుర్చపల్లి, రఘునాదపల్లి– ఎస్సీ జనరల్, వెల్ది, గోవర్ధనగిరి–ఎస్సీ మహిళ, మండేలగూడెం– ఎసీ జనరల్ పతేషాపూర్– ఎస్టీ మహిళకు రిజర్వ్ చేశారు, దీంతో వివిధ రాజకీయ పార్టీల్లో సందడినెలకొంది.

# శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ భీమా చెక్కు అందజేత

**మహబూబాబాద్ /కేసముద్రం /సెప్టెంబర్ 27/(అక్షరంన్యూస్) :-**

మహబూబాబాద్ బ్రాంచ్, కేసముద్రం మండలం అర్పనపల్లి గ్రామానికి చెందిన బోదాసు చింటూ డివో దశ్రు నాయక్ ద్వారా 32705/- రూపాయలతో పాలసీ 2024 నవంబర్ నెలలో తీసుకోవడం జరిగింది.పాలసీ తీసుకున్న 6 నెలలకు బోదాసు చింటూ రైలు ప్రమాదం లో మరణించడం జరిగింది.దీంతో నామినీ అయిన వారి తల్లి బోదాసు లక్ష్మి కి శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ ద్వారా మంజూరైన 10,86,375- రూపాయల చెక్కును మరియు ప్రతి నెల 4500/- చొప్పున 14స 6నెలల పెన్షన్ కేసముద్రం మార్కెట్ చెర్మన్ గంట సంజీవ రెడ్డి మరియు మహబూబాబాద్ జిల్లా డి.ఎస్.పి తిరుపతి రావు, సీఐ సర్వయ్య, ఎస్సై, టీపీసీసీ సభ్యులు దశ్రు నాయక్ చేతుల మీదుగా చెక్కును అందజేయడం జరిగింది.ప్రతీ వ్యక్తికి వారి సంవత్సర ఆదాయానికి 12 రెట్ల బీమా తప్పని సరి ఉండాలని భీమా తో ప్రతీ కుటుంబానికి ధీమా గా మరియు ఆర్థిక భద్రత ఉంటుందని వరంగల్ జోన్ డీజీఎం గంగుల సతీష్ కుమార్ తెలిపారు.ఈ కార్యక్రమంలో వరంగల్ డివిజనల్ మేనేజర్ బడి వినయ్,మహబూబాబాద్ బ్రాంచ్ మేనేజర్ శరత్ కుమార్,తొర్రూర్ బ్రాంచ్ మేనేజర్ సాయికుమార్, నర్సంపేట బ్రాంచ్ మేనేజర్ శివాలాల్, డివో దశ్రు నాయక్, మార్క రమేష్,శగంటి రాములు,నరేష్,బాలు,సునీత,లావణ్య,సేల్స్ ఆఫీసర్లు దశరోజు వెంకటేశ్వర్లు, రాములు,ఉప్పలయ్య, హాలు, కవిత,సంతోష్,గంధం వెంకటేశ్వర్లు సుమన్,మరియు యాకన్నా మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ రమేష్,నగేష్, నరేష్,లక్ష్మణ్,సురేష్, గ్రామ సర్పంచ్ ,గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.



## రఘునాధపల్లి మండలంలోని(36) గ్రామ పంచాయతీల రిజర్వేషన్లు ఖరారు

**జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) సెప్టెంబర్ 27:**

జనగామ ఆర్డీవో కార్యాలయంలో రఘునాథపల్లి మండలంలోని 36 గ్రామ పం చాయతీల సర్పంచ్ ల రిజర్వేషన్లను వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో జనగామ ఆర్డీవో గోపి రామ్ తదితర అధికారులు ఖరారు చేశారు బాంజీపేట, మండేలగూడెం, పడమట గూడెం, రామరాయనిబంగ్లా- జనరల్, గబ్బెట, మల్లం పల్లి, రామన్నగూడెం, శివాజీనగర్-జనరల్ మహిళ, గోవర్ధనగిరి, కోడూరు. దాసన్నగూడెం, నిడిగొండ, శ్రీమన్నారయణపురం, వేపలగడ్డతండ, ఇబ్రహీంపూర్, కోమల్ల- బీసీ జనరల్, కుర్చపల్లి, పతేషాపూర్,కోడూరు. లక్ష్మితండ, వెల్డి, కన్నాయిపల్లి, కుసుంబాయితండ - బీసీ మహిళ, అయ్యావారిగూడెం, జాపర్ గూడెం, ఎల్లారెడ్డిగూడెం, కంచనపల్లి-ఎస్సీ జనరల్, ఆశ్వరావుపల్లి, మాదారం, ఖిలాషాపూర్. రఘునాదపల్లి- ఎస్సీ మహిళ, సోమయ్యకుంటతుండ, మంగలి బండతండ, ఆంధ్రతండ- ఎస్టీ జనరల్, గిద్దబండతండ, పొట్టిగుబ్బడితండ- ఎస్టీ మహిళకు రిజర్వ్ చేశారు.




## దేవి నవరాత్రి ఉత్సవాలలో అమ్మవారికి కుంకుమార్చన



**కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా, సెప్టెంబర్ 27 అక్షరం న్యూస్:**

దేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మండల కేంద్రంలోని రామాలయంలో అమ్మవారికి కుంకుమార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు ఆరవ రోజు అయినా శనివారం శ్రీ లలితా త్రిపుర సుందరి దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు దేవి శరన్నవరాత్రులలో సామూహిక కుంకుమర్చన వేడుకలు అత్యంత అంగరంగ వైభవంగా జరిగాయి భక్తుల కోలాహలం మొదలైంది పరిసర ప్రాంత మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కుంకుమార్చన పూజలు అత్యంత భక్తి శ్రద్ధలతో లలితా దేవి అలకంరణలో ఉన్న అమ్మవారిని తమ పసుపు కుంకుమల తో అర్చన చేసుకున్నారు ప్రతి యేటా రామాలయంలో అత్యంత భక్తిశ్రద్ధలతో దేవి నవరాత్రి వేడుకలు నిర్వహిస్తామని ఆలయ అర్చకులు క్రోవి దత్తాత్రేయ శర్మ తెలిపారు కార్యక్రమంలో గ్రామ ప్రజలు, భక్తులు, మహిళలు,ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.




ఇండియాలో రైళ్లలో వెళ్లే సంఖ్య ఎక్కువే. సుదూర ప్రాంతాలకు వెళ్లాలనుకునే వారు రైళ్లను ఎంచుకుంటారు. ప్రతీ రోజు కోట్లాది మంది ప్రజలు రైళ్లలో ప్రయాణం చేస్తుంటారు. సాధారణంగా ప్రజలు తమ గమ్యస్థానాలకు చేరుకునేందుకు రైల్వేస్టేషన్‌కు వెళ్తుండగా.. మరికొందరు వారిని సాగనంపేందుకు స్టేషన్లకు వెళ్తుంటారు. అయితే రైల్లో ప్రయాణం చేయని వ్యక్తులు తప్పనిసరిగా ఫ్లాట్ ఫామ్ టికెట్ తీసుకోవాల్సి ఉంటుంది. ఇది దశాబ్దాల నుంచి ఉంటున్న నిబంధన. ప్రస్తుతం రైల్వే స్టేషన్లలో ఫ్లాట్ ఫాం టికెట్ ధర రూ.10. ఈ టికెట్‌ను తీసుకుంటే దాదాపు రెండు గంటల పాటు రైల్వే స్టేషన్‌లలో ఉండొచ్చు. ఇంతకీ ఫ్టాట్ ఫాం టికెట్ కచ్చితం ఎందుకు.. ఒకవేళ ఈ టికెట్‌ను తీసుకోకపోతే ఏం జరుగుతుంది. ఫ్లాట్ ఫామ్ టికెట్ వెనక అసలు ఉద్దేశం ఏంటో ఇప్పుడు చూద్దాం.ఫ్లాట్ ఫామ్ టికెట్ ప్రధాన ఉద్దేశం.. ఫ్టాట్ ఫామ్ టికెట్ ప్రధాన ఉద్దేశం రైల్వే స్టేషన్‌లో రద్దీని తగ్గించడమే. రైళ్లల్లో ప్రయాణం చేయని వ్యక్తులు వారి బంధువులను సాగనంపేందుకు స్టేషన్లకు వస్తుంటారు. ఈ క్రమంలో రైల్వే స్టేషన్లలో రద్దీ అధికంగా ఉంటుంది. రద్దీని నివారించడానికే ఫ్లాట్‌ఫామ్ టికెట్‌ను అందుబాటులోకి తీసుకొచ్చారు. 1950 నుంచి ఈ విధానం అమలులో ఉంది. రద్దీని నియంత్రించడానికి, భద్రతను పెంపొందించడానికే ఈ విధానాన్ని రూపొందించారు. న్యూఢిల్లీ, హౌరా, చెన్నై సెంట్రల్ వంటి పెద్ద స్టేషన్‌లలో రోజుకు లక్షలాది మంది ప్రయాణిస్తుంటారు. వీరిని సాగనంపేందుకు చాలా మంది వస్తుంటారు. ఈ క్రమంలో ఫ్లామ్‌ఫామ్‌ను టికెట్‌ను కచ్చితం చేశారు. ఈ టికెట్ లేకుండా ప్రవేశిస్తే రద్దీ అధికమయ్యే అవకాశాలు ఉన్నాయి. ఈ టికెట్ తీసుకున్న వారి వివరాలు రికార్డు అవుతాయని.. అనుమానాస్పద కార్యకలాపాలను గుర్తించడంలో సహాయపడుతుందని రైల్వే అధికారులు చెబుతున్నారు. టికెట్ తీసుకోకపోతే జరిగే పరిణామాలు..ఫ్లాట్‌ఫామ్ టికెట్ లేకుండా రైల్వే స్టేషన్‌లోకి ప్రవేశిస్తే జరిమానా తప్పదు. భారత రైల్వే చట్టం 1989, సెక్షన్ 55 ప్రకారం ఫ్లాట్ ఫామ్ టికెట్ లేకుండా ప్రవేశం నిషేధం. ఫ్లాట్‌ఫామ్ టికెట్ లేని వారు టికెట్ చెకింగ్ సిబ్బందికి చిక్కితే..రూ.250 నుంచి రూ.500 వరకు జరిమానా విధించే అవకాశం ఉంటుంది. జరిమానాను చెల్లించని పక్షంలో చట్టమైన చర్యలు తీసుకునే ఛాన్స్ ఉంది. లేదా స్టేషన్ నుంచి బయటకు పంపించేస్తారు. అంతే కాకుండా టికెట్ లేని వ్యక్తులను అనుమానాస్పదంగా భావించి వారిని విచారించే అవకాశమూ ఉంటుంది. అయితే కొన్ని రైల్వేస్టేషన్‌లలో టికెట్ కౌంటర్లు లేక, ఆన్‌లైన్ టికెట్ సౌలభ్యం సరిగా అందుబాటులో లేకపోవడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారనే ఫిర్యాదులు కూడా ఉన్నాయి.

ఈ టికెట్ నుంచి మినాహాయింపు ఎవరికంటే..ఫ్లాట్‌ఫామ్ టికెట్ విషయంలో పలువురికి మినహాయింపులు కూడా ఉన్నాయి. వికలాంగులు, వృద్ధులు, అత్యవసర పరిస్థితుల్లో వచ్చిన వారు ఆర్‌పీఎఫ్ అనుమతితో ఫ్లాట్‌ఫామ్ పైకి వెళ్లే వెసులుబాటు ఉంటుంది. కరోనా సమయంలో (2020-2022) రద్దీని తగ్గించేందుకు ఫ్లాట్‌ఫామ్ టికెట్ విక్రయాలను తాత్కాలికంగా నిలిపివేశారు. కరోనా అనంతరం ఫ్లాట్ ఫామ్ టికెట్ యధావిధిగా ప్రారంభమయ్యాయి. యూటీఎస్ యాప్ ద్వారా కూడా ఫ్లాట్‌ఫామ్ టికెట్‌ను కొనుక్కునే వెసులుబాటును కల్పించింది రైల్వే శాఖ.ప్రజలు ఏమంటున్నారు.ాగా.. ఫ్లాట్‌ఫామ్ టికెట్‌కు సంబంధించి ప్రజల నుంచి మిశ్రమ స్పందనలు వచ్చాయి. రద్దీని తగ్గించేందుకు ఫ్లాట్‌ఫామ్ టికెట్‌లు ఉపయోగపడతాయని.. కానీ చిన్న స్టేషన్‌లలో ఈ టికెట్ అవసరం లేదని కొందరు చెబుతుండగా... టికెట్ కౌంటర్ల వద్ద క్యూలు, ఆన్‌లైన్ సమస్యల వల్ల ఇబ్బందులు పడుతున్నట్లు మరికొందరు చెబుతున్నారు.ఫ్లాట్‌ఫామ్ టికెట్ అనేది రైల్వేస్టేషన్‌లో రద్దీని, భద్రతా పరమైన సమస్యలను నియంత్రించేందుకు రూపొందిన విధానం. ఈ టికెట్‌ను తీసుకోకపోతే జరిమానా తప్పదు. అలాగే ఈ విధానాన్ని మరింత సులభతరం చేసేందుకు ఆన్‌లైన్ సౌకర్యాన్ని మెరుపరిస్తే ప్రజలకు ఇబ్బందులు అవకాశం ఉంటుంది. ఈ టికెట్ విధానం ద్వారా రైల్వే వ్యవస్థ సామర్థ్యాన్ని, భద్రతను కాపాడుతూనే ప్రయాణికుల సౌలభ్యాన్ని కూడా పరిగణలోకి తీసుకోవాల్సి అవసరం ఉంది.








బ్యాంకుల్లో ఫిక్స్‌డ్ డిపాజిట్ల రూపేణా డబ్బు పొదుపు చేసిన వారికి బ్యాడ్ న్యూస్ చెబుతున్నాయి దేశ వాణిజ్య బ్యాంకులు. ఇప్పటికే సవరించిన వడ్డీ రేట్లు అమల్లోకి వచ్చేశాయి.

ఫిక్స్‌డ్ డిపాజిట్లపై ఇచ్చే వడ్డీని ఇప్పుడు బ్యాంకులు తగ్గిస్తున్నాయి. ఇప్పటికే ప్రముఖ బ్యాంకులు సదరు వడ్డీ రేట్లను సవరించాయి. సవరించిన రేట్లు అమల్లోకి వచ్చేశాయి కూడా. ప్రైవేటు రంగ బ్యాంకింగ్ దిగ్గజం హెచ్‌డీఎఫ్‌సీ తగ్గించిన వడ్డీ రేట్లను ఏప్రిల్ 1 నుంచే అమల్లోకి తీసుకురాగా, ప్రభుత్వరంగ అతిపెద్ద బ్యాంక్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అమృత్ కలశ్ పేరిట అందిస్తున్న స్పెషల్ డిపాజిట్ స్కీమ్‌ను మార్చి 31తో నిలిపివేసి చేతులు దులుపుకుంది. 2023 ఏప్రిల్ నుంచి 400 రోజుల కాలపరిమితితో ఈ డిపాజిట్ స్కీమ్‌ను ఎస్బీఐ అందించేది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (%=దీ×%) ద్రవ్య విధాన కమిటీ సమావేశం 2025 ఏప్రిల్ 7-9 తేదీల్లో జరగనున్న సంగతి తెలిసిందే. ఈ సమావేశంలో రెపో రేటు మరికొంత తగ్గింపుపై నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని అంచనాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో, మూడు ప్రముఖ బ్యాంకులు హెచ్‌డీఎఫ్‌సీ, యెస్ బ్యాంకు, పంజాబ్ అండ్ సింద్ బ్యాంకు తమ ఫిక్స్‌డ్ డిపాజిట్ వడ్డీ రేట్లను తగ్గించాయి. ఏప్రిల్ 3, 2025 నాటికి, ఈ బ్యాంకులు కొన్ని నిర్దిష్ట గడువులపై వడ్డీ రేట్లను 25 నుంచి 50 బేసిస్ పాయింట్ల వరకు (1 బేసిస్ పాయింట్ = 0.01 శాతం) తగ్గించినట్లు ప్రకటించాయి. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ రెండు ఎంపిక చేసిన కాలవ్యవధుల డిపాజిట్లపై ఎఫ్‌డీ రేట్లను తగ్గించింది. 35 నెలల కాలవ్యవధి కలిగిన ఎఫ్‌డీపై 35 బేసిస్ పాయింట్లు, 55 నెలల ఎఫ్‌డీపై 40 బేసిస్ పాయింట్లు మేర కోత పెట్టింది. ఇకపై ఈ రెండు కాల వ్యవధులపై రూ.3 కోట్ల లోపు రిటైల్ డిపాజిట్లపై గరిష్ఠంగా 7 శాతం మాత్రమే వడ్డీ లభించనుంది. సీనియర్ సిటిజన్లకు 50 బేసిస్ పాయింట్లు అదనం. 21 నెలల కాలవ్యవధిపై మాత్రం అత్యధికంగా 7.25 శాతం వడ్డీని అందిస్తోంది.

# వజ్రాలు కొంటున్నారా.. ఈ విషయాల్లో జాగ్రత్త

వజ్రాలు మొదటి సారి కొనే వారికి మనసులో అనేక సందేహాలు ఉంటాయి. వాటి క్వాలిటీ, సర్టిఫికేషన్ వంటి విషయాలపై పలు ప్రశ్నలు వస్తాయి. అయితే, వీటి గురించి పెద్దగా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని నిపుణులు అంటున్నారు. కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే.. వెచ్చించిన డబ్బుకు తగిన వజ్రం దక్కుతుందని భరోసా ఇస్తున్నారు.నిపుణులు చెప్పే దాని ప్రకారం, వజ్రాలు ధర ప్రధానంగా కట్, కలర్ (రంగు), క్లారిటీ, క్యారెట్‌పై ఆధారపడి ఉంటుంది. వజ్రాలు మిలమిలా మెరవాలంటే దాన్ని అత్యంత నైపుణ్యంతో కట్ చేయాల్సి ఉంటుంది. ఈ సానబెట్టడంలో ప్రామాణికత పాటించకపోతే వజ్రం డల్‌గా, మెరుపులు లేకుండా కనిపిస్తుంది. ధర కూడా తక్కువగానే ఉంటుంది. సాధారణంగా వజ్రంలో రంగులు తక్కువగా ఉంటే విలువ పెరుగుతుంది. వినడానికి కాస్త వింతగా ఉన్నా ఇది నిజం. ఇక వజ్రంలోపల ఉండే చిన్న చిన్న మలినాలు, మరకలు వజ్రం విలువను తగ్గిస్తాయి. వీటిని గుర్తించడం కూడా కొంచెం కష్టమే. నిపుణులు ప్రత్యేక పరికరాలతో వజ్రంలోని ఈ లోపాలను గుర్తించగలుగుతారు.ఇక వజ్రం బరువును క్యారెట్లలో కొలుస్తారు. అయితే, ఒకే క్యారెట్ వెయిట్ ఉన్న రెండు వజ్రాలు వాటిని సాన బెట్టిన తీరునుబట్టి భిన్నమైన సైజుల్లో కనిపిస్తాయి. ఇందులో ఆందోళన చెందాల్సిందేమీ లేదని నిపుణులు భరోసా ఇస్తున్నారు. క్యారెట్ అంటే చాలా మంది వజ్రం సైజు మాత్రమే అని అనుకుంటూ ఉంటారని, కాని వజ్రాన్ని ఎలా సానబెట్టారన్న దానిపై కూడా ఇది ఆధారపడి ఉంటుందని నిపుణులు చెబుతున్నారు.ఇక సహజసిద్ధంగా లభించే వజ్రాలకు, ల్యాబ్‌లో తయారు చేసే వజ్రాలకు వేటి ప్రత్యేకత వాటికి ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. సహజ వజ్రాలు భూగర్భంలో అత్యధిక పీడనం, ఉష్ణోగ్రతల మధ్య ఏర్పడతాయి. ల్యాబ్‌లో సరిగ్గా ఇవే పరిస్థితులను సృష్టించి వజ్రాలను తయారు చేస్తారు. నేరుగా చూస్తే ఈ రెండింటి మధ్య ఎటువంటి తేడా కనిపించదు. సాధారణ వజ్రాలతో పోలిస్తే 60 నుంచి 90 శాతం తక్కువ ధరకే లభిస్తాయి. ప్రజల్లో పర్యావరణంపై పెరుగుతున్న అవగాహన, నైతికత అంశాలు కారణంగా అనేక మంది ప్రస్తుతం ల్యాబ్‌లో తయారు చేసిన వజ్రాల



వైపు మొగ్గు చూపుతున్నారు. ఇక నాణ్యతాపరంగా ల్యాబ్‌లో తయారు చేసిన వజ్రాల మధ్య తేడాలు దాదాపుగా ఉండవు. వజ్రాల నాణ్యతను సాధారణ వినియోగదారులు అంత సులువుగా అంచనా వేయలేరు. కాబట్టి పేరుపొందిన, విశ్వసనీయ జువెలర్స్ నుంచే వీటిని కొనుగోలు చేయాలని నిపుణులు చెబుతున్నారు. జెమలాజికల్ ల్యాబ్స్.. వజ్రాల నాణ్యతను ధ్రువీకరించే సర్టిఫికేట్లను జారీ చేస్తాయి. నిపుణులు ప్రత్యేక పరికరాలతో డైమండ్ నాణ్యతను ముదింపు వేసి ఈ ధ్రువపత్రాలను జారీ చేస్తారు. ఇవి ఉన్న వజ్రాలు కొంటే డబ్బు నష్టపోవడం అనేదే ఉండదు.

# నా కూతురు డబ్బులు అడుగుతుందనుకుని కాస్త భయపడ్డా..

## బిల్ గేట్స్ ఆసక్తికర వ్యాఖ్యలు



బిల్ గేట్స్.. అపరకుబేరుడు. ప్రస్తుతం మనం చూస్తున్న టెక్ ప్రపంచం సృష్టికర్తల్లో ఒకరు. వ్యాపారవేత్తగా ఉన్నత శిఖరాలను చేరుకున్న బిల్ గేట్స్.. ఎన్నో అంకుర సంస్థలకు అండగా నిలుస్తున్నారు. కొత్త తరం వ్యాపారవేత్తలు ప్రోత్సహిస్తున్నారు. అయితే, బిల్‌గేట్స్ తన కన్నకూతురి స్టార్టప్ సంస్థకు నిధులు సమకూర్చలేదంటే మాత్రం ఆశ్చర్యం కలగకమానదు. అసలేం జరిగిందో చెబుతూ ఆయన తాజాగా పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. తన కూతురి స్టార్టప్ సంస్థలో పెట్టుబడి పెట్టాల్సిన అవసరం లేకపోవడంతో తాను ఎంతో రిలాక్సయ్యానని కూడా ఆయన కామెంట్ చేశారు. తన కూతురు ఫీబీ ఓ స్టార్టప్ సంస్థను ప్రారంభించిందని తెలిసి తాను ఒకింత తత్తరపాటుకు లోనైనట్లు బిల్ గేట్స్ తెలిపారు. ఆమె తన రూమ్‌మేట్‌తో కలిసి ఈ-కామర్స్ రంగంలో ఏఐ సంస్థను ప్రారంభించినట్లు వివరించారు. "నన్ను ఫీబీ తన సంస్థలో పెట్టుబడి కోసం డబ్బులు అడుగుతుందని అనుకుని కాస్తంత కంగారు పడ్డా. ఆమె అడిగి ఉంటే నేను పెట్టుబడి పెట్టి ఉండేవాడినే. కానీ ఆ తరువాత పరిస్థితులు మరోరకంగా మారి ఉండేవి. పెట్టుబడి పెట్టిన తరువాత ఫీబీ సంస్థపై గట్టి పర్యవేక్షణ చేసుండేవాడిని. ఆమెకు అంత స్వేచ్ఛనిచ్చి ఉండేవాడిని కాదు. ఆమె నా కూతురు కాబట్టి అతి సున్నితంగా వ్యవహరించి ఉండేవాడినేమో. ఆ తరువాత నేను చేస్తోంది కరెక్టేనా అని చింతించి ఉండేవాణ్ణి.. అదృష్టవశాత్తూ ఇదంతా జరగలేదు" అని గేట్స్ చెప్పుకొచ్చారు.స్టార్టప్ సంస్థ కోసం సొంతంగా నిధులు సమకూర్చుకోవాలని తన తల్లి మెలిందా గేట్స్ ప్రోత్సహించిందని ఫీబీ తెలిపింది. పడుతూ లేస్తూ జీవిత పాఠాలు నేర్చుకునేందుకు తనకు ఇదో అవకాశమని తల్లి భావించిందని వివరించారు.ఫీబీ తన స్టార్టప్ సంస్థ ద్వారా ఫియా అనే ఏఐ ఆధారిత బ్రౌజర్ ఎక్స్‌టెన్షన్‌ను డిజైన్ చేశారు. దీంతో యూజర్లు దాదాపు 40 వేల రిటైలర్లలో ఉన్న ఫ్యాషన్ డీల్స్‌ను ఒక్క క్లిక్‌తో తెలుసుకోవచ్చు. నచ్చిన ప్రొడక్ట్ కనిపించినప్పుడు యూజర్లు ఫియా చూపించే షుడ్ ఐ బై దిస్ అనే బటన్‌పై క్లిక్ చేయాల్సి ఉంటుంది. దీంతో, ఆ ఉత్పత్తికి సంబంధించిన ధర ఎక్కువగా ఉందా తక్కువగా ఉందా? ప్రత్యామ్నాయాలు ఏమిటీ అనే అంశాలను యూజర్ల ముందుంచుతుంది. అఫిలియేట్ లింక్స్ ద్వారా ఫియా ఆదాయం సమకూర్చుకునేందుకు ఫీబీ ప్రయత్నిస్తున్నారు.

# బిజినెస్






భారత స్టాక్ మార్కెట్లు ఇవాళ ఫుల్ జోష్ ప్రదర్శించాయి. ఈ ఉదయం మార్కెట్ గ్యాప్ అప్ అయి, వారంభాన్ని భారీ లాభాలతో స్టార్ట్ చేస్తే, రోజంతా దాదాపు అదే ఊపుని కొనసాగించాయి భారత మార్కెట్లు, దలాల్ స్ట్రీట్‌లో బుల్ ర్యాలీ తిరిగి కనిపించింది. బెంచ్‌మార్క్ సూచీలు గత రెండు సెషన్ల నష్టాలను భర్తీ చేశాయి. ఐటీ మినహా రిలయన్స్ ఇండస్ట్రీస్ సహా అన్ని రంగాల హెవీవెయిట్ స్టాక్‌లలో భారీగా కొనుగోళ్లు జరగడంతో నిఫ్టీ 24,300 పైన తిరిగి చేరుకుంది.ఇవాళ భారత దేశీయ సూచీలు వారాన్ని(సోమవారం) సానుకూలంగా ప్రారంభించాయి. మంచి గ్యాప్ అప్ తో మార్కెట్లు మొదలయ్యాయి. అదే ఊపుని తర్వాత కూడా కొనసాగించాయి. ఒక దశలో నిఫ్టీ ఇంట్రాడేలో 24,350ని దాటింది. మార్కెట్లు ముగిసే సమయానికి, సెన్సెక్స్ 1,005.84 పాయింట్లు లేదా 1.27 శాతం పెరిగి 80,218.37 వద్ద ఉంది. నిఫ్టీ 289.15 పాయింట్లు లేదా 1.20 శాతం పెరిగి 24,328.50 వద్ద ఉంది. బీఎస్ఇ మిడ్‌క్యాప్ ఇండెక్స్ 1.3 శాతం పెరగగా, స్మాల్‌క్యాప్ ఇండెక్స్ 0.4 శాతం పెరిగింది.రిలయన్స్ ఇండస్ట్రీస్, ఎస్‌బిఐ లైఫ్, భారత్ ఎలక్ట్రానిక్స్, సన్ ఫార్మా, జెఎస్‌డబ్ల్యు స్టీల్ నిఫ్టీలో అత్యధికంగా లాభపడ్డాయి. శ్రీరామ్ ఫైనాన్స్, హెచ్‌సిఎల్ టెక్నాలజీస్, ఎటర్నల్, అల్ట్రాటెక్ సిమెంట్, హెచ్‌డియఎఫ్ నష్టపోయాయి. భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతల మధ్య(ఇండియా – పాక్ వార్) రక్షణ సంబంధిత షేర్లను మదుపర్లు గణనీయంగా కొనుగోలు చేశారు. దీంతో మార్కెట్లో ఫుల్ జోష్ కనిపించింది. హెచ్‌ఎఎల్, బిఇఎల్ వరుసగా 5 శాతం, 3 శాతం పెరిగాయి. మెటల్, రియాల్టీ, చమురు %ఆ% గ్యాస్, ఫార్మా, పిఎస్‌యు బ్యాంక్ 1-3 శాతం పెరిగాయి.భారీ లాభాలతో దూసుకెళ్తున్నాయి. ఓ వైపు టారిఫ్‌లకు సంబంధించిన అనిశ్చితి, మరోవైపు భారత్, పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తత, క్యూ4 ఫలితాల పరిస్థితులు ఉన్నా కూడా మార్కెట్ పైపైకి వెళ్తుండటం విశేషం. ఈ క్రమంలో ఉదయం 10 గంటలకు, %దీఙు% సెన్సెక్స్ 786.85 పాయింట్లు పెరిగి 79,914.38 స్థాయిలో ఉండగా, నిఫ్టీ మాత్రం 192.25 పాయింట్లు ఎగబాకి 24,231.60 స్థాయిలో ఉంది. మరోవైపు బ్యాంక్ నిఫ్టీ 617 పాయింట్లు లాభపడగా, నిఫ్టీ మిడ్ క్యాప్ 100 సూచీ 422 పాయింట్లు పుంజుకుంది. దీంతో మదుపర్లు కొన్ని నిమిషాల వ్యవధిలోనే లక్షల కోట్ల రూపాయలను దక్కించుకున్నారు.ఈ క్రమంలో ప్రస్తుతం రిలయన్స్, భారత్ ఎలక్ట్రిక్, సన్ ఫార్మా, డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్స్, జేఎస్‌డబ్ల్యు స్టీల్ వంటి కంపెనీల స్టాక్స్ టాప్ 5 లాభాల్లో ఉండగా, శ్రీరామ్ ఫైనాన్స్,టెక్, ఎటర్నల్, బజాజ్ ఫైనాన్స్, టెక్ మహీంద్రా సంస్థల స్టాక్స్ టాప్ 5 నష్టాల్లో ఉన్నాయి. ఈ రికార్డు పెరుగుదల అనేక ఆర్థిక సూచికలు, షేర్ బజార్లలో ప్రగతిని సూచిస్తూ, ప్రముఖ రంగాలలో వృద్ధిని చూపిస్తోంది. నికర లాభాలు, పలు కీలక రంగాలలో పాజిటివ్ పనితీరుతో, మ్యూచువల్ ఫండ్స్, ఇన్వెస్టర్ల మధ్య నమ్మకం కూడా పెరిగింది.

# ఆరోగ్యం- మహాభాగ్యం

## అతిగా వాకింగ్ చేస్తున్నారా?

### చిక్కుల్లో పడ్డట్టే..



పూర్తి ఆరోగ్యం కోసం వాకింగ్ ఒక్కటే సరిపోదని చెబుతున్నారు. అతిగా వాకింగ్ చేస్తే అనారోగ్యాల బారిన పడాల్సి వస్తుందని కూడా హెచ్చరిస్తున్నారు. మరి వాకింగ్ విషయంలో నిపుణులు చెబుతున్న సూచనలు ఏంటో ఈ కథనంలో తెలుసుకుందాం. వాకింగ్ ప్రయోజనాల గురించి అందరికీ తెలిసిందే. అయితే, పూర్తి ఆరోగ్య ప్రయోజనాలు కలిగేందుకు వాకింగ్ ఒక్కటే సరిపోదని నిపుణులు చెబుతున్నారు. ఈ విషయం తెలియక అతిగా వాకింగ్ చేసే వారు చివరకు చిక్కుల్లో పడతారని కూడా హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా వయసు మళ్లిన వారు ఈ విషయంలో అప్రమత్తంగా ఉండాలట.2023లో బ్రిటీష్ జర్నల్ ఆఫ్ స్పోర్ట్స్‌లో ప్రచురితమైన ఓ అధ్యయనం ప్రకారం రోజూ 11 నిమిషాల బ్రిస్క్ వాకింగ్ చేసే వారికి గుండె జబ్బులు, స్ట్రోక్, క్యాన్సర్ ముప్పు గణనీయంగా తగ్గుతుంది. ఈ అయితే, వాకింగ్‌తో పాటు కండరాల బలం, ఫ్లెక్సిబులిటీ పెంచేందుకు ఇతర రకాల కసరత్తులు కూడా చేయాల్సి ఉంటుంది. వాకింగ్ ఎంత మంచిదైనా దానికి కొన్ని పరిమితులు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. యువత, కొత్తగా కసరత్తులు మొదలెట్టేవారికి వాకింగ్‌తో కచ్చితంగా మెరుగైన ఫలితాలు వస్తాయి. రక్తప్రసరణ పెరిగి శారీరక, మానసిక ఆరోగ్యాలు ఇనుమడిస్తాయి. వాకింగ్‌తో ఊపిరితిత్తుల ఆరోగ్యం కూడా పెరుగుతుంది. అయితే, వయసు పెరిగే కొద్దీ కండరాల పుష్టి తగ్గుతుంది. ఎముకలు కూడా బోలుగా మారతాయి. వీటిని అడ్డుకునేందుకు స్ట్రెస్ ట్రెయినింగ్ ముఖ్యం. కానీ వాకింగ్‌తో ఈ రకమైన ప్రయోజనాలు అంతగా లభించవు. కాబట్టి, ఇతర రకాల కసరత్తులు కూడా చేయాల్సిందేనని చెబుతారు. చాలా మందికి ఈ విషయాలపై అవగాహన లేక ఎంతగా నడిస్తే అన్ని ప్రయోజనాలు కలుగుతాయని అనుకుంటూ ఉంటారు. కొందరు సరైన బూట్లు ధరించకుండానే వాకింగ్ చేస్తుంటారు. ఈ తీరు వృద్ధుల్లో మరిన్ని సమస్యలకు దారి తీస్తుందని నిపుణులు చెబుతున్నారు. మోకాళ్లు, తుంటెపై అనవసర ఒత్తిడి పెరుగుతుందని హెచ్చరిస్తున్నారు. వెన్నెముక దిగువ భాగంలో నొప్పి మొదలవుతుందని అంటున్నారు.కాబట్టి, ఇబ్బంది మొదలవుతున్నట్లు అనుమానం రాగానే వాకింగ్ నుంచి విరామం తీసుకోవాలి. పూర్తిగా కోలుకున్నాకే మళ్లీ నడక ప్రారంభించాలి. అవసరమైతే వైద్యులను కూడా సంప్రదించాలి. మంచి షూస్ లేకుండా అస్సలు వాకింగ్ చేయకూడదు.40 ఏళ్లు దాటిన వారు వాకింగ్‌తో పాటు స్క్వాట్స్, లంజెస్, ప్లాంక్స్, బ్యాండ్స్‌తో చేసే ఎక్సర్‌సైజులు చేస్తే శరీరానికి తగినంత రెస్టిస్టెన్స్ ట్రెయినింగ్ లభించి కండరాలు, ఎముకలు బలోపేతం అవుతాయి.?.

## బ్రౌన్ రైస్ లేదా వైట్ రైస్.. ఆరోగ్యానికి ఏది మంచిదో తెలుసా..



బ్రౌన్ రైస్, వైట్ రైస్ రెండూ కూడా ఆరోగ్యానికి మంచివే. కానీ, ఈ రెండింటిలో ఆరోగ్యానికి ఏది ఎక్కువ మేలు చేస్తుంది? బ్రౌన్ రైస్ లేదా వైట్ రైస్ ఏ బియ్యంలో ఎక్కువ పోషకాలు ఉన్నాయో ఇప్పుడు తెలుసుకుందాం..

ఆహారంలో బియ్యం ఒక ముఖ్యమైన భాగం. బియ్యంలో పలు రకాలు ఉంటాయి అని అందరికి తెలిసిందే. అందులో వైట్ రైస్, బ్రౌన్ రైస్ కూడా ఉంటాయి. ఈ రెండూ కూడా ఆరోగ్యానికి మంచివే. కానీ, ఈ రెండింటిలో ఆరోగ్యానికి ఏది ఎక్కువ మేలు చేస్తుంది? బ్రౌన్ రైస్ లేదా వైట్ రైస్ ఏ బియ్యంలో ఎక్కువ పోషకాలు ఉన్నాయో ఇప్పుడు తెలుసుకుందాం..

బ్రౌన్ రైస్ – వైట్ రైస్ మధ్య తేడా.. బ్రౌన్ రైస్ ఒక తృణధాన్యం. ఇది మూడు భాగాలుగా ఉంటుంది. బయటి పొర అయిన ఊకలో ఫైబర్, విటమిన్లు, ఖనిజాలు ఉంటాయి. మధ్య భాగంలో కార్బోహైడ్రేట్లు ఉంటాయి. విటమిన్లు, ఆరోగ్యకరమైన కొవ్వులు, ఖనిజాలు లోపలి భాగంలో కనిపిస్తాయి. అయితే, తెల్ల బియ్యంలో స్టార్చ్ మాత్రమే మిగిలి ఉంటుంది. తెల్ల బియ్యం త్వరగా ఉడుకుతుంది కానీ బ్రౌన్ రైస్ కంటే తక్కువ పోషకాలను కలిగి ఉంటుంది.

పోషకాలు.. తెల్ల బియ్యం కంటే బ్రౌన్ రైస్‌లో ఎక్కువ ఫైబర్, విటమిన్లు ఉంటాయి. బ్రౌన్ రైస్‌లో ఉండే ఫైబర్ జీర్ణవ్యవస్థను బలోపేతం చేయడంలో సహాయపడుతుంది. బ్రౌన్ రైస్‌లో మెగ్నీషియం లభిస్తుంది, ఇది కండరాలను బలోపేతం చేయడానికి సహాయపడుతుంది. బ్రౌన్ రైస్ కంటే వైట్ రైస్‌లో తక్కువ పోషకాలు ఉంటాయి.

## పండ్లను కలిపి తింటున్నారా.. మీరు హెల్త్ డేంజర్ జోన్ లో ఉన్నట్టే..

ఈ మధ్య మిక్స్‌డ్ ఫ్రూట్ ట్రెండ్ పెరిగిపోతోంది. ఒకే రకమైన పండు తినే కంటే వేర్వేరు పండ్లను ఒకేసారి కలిపి తింటే ఆరోగ్యానికి మంచిది కదా అనుకుంటున్నారు. కానీ, ఈ అభిప్రాయం తప్పు. నిజానికి వేరువేరుగా, ఆరోగ్యకరంగా ఉండే పండ్లను వేరే రకాలతో కలిపి తీసుకుంటే జీర్ణక్రియ దెబ్బతిని అల్సర్లు, గ్యాస్ ఇతర అనేక సమస్యలు తలెత్తే ప్రమాదముంది. పండ్లలో ఉండే ఖనిజాలు, విటమిన్లు శరీరానికి సక్రమంగా అంది ఆరోగ్యంగా ఉండాలంటే ఏఏ పండ్లను వేటితో కలిపి తినకూడదో తెలుసుకోండి.

ఆరోగ్యంగా ఉండడానికి పండ్లు తినడం చాలా ముఖ్యం. ఇవి శరీరానికి అవసరమయ్యే అన్ని రకాల పోషకాలను అందించి ఆరోగ్యాన్ని సంరక్షిస్తాయి. కొన్ని పండ్లలో అధిక మొత్తంలో ఫైబర్ ఉంటుంది. ఇది ఆరోగ్యకరమైన జీవక్రియను నిర్వహించడానికి సహాయపడతాయి. కొన్నింటిలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. ఇవి రోగనిరోధకశక్తిని పెంచుతాయి. కానీ, చాలామంది అవగాహన లేక మిక్స్‌డ్ ఫ్రూట్స్ పేరుతో రకరకాల పండ్లను ఒకేసారి తినేస్తున్నారు. దీని వల్ల ఎన్ని అనర్థాలు కలుగుతాయో తెలిస్తే ఆశ్చర్యపోతారు.

1) పుచ్చకాయ.. పుచ్చకాయను ఎప్పుడూ వేరే పండ్లతో కలిపి తినకూడదు. ఎందుకంటే ఈ పండ్లు ఇతర పండ్ల కంటే వేగంగా జీర్ణమవుతాయి. వీటిలో నీటి శాతం ఎక్కువగా ఉంటుంది. కాబట్టి ఇతర పండ్లతో కలిపినప్పుడు అవి సరిగా జీర్ణం కావు. కడుపులో అసౌకర్యం ఏర్పడి ఉబ్బరం, అజీర్ణ సమస్యలు రావచ్చు. పుచ్చకాయతో చెర్రీస్, మామిడి పండ్లను కూడా ఏ ఇతర పండ్లతో మిక్స్ చేసి తీసుకోకూడదు.

2) తీపి పండ్లతో సిట్రస్ పండ్లు.. ద్రాక్ష, స్ట్రాబెర్రీ, ఆపిల్, దానిమ్మ, పీచెస్ వంటి పండ్లలో సి విటమిన్ అధికంగా ఉంటుంది. అందుకే సిట్రస్ పండ్లు అంటారు. వీటి తర్వాత అరటిపండ్లు, ఎండుద్రాక్షల్లోనే అధికంగా సి విటమిన్ ఉంటుంది. అయితే తియ్యగా ఉండే పండ్లతో పుల్లటి పండ్లను ఎప్పుడూ తినకూడదు. ఇది అతి చెత్త పండ్ల కలయిక. దీనివల్ల జీర్ణ సమస్యలు, అసిడోసిస్, తలనొప్పి వస్తాయి.

3) బొప్పాయి, నిమ్మకాయ/బొప్పాయి, నిమ్మకాయ కాంబినేషన్ అత్యంత చెత్త పండ్ల కలయికలలో ఒకటి. ఈ రెండు ఆహారాలను కలిపి తీసుకుంటే రక్తహీనత లేదా హిమోగ్లోబిన్ అసమతుల్యత ఏర్పడుతుంది. అందువల్ల, ఈ రెండు పండ్లను వీలైనంత వరకు కలిపి




తినడం మానుకోండి.

4) పండ్లు, కూరగాయలు.. పండ్లు, కూరగాయలు పూర్తిగా ఒకదానికొకటి భిన్నమైన ఆహారాలు. పండ్లలో అధిక మొత్తంలో చక్కెర ఉంటుంది. ఇది కూరగాయల జీర్ణ ప్రక్రియకు ఆటంకం కలిగిస్తుంది. అందువల్ల, నారింజ పండ్లను క్యారెట్లతో కలపకూడదు. అది కడుపు నొప్పికి కారణమవుతుంది.

## బతుకమ్మ ఘాట్లలో సౌకర్యాలు కల్పించండి

- బస్తి, గ్రామ కూడళ్ళల్లో విద్యుత్, పారిశుద్ధ్యం మెరుగుపర్చాలి
- అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే కూనంనేని



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/27 సెప్టెంబర్/ అక్షరం న్యూస్: బతుకమ్మ పండుగ సందర్బంగా చెరువులు, నదులు, కాల్వలకు సంబందించిన బతుకమ్మ ఘాట్లలో మహిళలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సకల సౌకర్యాలు కల్పించాలని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు శనివారం అధికారులను ఆదేశించారు. మున్సిపల్ కార్పొరేషన్, గ్రామపంచాయతి, పోలిసు, నీటిపారుదల, విద్యుత్ తదితర శాఖల అధికారులతో అయన ఫోన్లో తగుసూచనలు, సలహాహాలు అందించారు. ఘాట్లలో ప్రమాదాలు చోటుచేసుకోకుండా అత్యవసర నిర్మాణాలు చేపట్టాలని, విద్యుత్ సౌకర్యం కల్పించాలని, పారిశుద్ధ్యాన్ని మెరుగుపర్చాలని ఆదేశించారు. పోలిసు శాఖ పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని. బతుకమ్మ పండుగను మహిళలు సంతోషంగా జరుపుకునేలా అధికారులు సమన్వయంతో పనిచేసి తగిన ఏర్పాటు చేయాలని సూచించారు. బతుకమ్మ ఆటలు ఆడే గ్రామ, బస్తి సెంటర్లలో, దుర్గామాత మంటపాలు, పరిసర ప్రాంతాల్లో విద్యుత్, పారిశుద్ధ్యం పనులు ముమ్మరంగా చేపట్టాలన్నారు. మహిళల నుంచి ఎలాంటి ఫిర్యాదులొచ్చినా చర్యలకు సిఫారసు చేస్తానని హెచ్చరించారు. జిల్లాకేంద్రంలోని ముర్రేడు వాగు ప్రధాన బతుకమ్మ ఘాట్ అభివృద్ధికి రూ.50లక్షలు మంజూరు చేయించి శంకుస్థాపన చేయడం జరిగిందని, త్వరలో పనులు పూర్తవుతాయని కూనంనేని తెలిపారు. నియోజకవర్గ ప్రజలకు అయన బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

## మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో బతుకమ్మ సంబురాలు

- ఆడిపాడిన మహిళలు
- అలరించిన చిన్నారుల కోలాట నృత్యాలు
- బతుకమ్మ సంబురాల సాక్షిగా మహిళలు అభివృద్ధి పథంలో సాగాలి



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/27 సెప్టెంబర్/ అక్షరం న్యూస్:
భారత జాతీయ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో శనివారం స్థానిక సిపిఐ కార్యాలయం శేషగిరి భవన్ ఆవరణలో బతుకమ్మ సంబురాలు ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా, జీవనాడిగా ప్రతీ ఏటా జరుపుకునే బతుకమ్మను వైభవంగా నిర్వహించారు. ఈసందర్భంగా మహిళలు పెద్ద ఎత్తున పూలను పేర్చి బతుకమ్మను తయారు చేసి అరుణ పతాకం ఎగురుతుండగా నృత్యాలు చేశారు. చిన్నారులు చేసిన కోలాట నృత్యాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యాతిధిగా సిపిఐ జిల్లా కార్యదర్శి, జాతీయ సమితి సభ్యులు ఎస్కే సాబీర్ పాషా, మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి మున్నా లక్ష్మీ కుమారి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు బతుకమ్మ వేడుక అద్దం పడుతుందని, మహిళలంతా ఒక వేదిక వద్దకు చేరుకుని పండుగ వాతావరణంలో ఐఖ్యతను చాటడం అభినందనీయం అన్నారు. ప్రకృతితో ముడిపడి ఉన్న ఈ వేడుక వాతావరణంలో ఆరోగ్య కరమైన పలు మార్పులను తీసుకొస్తుందని తెలిపారు. బతుకమ్మ సంబురాల సాక్షిగా మహిళలంతా ఆర్థికాభివృద్ధి సాధించాలని, సమాజంలో మహిళలు ఎదుర్కొంటున్న అన్యాయాలు అక్రమాలపై భారతజాతీయ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఉద్యమాలు నిర్వహించి తోటి మహిళలకు అండగా నిలవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు కంచర్ల జమలయ్య, జి వీరస్వామి, వాసిరెడ్డి మురళి, కందుల భాస్కర్, జిల్లా సమితి సభ్యులు వంగ వెంకట్, రత్నకుమారి, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## అన్నం పరబ్రహ్మ స్వరూపం



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/27 సెప్టెంబరు / అక్షరం న్యూస్ :
కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలోని 11 , 12 వార్డులలో దసరా పండుగ శరన్నవరాత్రుల వేడుకల సందర్భంగా మండప కమిటీ ఆహ్వానం మేరకు టిపిసిసి జనరల్ సెక్రెటరీ నాగ సీతారాములు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మ దయతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో కుటుంబ సమేతంగా ఆరోగ్యంగా , అష్టైశ్వర్యాలు పాడిపంటలతో కళకళలాడాలని ఆయన ఆకాంక్షించారు. మండవ కమిటీ వారు ఏర్పాటు చేసిన అన్న సంతర్పణ కార్యక్రమంలో పాల్గొని స్వయంగా భక్తులకు అన్నం వడ్డించారు . అనంతరం మండప కమిటీ సభ్యులు నాగ సీతారాములకు శాలువా కప్పి ఘన సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ మండప కమిటీ సభ్యులు , భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు .

# ఇందిరమ్మ ఇళ్ళతో పేదల కళ్ళలో ఆనందం





ఇందిరమ్మ ఇంటి నిర్మాణ శంకుస్థాపన చేసిన టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / సుజాతనగర్ /27 సెప్టెంబర్/ అక్షరం న్యూస్ : అర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లు అందిస్తామని టీపీసీసీ జనరల్ సెక్రెటరీ నాగా సీతారాములు తెలిపారు. సింగభూపాలెం గ్రామంలో ఇందిరమ్మ ఇంటి లబ్దిదారులు మంచినీళ్ల జెన్ని ఇంటి నిర్మాణానికి శంకుస్థాపన చేసి మాట్లాడారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు అందరికీ అభివృద్ధి ఫలాలు అందుతాయి అన్నారు. కావాలనే కొందరు ఇందిరమ్మ ఇళ్ల విషయంలో రాద్ధాంతాలు చేస్తున్నారని అలాంటి వారు తమ పద్దతి మార్చుకోవాలన్నారు. పదేళ్లలో రాష్ట్రాన్ని దోచుకొని నాశనం చేసిన బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ హయంలో సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరావు ఆధ్వర్యంలో జరుగుతున్న కొత్తగూడెం నియోజకవర్గం అభివృద్ధిని చూడాలన్నారు. ఎంపి రామసహాయం, ఎంపి రేణుక చౌదరి కూడ నియోజకవర్గ అభివృద్ధి కోసం అనేక నిధులు మంజూరు చేయించిన విషయాన్ని పునరుద్ఘాటించారు. గత పది ఏళ్లలో అర్హులకు రేషన్ కార్డు అందించిన ఘనత కాంగ్రెస్ కే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ జిల్లా సెక్రటరీ బొబ్బాల వెంకట్ యాదవ్, సింగభూపాలం నాయకులు బైరు సాంబయ్య, పొదిల శ్రీను, చెవుల శ్రీను, కిన్నెర వెంకన్న, బూర్గు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ కార్యాలయంలో అంబరాన్ని అంటిన బతుకమ్మ సంబరాలు






భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /27 సెప్టెంబర్/ అక్షరం న్యూస్ దసరా ఉత్సవాల్లో భాగంగా బతుకమ్మ వేడుకలు జిల్లా వ్యాప్తంగా వైభవంగా కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో ఏడవ రోజు వేపకాయల బతుకమ్మను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ, మహిళా శిశు సంక్షేమ శాఖ, మున్సిపాలిటీలు మరియు టీజీవోస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలకు మహిళలు, ఉద్యోగులు, ప్రజా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ముఖ్య అతిథిగా పాల్గొని మహిళా అధికారులు, ఉద్యోగులతో కలిసి బతుకమ్మలకు పూజ నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ ఆయన బతుకమ్మ పండుగ అనేది తెలంగాణ సాంస్కృతిక వైభవానికి ప్రతీక అని, వివిధ రకాల పూలతో సాంప్రదాయబద్ధంగా, సందేశాత్మకంగా బతుకమ్మలను తయారుచేసిన మహిళా ఉద్యోగులు అభినందనీయులని ప్రశంసించారు. అలాగే ఇటీవల కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ ప్రకటించిన 'జల్ సంచయ్ జన భాగీదారీ' కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా 25 లక్షల రూపాయల నగదు బహుమానం అందుకోవడంపై కలెక్టర్ సంతోషం వ్యక్తం చేశారు. ఈ విజయానికి కారణమైన మహిళా సంఘాలు, సమాఖ్యలు, అన్ని శాఖల అధికారులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. మహిళా సమాఖ్యల ప్రోత్సాహంతో పెద్దఎత్తున చేపట్టిన ఇంకుడు గుంటల నిర్మాణం వంటి చర్యల వల్లే ఈ గుర్తింపు లభించిందని పేర్కొన్నారు .కలెక్టర్ మాట్లాడుతూ, వచ్చిన నగదు పురస్కారాన్ని ప్రతి శాఖ వారీగా వారి అవసరాలకు అనుగుణంగా, అభివృద్ధికి వినియోగించనున్నట్లు వెల్లడించారు. సమిష్టి కృషి ద్వారా సాధించిన ఈ విజయం జిల్లాకు గర్వకారణమని, భవిష్యత్తులో కూడా ఇలాగే అన్ని శాఖలు కలిసికట్టుగా పనిచేస్తే మరిన్ని జాతీయ స్థాయి పురస్కారాలు సాధించగలమని ఆయన నమ్మకం వ్యక్తం చేశారు. వేడుకల్లో సాంస్కృతిక కార్యక్రమాలు, జానపద గీతాలు, మహిళల సాంప్రదాయ నృత్యాలు అందరినీ ఆకట్టుకోగా, బతుకమ్మ పాటలతో కలెక్టర్ కార్యాలయం మార్మోగింది. ఈ వేడుకల్లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి స్వర్ణలత లేనినా, బీసీ సంక్షేమ శాఖ అధికారి విజయలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ సుజాత, డిసిఒ రుక్మిణి, టీజీవోస్ జిల్లా అధ్యక్షులు వెంకట పుల్లయ్య, టేకులపల్లి జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సులోచన రాణి, మహిళా సంఘాల సభ్యులు, మహిళా ఉద్యోగులు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## బీసీ రిజర్వేషన్లు జీవో చారిత్రక నిర్ణయం

**కాంగ్రెస్ యువ నాయకులు మద్దుల ప్రశాంత్ పటేల్**



కరీంనగర్/వీణవంక/సెప్టెంబర్ 27/అక్షరం న్యూస్: స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం జీవో నెంబర్ 9 జారీ చేయడం చారిత్రిక నిర్ణయమని దేశ చరిత్రలో చిరస్థాయిలో నిలిచిందని కాంగ్రెస్ యూత్ నాయకులు మద్దుల ప్రశాంత్ పటేల్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూబీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్న ఈ సాహసోపేత నిర్ణయం బీసీల పక్షపాతం స్పష్టంగా చూపుతుందన్నారు. దేశంలో ఎక్కడా చేపట్టని విధంగా సమగ్ర కుల సర్వే నిర్వహించి, అసెంబ్లీలో 42 శాతం రిజర్వేషన్ల బిల్లు ప్రవేశపెట్టి, తాజాగా జీవో జారీ చేయడం ద్వారా బీసీలకు కాంగ్రెస్ ప్రభుత్వం నిజమైన రాజ్యాధికారాన్ని కల్పిస్తోందని తెలిపారు. ఈ నిర్ణయం వెనుక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కృషి ఎంతోగానో ఉందని, యూత్ కాంగ్రెస్ వీణవంక మండల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా, గ్రామాలు అభివృద్ధి చెందుతేనే,ఈ దేశం అభివృద్ధి చెందుతుంది అన్నది ఎంత నిజమో. యువతే రేపటి దేశ భవిష్యత్తుకు పునాది రాయి లాంటి వాళ్ళు అనేది అంతే నిజం. కాబట్టి, ఈ స్థానిక సంస్థల ఎన్నికల్లో యువతరానికి అవకాశాలు ఇవ్వాలని కోరారు. ప్రతి బీసీ బిడ్డ, యువత కాంగ్రెస్ పార్టీకి అండగా నిలిచి, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులు గెలవడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# సర్పంచ్,ఎంపీటీసీ రిజర్వేషన్లు ఖరారు

**వార్డుల వారిగా రిజర్వేషన్లను ప్రకటించిన మండల పరిషత్ అధికారులు**



కరీంనగర్/ చిగురుమామిడి/అక్షరం న్యూస్

చిగురుమామిడి స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో చిగురుమామిడి ఎంపీపీ, జెడ్పీటిసి,మండలంలోని 17గ్రామాల సర్పంచ్,వార్డు సభ్యుల రిజర్వేషన్లు ప్రభుత్వం శనివారం విడుదల చేసింది.చిగురుమామిడి మండల పరిధిలోని 17గ్రామ పంచాయతీల వార్డుల రిజర్వేషన్లను మండల కేంద్రంలోని రైతు వేదికలో వివిధ పార్టీల మండల అధ్యక్షుల సమక్షంలో మండల పరిషత్ అధికారులు రిజర్వేషన్ల పై డ్రా తీసి అందరి సమక్షంలో వెల్లడించారు.ఈ రిజర్వేషన్ల ప్రకటనతో గ్రామాల్లో నిలబడే అభ్యర్థులు కొందరికి అనుకూలంగా రాగా,మరికొందరికి నిరాశను చేకూర్చింది.ఎంపీపీ స్థానాన్ని రిజర్వేషన్ లో బీసీలకు దక్కగా,జడ్పీటిసి స్థానంలో మహిళలకు అవకాశం వచ్చింది. చిగురుమామిడి మండలంలో మొత్తం 17గ్రామాల్లో నాలుగు ఎస్సీ రిజర్వేషన్లు,ఏడు బీసీ రిజర్వేషన్లు, ఆరు నాన్ రిజర్వ్‌డ్‌గా నిర్ణయించారు. వీటిలో పలు గ్రామాల్లో మహిళలకు అవకాశం దక్కింది.ఎస్సీ రిజర్వేషన్ గ్రామాలు ఉల్లంపల్లి (ఎస్సి జనరల్), బొమ్మనపల్లి (ఎస్సి మహిళ),ముదిమాణిక్యం (ఎస్సిజనరల్), ముల్కనూర్ (ఎస్సి మహిళ).బీసీ రిజర్వేషన్ గ్రామాలు రేకొండ (బిసి జనరల్), సీతారాంపూర్ (బిసి మహిళ), చిగురుమామిడి (బిసి మహిళ), ఇందుర్తి (బిసి జనరల్), లంబాడి పల్లె (బిసి జనరల్), నవాబుపేట (బిసి మహిళ), పీచుపల్లి (బిసి జనరల్).నాన్ రిజర్వ్‌డ్ గ్రామాలు గాగిరెడ్డిపల్లె (మహిళ),గునుకుల పల్లె (జనరల్), కొండాపూర్ (జనరల్), ఓగులాపూర్ (మహిళ), రామంచ (జనరల్), సుందరగిరి (మహిళ)గా రిజర్వేషన్లను కేటాయించారు.12ఎంపిటిసి స్థానాల్లో ముదిమాణిక్యం(ఎస్సీ మహిళ), చిగురుమామిడి (ఎస్సీ జనరల్),ఇందుర్తి1 (బీసీ జనరల్), నవాబుపేట(బీసీ జనరల్), బొమ్మనపల్లి(బీసీ మహిళ),రేకొండ2 (బీసీ మహిళ), ఇందుర్తి2 (బిసి జనరల్), ముల్కనూర్ (జనరల్),రేకొండ1 (జనరల్),సుందరగిరి(మహిళ), సీతారాంపూర్ (మహిళ), కొండాపూర్(జనరల్) ప్రకటించారు.అయితే రిజర్వేషన్ల ప్రకటనతో గ్రామాల్లో రాజకీయ చర్చలు ఊపందుకున్నాయి. ఆశావహ అభ్యర్థులు తమ లెక్కలు వేసుకుంటూ ఎన్నికల సమరానికి సిద్ధమవుతున్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే పేదల ప్రభుత్వం

**కాంగ్రెస్ ప్రభుత్వంపై బీజేపీ నాయకుల తప్పుడు ప్రచారం.**

**ఖండించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేశిని కోటి**



కరీంనగర్/జమ్మికుంట/సెప్టెంబర్ 27/అక్షరం న్యూస్: కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే పేదల ప్రభుత్వం అని పేద ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలు తీసుకువచ్చిందని బిజెపి నాయకులు కావాలని తప్పుడు ప్రచారం చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేశిని కోటి అన్నారు. పట్టణంలో పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేసి దేశిని కోటి మాట్లాడుతూ బిజెపి పట్టణ అధ్యక్షులు కాంగ్రెస్ నాయకులను, ప్రభుత్వాన్ని బదనం చేయాలని ఉద్దేశంతో సోషల్ మీడియాను వేదికగా చేసుకొని తప్పుడు ప్రచారం చేస్తున్నారని అన్నారు. రామన్నపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ ప్రణవ్ చొరవ తో ప్రత్యేక నిధులు కేటాయించి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తుంటే కావాలని బిజెపి పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు సోషల్ మీడియాను వేదికగా చేసుకొని తప్పు ప్రజలను చేస్తున్నారని అన్నారు. కరీంనగర్ ఎంపీ కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ తో నిధులు కేటాయించి అభివృద్ధి చేసే దమ్ము లేదు కానీ ఇలాంటి తప్పుడు ఆరోపణలు చేయడం ఏంటని కోటి ప్రశ్నించారు. మీకు జమ్మికుంట పట్టణం, రామన్నపల్లి గ్రామం అభివృద్ధి చేయాలని ఆలోచన ఉంటే ముందుగా మీ కేంద్రం మంత్రితో నిధులు కేటాయించి అభివృద్ధి చేయాలని అన్నారు. ఇలాంటి తప్పుపుడు ఆరోపణలకు పాల్పడితే ప్రజలే బిజెపి పార్టీకి, బిజెపి నాయకు బుద్ధి చెప్తారని అన్నారు. జమ్మికుంట పట్టణం లోని అన్ని వార్డులలో ప్రజలకు అందుబాటులో సిసి రోడ్లు డ్రైనేజీలు కాంగ్రెస్ ప్రభుత్వం విడుదల చేసిన నిధులతో ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అభివృద్ధి పనులు చేపడుతుంటే కావాలని బిజెపి నాయకులు తప్పుడు ప్రచారం చేస్తున్నారని కోటి అన్నారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ సతీష్ రెడ్డి, మాజీ వార్డ్ కౌన్సిలర్స్ మేడిపల్లి రవీందర్, బోనగిరి ప్రశాంత్, రెడ్ల సుమంత్, ఎడ్ల మహేందర్, ఏం.రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బాలు ను అభినందించిన హైకోర్టు న్యాయమూర్తి




కామారెడ్డిజిల్లా/ఎల్లారెడ్డి/ సెప్టెంబర్ 27/ అక్షరంన్యూస్:కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ రె డ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు ను హైకోర్టు న్యాయమూర్తి నందికొండ నర సింహారావు అభినందించి సన్మానించారు 18 సంవత్సరాల నుండి ఆపదలో ఉన్న వారి కి రక్తాన్ని అందజేయడం తలసేమియా వ్యా ధితో బాధడుతున్న చిన్నారులకోసం రెండు సంవత్సరాలలో ఐదువేలయూనిట్ల రక్తాన్ని సేకరించి వ్యక్తిగతంగా 77 సార్లు రక్తదానం చేసినందుకుగాను ఆయనకు అభినందిం చారుఈ అవకాశాన్నికల్పించిన జిల్లా ప్రధా న న్యాయమూర్తి డాక్టర్ హెచ్ వి ఆర్ ఆర్ వరప్రసాద్ జిల్లా న్యాయ సేవాధికారిత సం స్థ కార్యదర్శి న్యాయమూర్తి నాగరాణి సూ పరింటెండెంట్ వంచ చంద్రసేన్ రెడ్డిలకు డా క్టర్ బాలుకృతజ్ఞతలుతెలిపారురానున్న రో జుల్లో మరిన్ని రక్తదాన శిబిరాలను నిర్వ హించి తలసేమియా వ్యాధితో బాధపడు తున్న చిన్నారుల ప్రాణాలకు కాపాడడానికి మరింతగాకామారెడ్డిరక్తదాతల సమూహం ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీలు కలిసి సంయుక్తంగా కృ షి చేస్తామని అన్నారుతలసేమియా వ్యాధి తో బాధపడుతున్న చిన్నారులకోసం రక్తదా నం చేస్తున్న రక్తదాతలకుసహకరిస్తున్న వా రందరికీ ఈ సందర్భంగాఆయన కృతజ్ఞత లు తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా కలె క్టర్ ఆశిష్ సాంగ్వాన్ జిల్లా ఉన్నతాధికారు లు పాల్గొన్నారు.

## పనిని వాయిదా వేయరాదు !

తిరుమల,సెప్టెంబర్27(అక్షరం న్యూస్ :

పనిని వాయిదా వేయడం సరికాదు. ఆజ్ కా కామ్ ఆజ్ కరో..కల్ కాక కామ్ ఆజ్ కరో అని పెద్దలు చెప్పారు. ఎప్పటి పని అప్పుడే చేయాలి. పని చేయడానికి కార్యాచరణ కూడ ఆముఖ్యమే. రేపటి పనిని నేడు, నేటి పనిని ఇప్పుడే చేయాలని కార్యదీక్ష కలవాళ్లు అనుకుంటారు. అలా చెయ్యడానికి పూనుకొంటారు. అప్పుడే పనులవేగం పెరుగుతుంది. తక్కువ సమయంలో ఎక్కువ పనులు చేయడానికి వీలవుతుంది. మన జీవితకాలంలో ఏమి సాధించామన్నదే జీవన సాఫల్య గణనలోకి వస్తుంది. అంతేతప్ప, ఎన్నాళ్లు జీవించామనేది లెక్కలోకి రాదు.సమయం విలువ తెలిసినవారు క్షణమైనా వ్యర్థం చెయ్యరు. ప్రతి క్షణాన్నీ ఎలా సద్వినియోగం చెయ్యాలో ముందుగానే ప్రణాళిక సిద్ధం చేసుకుంటారు. తాము ఎంచుకున్న రంగంలో మానసికంగా, భౌతికంగా నిమగ్నులై ఉంటారు. ఒక రచయిత, కవి, చిత్రకారుడు భౌతికంగా చేసే కృషి కన్నా ఎన్నో రెట్లు మానసికంగా చేసే భావనాత్మక కృషి ఉంటుంది. నిద్రలో మనసులో మథనం జరుగుతూనే ఉంటుంది. వాటిని చెదిరిపోకుండా పదిలపరచు కోగలిగితే అద్భుత సృజనలుగా ఆవిష్కృతమవుతాయి. బ్రహ్మ సృష్టికర్త అయితే కళాకారుడు, కవి సృజనకారులు. అయితే, దేనికైనా ప్రాతిపదిక పవిత్రంగా ఉండాలి. భావ ప్రసారంలో స్పష్టత ఉండాలి. అప్పుడే అది ఆశించిన ప్రయోజనాన్ని పొందుతుంది.

## బీసీ రిజర్వేషన్లు జీవో చారిత్రక మైలురాయి..

- యూత్ కాంగ్రెస్ జమ్మికుంట మండల అధ్యక్షులు బుడిగె శ్రీకాంత్



కరీంనగర్/జమ్మికుంట/సెప్టెంబర్ 27/అక్షరం న్యూస్:

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం జీవో నెంబర్ 9 జారీ చేయడం దేశ చరిత్రలోనే ఒక మైలురాయిగా నిలిచిందని యూత్ కాంగ్రెస్ జమ్మికుంట మండల అధ్యక్షులు బుడిగె శ్రీకాంత్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూబీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్న ఈ సాహసోపేత నిర్ణయం బీసీల పక్షపాతం స్పష్టంగా చూపుతుందన్నారు. దేశంలో ఎక్కడా చేపట్టని విధంగా సమగ్ర కుల సర్వే నిర్వహించి, అసెంబ్లీలో 42 శాతం రిజర్వేషన్ల బిల్లు ప్రవేశపెట్టి, తాజాగా జీవో జారీ చేయడం ద్వారా బీసీలకు కాంగ్రెస్ ప్రభుత్వం నిజమైన రాజ్యాధికారాన్ని కల్పిస్తోందని తెలిపారు. ఈ నిర్ణయం వెనుక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కృషి ఎంతోగానో ఉందని, యూత్ కాంగ్రెస్ జమ్మికుంట మండల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు.అదేవిధంగా, గ్రామాలు అభివృద్ధి చెందుతేనే,ఈ దేశం అభివృద్ధి చెందుతుంది అన్నది ఎంత నిజమో. యువతే రేపటి దేశ భవిష్యత్తుకు పునాది రాయి లాంటి వాళ్ళు అనేది అంతే నిజం. కాబట్టి, ఈ స్థానిక సంస్థల ఎన్నికల్లో యువతరానికి అవకాశాలు ఇవ్వాలని కోరారు. ప్రతి బీసీ బిడ్డ, యువత కాంగ్రెస్ పార్టీకి అండగా నిలిచి, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులు గెలవడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## కొండా లక్ష్మణ్ బాపూజీ 110 వ జయంతి వేడుకలు

- కొండ లక్ష్మణ్ బాపూజీ ఉద్యమస్ఫూర్తిని ఆదర్శంగా తీసుకోవాలి.
- చేనేత పద్మశాలి సంఘం అధ్యక్షులు ఉడుత రమేష్



కరీంనగర్/జమ్మికుంట/సెప్టెంబర్ 27/అక్షరం న్యూస్: జమ్మికుంట పట్టణంలోని గాంధీ చౌరస్తా లో కొండా లక్ష్మణ బాపూజీ 110వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మశాలి సంఘం అధ్యక్షులు ఉడుత రమేష్, నాయకులు అరుకల విరేశలింగం మాట్లాడుతూ కొండ లక్ష్మణ బాపూజీ ఉద్యమస్ఫూర్తిని ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. తెలంగాణ మలిదశ ఉద్యమంలో తెలంగాణ రాష్ట్రం కోసం ఉద్యమంలో పాల్గొని తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో ఎనలేని కృషిచేసిన మహనీయుడు లక్ష్మణ్ బాపూజీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పోపా అధ్యక్షులు బండి ప్రభాకర్, కోఆర్డినేటర్, గాజంగి వీరన్న, డాక్టర్ వీరస్వామి, భోగ శ్రీనివాస్, వి రవీందర్, గుట్ల మల్లికార్జున్, పద్మశాలి సంఘం నాయకులు పాల్గొన్నారు.

## బతుకమ్మ ఘాట్ పనులు త్వరితగతిన పూర్తి చేయండి..

**జమ్మికుంట మున్సిపాలిటీ కమిషనర్ మహమ్మద్ అయాజ్**



కరీంనగర్/జమ్మికుంట/సెప్టెంబర్ 27/ అక్షరం న్యూస్ :

తెలంగాణ రాష్ట్ర సాంప్రదాయానికి, సంస్కృతికి నిలువెత్తు దర్పణంగా నిలిచే బతుకమ్మ ఘాట్ పనులను వేగవంతం చేయాలని మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ అన్నారు. శనివారం బతుకమ్మ ఘాట్ లను మున్సిపల్ కమిషనర్ మహమ్మద అయాజ్ సందర్శించారు. ఈ సందర్భంగా కమిషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఖ్యాతిని నింపే బతుకమ్మ ఆటలు మహిళలు ఆనందోత్సాహాలతో నిర్వహించుకునేందుకు అన్ని విధాల ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. వార్డులలో, బతుకమ్మ ఘాట్ లు , కాలేజీ గ్రౌండ్ వద్ద టవర్ లైట్స్ , సిరిస్ బల్బ్స్ ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఆయన తో పాటు సింగిల్ విండో చైర్మన్ పొనగంటి సంపత్, మాజీ కౌన్సిలర్, పొనగంటి రాము, మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, ఏఈ వికాస్, ఇన్స్ పెక్టర్లు మహేష్, సదానందంలతో ఈ ఈ శ్రీకాంత్, సానిటరీ జవాన్లు పలువురు పాల్గొన్నారు.

## ది ప్యారడైజ్ మూవీలో మోహన్‌బాబు




కథానాయకుడు నాని - దర్శకుడు శ్రీకాంత్ ఓదెల మరోసారి ది ప్యారడైజ్ మూవీలో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమైన విషయం తెలిసిందే. 'ది ప్యారడైజ్' అంటూ విభిన్న కథతో రానున్నారు. ఈ సినిమాలో అగ్ర నటుడు మోహన్ బాబు ఉన్నట్లు ఎప్పటినుంచో వార్తలు వస్తోన్న విషయం తెలిసిందే. తాజాగా ఆయన లుక్‌ను రిలీజ్ చేశారు. ఇందులో మోహన్‌బాబు 'శికంజ మాలిక్'గా కనిపించనున్నట్లు తెలుపుతూ పోస్టర్ విడుదల చేశారు. షర్ట్ లేకుండా గన్, కత్తి పట్టుకుని సిగార్ కాలుస్తూ రగ్గడ్ లుక్‌లో మోహన్‌బాబు కనిపిస్తున్నారు. ఆయన పవర్‌ఫుల్ విలన్‌గా నటిస్తున్నట్లు- చిత్రబృందం తెలిపింది. ఇక ఇందులో నాని కూడా ఇప్పటివరకూ చూడని డిఫరెంట్ లుక్‌లో కనిపించనున్న విషయం తెలిసిందే. నాని 'జడల్' పాత్రలో కనిపించనున్నారు. వచ్చే ఏడాది మార్చి 26న ఈ సినిమా ప్రేక్షకులను పలకరించనుంది. తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, బెంగాలీతోపాటు-... మొత్తం 8 భాషల్లో ఈ సినిమా ప్రేక్షకుల ముందుకురానుంది. తిరుగుబాటు-, నాయకత్వంతో పాటు- తల్లీకొడుకుల అనుబంధం కథకు కీలకంగా నిలవనున్నట్లు- ఇప్పటివరకూ విడుదలైన ప్రచార చిత్రాలు చూస్తే అర్థమవుతుంది.

## ట్రిపుల్ ఎక్స్..సీక్వెల్‌లో దీపికా పడుకొణె



తుపాకులు.. అమ్మాయిలు.. రెండూ ఒకటే. ధైర్యంగా ప్రపంచాన్ని ఎదుర్కొంటాయి అంటూ 'ట్రిపుల్ ఎక్స్: రిటర్న్ ఆఫ్ జాండర్ కేజ్' అనే తన తొలి హాలీవుడ్ సినిమాతో అదరగొట్టింది బాలీవుడ్ తార దీపికా పదుకొణె. డీజే కరుసో తెరకెక్కించారు. ఈ స్పై యాక్షన్ చిత్రంలో విన్ డీసెల్, నినా డోబ్రేవ్, రూబీ రోజ్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. 2017లో విడుదలై భారీ వసూళ్లతో రికార్డు సృష్టించిన ఈ సినిమాకు ఇప్పుడు సీక్వెల్ రాబోతున్నట్లు- తెలుస్తోంది. ఇందులో కూడా దీపికా పదుకొణె భాగం కానున్నట్లు- సమాచారం. ఈ కొనసాగింపు సినిమా చిత్రీకరణను దీపిక కోరిక మేరకు ముంబయిలో ప్రారంభించాలని సన్నాహాలు చేస్తుంది చిత్రబృందం. తన కుమార్తె కోసం ఆమె ఈ నిర్ణయం తీసుకుంది. త్వరలో దీనికి సంబంధించిన వివరాల్ని అధికారికంగా వెల్లడించనున్నారని దీపిక సన్నిహిత వర్గాలు తెలిపాయి. మరి మరోసారి హాలీవుడ్‌లోకి అడుగుపెట్టనున్న ఆమె సందడి ఎలా ఉంటుందో చూడాలంటే కొన్ని రోజులు ఎదురు చూడాల్సిందే.



# ఈ అవకాశం కలలో కూడా ఊహించలేదు


**కాంతారా చాప్టర్-1 నటి రుక్మిణీ వసంత్**




'కాంతార చాప్టర్ 1'లో నటించే అవకాశం వస్తుందని నేను కలలో కూడా ఊహించలేదని నటి రుక్మిణీ వసంత్ అన్నారు. 'కాంతార చాప్టర్ 1'తో ప్రేక్షకులను పలకరించేందుకు సిద్ధమయ్యారు నటి రుక్మిణి వసంత్. రిషబ్ శెట్టి స్వీయ దర్శకత్వంలో రానున్న ఈ చిత్రం అక్టోబర్ 1న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ నేపథ్యంలో వరుస ఇంటర్వ్యూలతో బిజీగా ఉన్నారు. నేను నటించిన 'సప్తసాగరాలు దాటి', 'ఏస్' చిత్రాలను రిషబ్ శెట్టి చూశారు. వాటి ప్రీమియర్స్‌కు వచ్చి నా నటనను మెచ్చుకున్నారు. ఇదంతా ఆయన నా ప్రీమియర్స్ చూసి ఇందులో ఛాన్స్ ఇచ్చారని నేను భావిస్తున్నా. కాంతార టీ-మ్ నాకు ఫోన్ చేసి ఇందులో భాగం



అవుతారా అని అడిగినప్పుడు నా ఆనందాన్ని మాటల్లో వర్ణించలేను. ఈ సినిమా 4,5 శతాబ్దాల మధ్య జరిగే కథ. అప్పటి పరిస్థితులకు తగినట్లు- వాటిని అర్థం చేసుకుంటూ నటించాలి. అలాగే దీనికోసం గుర్రపు స్వారీ, కత్తి యుద్ధంలలో శిక్షణ పొందడం ఎంతో సరదాగా అనిపించింది. కొన్ని యాక్షన్ సన్నివేశాలు చేశానని



రుక్మిణి తెలిపారు. కొన్ని సందర్భాల్లో రిషబ్ శెట్టిని చూసి ఆశ్చర్యపోయినట్లు- తెలిపారు. నటు-డిగా, దర్శకుడిగా ఆయన ప్రతి విషయాన్ని క్షుణంగా పరిశీలిస్తారని ప్రశంసలు కురిపించారు. ఇక తాను ఎన్టీఆర్ - ప్రశాంత్ నీల్ కాంబోలో రానున్న సినిమా, యశ్ టాక్సిక్ గురించి ఇప్పుడే ఏం చెప్పలేనని అన్నారు. తాను కెరీర్‌లో ఏ ఆఫర్‌నూ వదులుకోలేనని చెప్పారు.

# తుదిదశకు ది రాజాసాబ్ మూవీ చిత్రీకరణ

**1న ట్రైలర్ విడుదల చేసే ఛాన్స్**

ప్రభాస్ కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం ది రాజా సాబ్ మారుతి దర్శకత్వంలో రాబోతుండగా.. పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వప్రసాద్ ఈ సినిమాను నిర్మిస్తున్నాడు. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుం టున్న ఈ చిత్రాన్ని డిసెంబర్5 ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నారు మేకర్స్. ఇప్పటికే ఈ సినిమా నుంచి టీజర్‌ను విడుదల చేసిన చిత్రబృందం తాజాగా ట్రైలర్‌ను విడుదల చేయబోతుందని తెలుస్తుంది. ఈ సినిమా ట్రైలర్‌ను దసరా కానుకగా.. అక్టోబర్ 1 న విడుదల చేయబోతున్నట్లు- సమాచారం. దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ఈ సినిమాలో ప్రభాస్ సరసన నిధి అగర్వాల్, మాళవిక మోహనన్, రిద్ధి కుమార్ కథానాయికలుగా నటించారు. బాలీవుడ్ స్టార్ సంజయ్ దత్ కీలక పాత్ర పోషించారు. సప్తగిరి వీటీ-వీ గణేష్, ప్రభాస్ శ్రీనుతో పాటు- బొమ్మన్ ఇరానీ తదితరులు ఇతర కీలక పాత్రలలో కనిపించనున్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకం మీద టీ-జీ విశ్వప్రసాద్, ఆయన కుమార్తె కృతి ప్రసాద్ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.




## పాకిస్థాన్ ఫైనల్ లో ఓడితే 1.30 కోట్ల నష్టం


ఆసియా కప్ 2025లో ఇప్పటికే ఆరుసార్లు విజయం సాధించిన టీం ఇండియా.. ఇప్పుడు పాకిస్థాన్‌పై మరో విజయం సాధించాలని ఆసక్తిగా ఉంది. రెండు జట్ల మధ్య ఫైనల్ పోరు సెప్టెంబర్ 28న దుబాయ్‌లో జరగనుంది. ఈ టోర్నమెంట్‌లో భారత్ రెండుసార్లు పాకిస్థాన్‌ను ఓడించింది. ఇప్పుడు భారత జట్టు పాకిస్థాన్‌పై హ్యాట్రిక్ విజయాలు సాధించడానికి సిద్ధమవుతోంది. పాకిస్థాన్ ఫైనల్ మ్యాచ్‌లో ఓడిపోతే దాదాపు రూ.1.30 కోట్ల నష్టాన్ని చవిచూడాల్సి రావొచ్చు. ఈ సమయంలో, టీం ఇండియా ఓపెనింగ్ బ్యాట్స్‌మన్ అభిషేక్ శర్మకు రూ.75 లక్షలు సంపాదించే గొప్ప అవకాశం ఉంది. 2025 ఆసియా కప్ గెలిచిన జట్టుకు భారీ మొత్తంలో నగదు అందుతుంది. 2023 ఆసియా కప్‌తో పోలిస్తే ప్రైజ్ మనీ 50 శాతం పెరిగిందని నివేదికలు సూచిస్తున్నాయి.

గెలిచిన జట్టుకు దాదాపు రూ. 2.6 కోట్లు (260 మిలియన్స్), ఓడిపోయిన జట్టుకు రూ. 1.3 కోట్లు (130 మిలియన్స్) అందుతాయని నివేదికలు సూచిస్తున్నాయి. ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్ అవార్డు గెలుచుకున్న ఆటగాడికి రూ. 50 లక్షలు అందుతాయి. ఇంకా, ఫైనల్‌లో ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డుకు రూ. 20 లక్షలు అందుతాయి. బెస్ట్ బౌలర్, బెస్ట్ బ్యాట్స్‌మన్‌కు ఒక్కొక్కరికి రూ. 25 లక్షలు అందుతాయి. అయితే, ఆసియా క్రికెట్ కౌన్సిల్ ఈ మొత్తాన్ని ధృవీకరించలేదు. ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్ రేసులో టీం ఇండియా ఓపెనర్ అభిషేక్ శర్మ ముందున్నాడు. 2025 ఆసియా కప్‌లో అత్యధిక పరుగులు చేసిన అభిషేక్ శర్మ, ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్‌కు బలమైన పోటీదారుగా పరిగణిస్తున్నాడు. శర్మ ఇప్పటివరకు టోర్నమెంట్‌లో ఆరు మ్యాచ్‌లు ఆడి, 51.50 సగటుతో 309 పరుగులు చేశాడు. వాటిలో మూడు హాఫ్ సెంచరీలు ఉన్నాయి. శ్రీలంక ఓపెనర్ పాతుమ్ నిస్సాంక ఆరు మ్యాచ్‌ల్లో 43.50 సగటుతో 261 పరుగులు చేసి రెండవ స్థానంలో ఉన్నాడు. ఇందులో ఒక సెంచరీ, రెండు అర్ధ సెంచరీలు ఉన్నాయి. అభిషేక్ శర్మకు ఉత్తమ బ్యాట్స్‌మన్ అవార్డు ఖాయమైంది. అతను ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్‌గా కూడా ఎంపికయ్యే అవకాశం ఉంది. ఫైనల్ మ్యాచ్‌లో దాదాపు రూ. 75 లక్షలు (సుమారు %వి%7.5 మిలియన్లు) సంపాదిస్తాడు. అయితే, కుల్దీప్ యాదవ్ అభిషేక్‌కు ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్ అవార్డు కోసం గట్టి పోటీ ఇస్తున్నాడు. ఇప్పటివరకు టోర్నమెంట్‌లో అతను అత్యధిక వికెట్లు తీసుకున్నాడు. ఇప్పటివరకు ఆరు మ్యాచ్‌ల్లో 13 వికెట్లు తీసిన టీం ఇండియా స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ ఉత్తమ బౌలర్ అవార్డును గెలుచుకునే అవకాశం ఉంది. యుఎఇకి చెందిన జునైద్ సిద్ధిఖీ తొమ్మిది వికెట్లతో రెండవ స్థానంలో ఉన్నాడు. పాకిస్తాన్ ఫాస్ట్ బౌలర్ షాహీన్ షా అఫ్రిది ఆరు మ్యాచ్‌ల్లో తొమ్మిది వికెట్లు తీసి జాబితాలో మూడవ స్థానంలో ఉన్నాడు. ఈ జాబితాలో అతను రెండవ స్థానంలో నిలిచే అవకాశం ఉంది.

# శరవేగంగా లెనిన్ చిత్రీకరణ

**శ్రీలీల ప్లేస్‌లో భాగ్యశ్రీ బోర్సే**





అఖిల్ అక్కినేని హీరోగా వస్తున్న చిత్రం లెనిన్. వినరో భాగ్యం విష్ణు కదా ఫేమ్ మురలీ కిషోర్ అబ్బూరి దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది.ఈ సినిమాను ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంట్టంల్గ÷న్మెంట్స్ బ్యానర్ పై నాగవంశీ నిర్మిస్తున్నారు. ఆ మధ్య రిలీజ్ లెనిన్ గ్లిమ్స్ సినిమాపై ఆడియెన్స్ లో క్యూరియాసిటిని పెంచింది. అలాగే ఈ సినిమాలో హీరోయిన్ గా మొదట శ్రీలీలను తీసుకున్నారు మేకర్స్. కొంత పోర్షన్ షూటింగ్ కూడా చేసారు. కానీ బాలీవుడ్ సినిమా కోసం లెనిన్ కు డేట్స్ ఇవ్వడంలో డిలే చేస్తుండడంతో ఆమెను ఈ సినిమా నుండి తప్పించి ఆ పోర్షన్ ను రీ షూట్ చేసారు మేకర్స్. శ్రీలీలతో కేవలం ఎనిమిది రోజుల షూట్ మాత్రమే చేసారు. ఆమె ప్లేస్ లో భాగ్యశ్రీ బోర్స్ ని అఖిల్ సరసన హీరోయిన్ గా తీసుకున్నారు. భారీ బడ్జెట్ పై తెరకెక్కుతున్న ఈ యాక్షన్ డ్రామా ఇప్పటికే 80శాతం షూటింగ్ పూర్తయింది, చివరి షెడ్యూల్ ఈ నెలలో ప్రారంభమవుతుంది. -క్లైమాక్స్ సన్నివేశాలతో పాటు- ప్యాచ్ వర్క్ ను అక్టోబర్ నాటికి ఫినిష్ చేసేలా షెడ్యూల్ ప్లాన్ చేసారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఈ ఏడాది రిలీజ్ చేయాలని భావిస్తున్నారు. వినిపిస్తున్న సమాచారం ప్రకారం ఈ ఏడాది నవంబరు 17న లెనిన్ ను రిలీజ్ చేసే ఆలోచనలో ఉన్నట్టు- తెలుస్తోంది. అందుకు అనుగుణంగానే షూటింగ్ ను జెట్ స్పీడ్ లో చేస్తున్నారు మేకర్స్. ఈ సినిమాతో ఎలాగైనా హిట్ కొట్టాలని అఖిల్ పట్టుదలగా ఉన్నాడు.

# గాడ్ ఆఫ్ ఫియర్...దేవర-2 పై అధికారిక ప్రకటన




యంగ్ -టైగర్ ఎన్టీఆర్ హీరోగా కొరటాల శివ దర్శకత్వంలో వచ్చిన చిత్రం దేవర. గతేడాది సెప్టెంబర్ 27న రిలీజ్ అయిన ఈ సినిమా బ్లాక్ బస్టర్ హిట్ గా నిలిచింది. రూ. 500 కోట్లకు పైగా వసూళ్లు సాధించి కొరటాలకు సూపర్ కంబ్యాక్ సినిమాగా నిలిచింది. అలాగే బాలీవుడ్ హాట్ బ్యూటీ- జాన్వీ కపూర్ కు టాలివుడ్ లో తొలి సినిమాతోన బ్లాక్ బస్టర్ ను తన ఖాతలో వేసుకుంది. రాజమౌళి సెంటిమెంట్ ను సైతం బ్రేక్ చేసిన హీరోగా ఎన్టీఆర్ సెన్సేషన్ చేసారు. కాగా ఈ సినిమాకు సీక్వెల్ ఉంటుందని గతంలోనే ప్రకటించారు. అయితే ఎన్టీఆర్ లైనప్ ను పరిశీలిస్తే దేవర 2 ఉండదనే చర్చ నడించింది. కానీ ఎట్టి పరిస్థితుల్లో దేవర 2 ఉంటుందని ప్రకటించడంతో ఫ్యాన్స్ ఫుల్ ఖుషి అయ్యారు. ఇదిలా ఉండగా నేడు ఈ సినిమా రిలిజ్ అయి సంవత్సరం అయిన సందర్భంగా దేవర 2 గురించి కీలక ప్రకటన చేసారు మేకర్స్. ఈ సారి గాడ్ ఆఫ్ ఫియర్ రాబోతున్నాడు దేవర 2 కు రెడీ అవండి అని అఫీషియల్ గా అనౌన్స్ చేశారు. ఈ ప్రకటనతో నందమూరి ఫ్యాన్స్ జోష్ రెట్టింపయింది. ఎన్టీఆర్ ప్రస్తుతం ప్రశాంత్ నీల్ సినిమా షూటింగ్ లో బిజీగా ఉన్నారు. ఆ తర్వాత జైలర్ డైరెక్టర్ నెల్సన్ తో సినిమా చేయాల్సి ఉంది. అలాగే త్రివిక్రమ్ తో కూడా సినిమా చేయబోతున్నాడు. మరి ఈ గ్యాప్ లో దేవర 2 ను ఎన్టీఆర్ ఎప్పుడు స్టార్ట్ చేస్తాడో చూడాలి. మరోవైపు దర్శకుడు కొరటాల దేవర 2 స్క్రిప్ట్ వర్క్ ను ఫినిష్ చేసే పనిలో ఉన్నాడు.




# నేడు భారత్, పాకిస్థాన్ జట్ల మధ్య ఫైనల్

జట్టు విజయానికి కీలకం కానున్న ముగ్గురు ఆటగాళ్ళు




ఆసియా కప్ చివరి దశకు చేరుకుంది. భారత్, పాకిస్థాన్ మధ్య ఈ టోర్నీ ఫైనల్ మ్యాచ్ నేడు జరగనుంది. ఈ క్రమంలో ఈ ముగ్గురు ఆటగాళ్లు బాగా ఆడితేనే పాకిస్థాన్ పై జరిగే ఆసియా కప్ ఫైనల్ లో భారత్ గెలుస్తుందని చెబుతారు. ఆసియా కప్ 2025 సిరీస్ చివరి దశకు చేరుకుంది. సెప్టెంబర్ 9న ప్రారంభమైన ఆసియా కప్ నేటితో ముగుస్తుంది. భారత్, పాకిస్థాన్ జట్లు ఫైనల్‌కు చేరిన సంగతి తెలిసిందే. ఇప్పటి వరకు జరిగిన లీగ్ మ్యాచ్‌ల్లో పాకిస్థాన్ జట్టును రెండుసార్లు టీమ్‌ఇండియా మట్టికరిపించింది. బంగ్లాదేశ్, శ్రీలంక టీమ్స్ ఇప్పటికే టోర్నీ నుంచి నిష్క్రమించాయి. నేడు జరగనున్న ఫైనల్ మ్యాచ్ లో పాకిస్థాన్‌తో టీమ్‌ఇండియా తలపడనుంది. ఈ మ్యాచ్ నేటి రాత్రి 8 గంటలకు ప్రత్యక్ష ప్రసారం కానుంది. ప్రస్తుతం జరుగుతున్న ఆసియా కప్‌లో భారత్, పాకిస్థాన్ రెండుసార్లు తలపడ్డాయి. రెండు సార్లు, భారతదేశం రెండవ స్థానంలో బ్యాటింగ్ చేసి ఎటువంటి ఒత్తిడి లేకుండా సులభంగా గెలిచింది. ఈ విషయంలో భారతదేశం వరుసగా మూడవ ఆదివారం పాకిస్తాన్‌తో తలపడనుంది. ఈ సిరీస్‌లో పాకిస్తాన్ చాలా సాధారణ ప్రదర్శన కనబరిచినప్పటికీ, %ు%20 మ్యాచ్‌లలో ఏదైనా జరగవచ్చు కాబట్టి ఫైనల్‌పై అంచనాలు ఎక్కువగా ఉన్నాయి. ఆ విషయంలో భారత జట్టు గతంలో ఆడిన రెండు మ్యాచ్‌ల మాదిరిగా ఇది అంత సులభం కాదని చాలా మంది అంటున్నారు. అభిషేక్ శర్మ, తిలక్ వర్మ, హార్దిక్ పాండ్యా గాయపడినట్లు వార్తలు వస్తున్నందున , ఎవరు ఆడతారనేది పెద్ద ప్రశ్న. అలాంటప్పుడు, రేపటి ఫైనల్‌లో భారత జట్టు విజయానికి ఈ ముగ్గురు ఆటగాళ్ళు కీలకం అవుతారు. ఆ ముగ్గురు బాగా ఆడకపోతే, భారతదేశం ఓడిపోయే అవకాశాలు పెరుగుతాయి. ఓపెనింగ్ పొజిషన్‌లో ఆడుతున్న సంజూ శామ్‌సన్, ఈ సిరీస్‌లో నంబర్ 5 ఆటగాడిగా కొత్త స్థానంలో ఆడనున్నాడు. శ్రీలంకతో జరిగిన గత మ్యాచ్‌లో తన సాధారణ దూకుడు ఆటను ఆడిన తర్వాత అతని ఆత్మవిశ్వాసం పెరిగింది. భారత జట్టు మిడిల్ ఆర్డర్ పరుగులు చేస్తేనే పాకిస్థాన్‌పై పెద్ద స్కోరు సాధించగలదు. ఛేజింగ్‌తో పాటు, పాకిస్థాన్‌ను నియంత్రించగల లక్ష్యాన్ని నిర్దేశించడం మిడిల్ ఆర్డర్ డ్యూటీ కూడా. కాబట్టి, రేపటి మ్యాచ్‌లో సంజు సామ్సన్ పెద్ద పరుగులు సాధించాల్సి ఉంటుంది. కెప్టెన్ సూర్యకుమార్ గత కొన్ని సిరీస్‌లలో స్థిరంగా ఆటను కనబరచడం లేదు. సమస్య ఏమిటంటే అతను తనకు సాధారణంగా ఉండే షాట్లను కొట్టలేకపోయాడు. అసాధారణ ఆటగాడిగా పేరుగాంచిన సూర్యకుమార్ ప్రస్తుతానికి ఆ షాట్లను కొట్టడానికి ఇబ్బంది పడుతున్నట్లు చూడటం కష్టం. టాప్ ఆర్డర్‌లో అభిషేక్, శుభ్‌మాన్ విఫలమైతే పరుగులు సాధించాల్సి వస్తుంది. సూర్యకుమార్ కూడా నిరంతరం విఫలమైతే, అది పాకిస్థాన్‌కు అనుకూలంగా ఉంటుంది. మ్యాచ్‌లో బుమ్రా ఖచ్చితంగా ఆడతాడు. కానీ అర్ష్‌దీప్ సింగ్ ఆడటం సందేహాస్పదంగా ఉంది. భారత జట్టు ఆల్ రౌండర్‌ను వదులుకుంటేనే అర్ష్‌దీప్ సింగ్‌ను ప్లేయింగ్ ఎలెవన్‌లో చేర్చవచ్చు. అర్ష్‌దీప్ లేకుండా బుమ్రా మాత్రమే ఆడుతున్నట్లయితే, పవర్‌ప్లేలో బుమ్రా 3 ఓవర్లు బౌలింగ్ చేసే అవకాశం ఉంది. హార్దిక్ 1, అక్షర్ 1, బుమ్రా 3, వరుణ్ 1 కలయికతో భారత జట్టు పవర్‌ప్లేలో బౌలింగ్ చేస్తోంది. ఇందులో హార్దిక్ 2 ఓవర్లు బౌలింగ్ చేయగలడు. అదే సమయంలో, వారు శ్రీలంక మ్యాచ్‌లో పవర్‌ప్లేలో బౌలింగ్ చేయని వరుణ్ చక్రవర్తిని పవర్‌ప్లేలో బౌలింగ్ చేస్తారు. రేపు పవర్‌ప్లేలో వరుణ్ చక్రవర్తి బౌలింగ్ చేసినా చేయకపోయినా, అతను నిలకడగా పరుగులు ఇచ్చి 2-3 మిడిల్ ఆర్డర్ వికెట్లు తీస్తే, భారత జట్టు గెలవడం ఖాయం.

# అభిషేక్, హార్దిక్‌కు గాయాలు!




ఆసియా కప్ 2025 ఫైనల్‌లో భారత్ పాకిస్థాన్‌తో ఆదివారం తలపడనున్న నేపథ్యంలో టీమ్‌ఇండియాకు గాయాల రూపంలో ఊహించని షాక్ తగిలినట్లు వార్తలు వస్తున్నాయి. భారత్‌కు కీలకమైన ఇద్దరు ఆటగాళ్లు ఓపెనర్ అభిషేక్ శర్మ, స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్య గాయాల కారణంగా ఇబ్బందులు పడుతున్నారని సమాచారం. అయితే వీరిద్దరూ ఫైనల్‌కు అందుబాటులో ఉంటారని బౌలింగ్ కోచ్ మోర్నీ మోర్కెల్ తెలిపారు. శ్రీలంకతో జరిగిన సూపర్ 4 చివరి మ్యాచ్‌లో భారత్ విజయాన్ని ఖాతాలో వేసుకుంది. అయితే ఆ మ్యాచ్‌లో అభిషేక్ శర్మ ఫీల్డింగ్‌కు రాకపోవడం, హార్దిక్ పాండ్య కేవలం ఒక్క ఓవర్ మాత్రమే వేసి అటుపై బౌలింగ్‌కు రాకపోవడం అభిమానుల్లో సందేహాలు రేకెత్తించింది. దీనిపై స్పష్టతనిచ్చిన మోర్కెల్, చిన్నపాటి క్రాంప్స్ వల్లే ఇలాంటి పరిస్థితి తలెత్తిందన్నారు. 'హార్దిక్‌కు దుబాయ్ వాతావరణం ఇబ్బందిగా మారింది. కండరాలు పట్టేయడంతో మళ్లీ బౌలింగ్ చేయలేదు. కానీ అది పెద్ద గాయం కాదు. అభిషేక్ కూడా క్రాంప్స్ కారణంగానే ఫీల్డింగ్‌కు రాలేకపోయాడు. వీరిద్దరూ త్వరగానే కోలుకుని ఫైనల్ కోసం సిద్ధంగా ఉంటారు' అని మోర్కెల్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఇదిలా ఉండగా, ఫైనల్ మ్యాచ్‌కు కేవలం ఒక్కరోజు మాత్రమే గ్యాప్ ఉండటంతో ప్రత్యేకమైన ట్రైనింగ్ సెషన్ ఏర్పాటు చేయడం లేదని, ఆటగాళ్లకు మసాజ్, రిలాక్సేషన్ సెషన్లు మాత్రమే ఉంటాయని మోర్కెల్ చెప్పారు. పాకిస్థాన్‌కు భారత్ కంటే అదనంగా ఒక రోజు విశ్రాంతి దక్కిన నేపథ్యంలో, టీమ్?ఇండియా ఆటగాళు ఎక్కువగా శ్రమపడకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఇదే పరిస్థితి కొనసాగితే ఫైనల్ మ్యాచ్‌లో భారత్ పూర్తిస్థాయిలో బరిలో దిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. అభిమానులు మాత్రం అభిషేక్, హార్దిక్‌లు ఫిట్‌గా ఉండాలని ఆశిస్తున్నారు. క్రికెట్?లో భారత్? పాక్? మ్యాచ్?కు ఉన్న క్రేజే వేరు. అదే మల్టీనేషనల్? టోర్నమెంట్?లో ఈ దాయాదులు ఫైనల్?లో తలపడితే అంతే సగతులు ఇక. ఆసియా కప్?లో భాగంగా సెప్టెంబర్? 28న ఆదివారం భారత్?- పాక్? టైటిల్? ఫైట్?లో తలపడనున్నాయి. అయితే ఆసియా కప్?నకు చాలా పెద్ద చరిత్రే ఉంది. 1984లో ఈ టోర్నమెంట్?ను తొలిసారి నిర్వహించగా, అప్పటినుంచి దాదాపు 16 ఎడిషన్?లు పూర్తి చేసుకుంది. ప్రతీ ఎడిషన్?లో భారత్?- పాక్? గ్రూప్? స్టేజ్, సూపర్? 4 దశలో తలపడ్డాయి. ఇందులో భారత్? అత్యధిక సార్లు ఆధిపత్యం ప్రదర్శించింది. కానీ, ఏ ఎడిషన్?లో కూడా భారత్?- పాక్? ఫైనల్?లో తలపడలేదు. గడిచిన 41 ఏళ్లలో ఆసియా కప్? ఫైనల్?లో ఇరుదేశాలు తలపడడం ఇదే తొలిసారి. దీంతో ఈ మ్యాచ్? పట్ల క్రికెట్? అభిమానుల్లో ఆసక్తి రేకెత్తింది. పహల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్ అనంతరం పరిణామాల నేపథ్యంలో ఇలాంటి టోర్నమెంట్?లో పాక్?ను తుదిపోరులో ఓడించి టైటిల్ నెగ్గడం టీమ్‌ఇండియాకు ఫుల్ కిక్ ఇస్తుందని నెటిజన్లు అభిప్రాయపడుతున్నారు.

# కుల్దీప్ యాదవ్ అద్భుతమైన ఫామ్



ప్రస్తుతం జరుగుతున్న ఆసియా కప్ 2025లో భారత స్టార్ స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ అద్భుతమైన ఫామ్‌లో ఉన్నాడు. సూర్యకుమార్ యాదవ్ నాయకత్వంలోని టీమిండియా ఈ టోర్నమెంట్‌లో అజేయంగా దూసుకుపోతోంది. ఫైనల్‌లో పాకిస్తాన్‌తో తలపడనుంది. శ్రీలంకతో జరిగిన చివరి సూపర్ ఫోర్ మ్యాచ్‌లో భారత్ విజయం సాధించడంలో కుల్దీప్ కీలక పాత్ర పోషించాడు. ప్రస్తుతం జరుగుతున్న ఆసియా కప్ 2025లో భారత స్టార్ స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ తన అద్భుతమైన ఫామ్‌తో అందరినీ ఆకట్టుకుంటున్నాడు. సూర్యకుమార్ యాదవ్ నాయకత్వంలోని టీమిండియా ఈ టోర్నమెంట్‌లో ఏ ఒక్క మ్యాచ్ కూడా ఓడిపోకుండా దూసుకుపోతోంది. ఫైనల్‌లో చిరకాల ప్రత్యర్థి పాకిస్తాన్‌తో టైటిల్ కోసం తలపడనుంది. శ్రీలంకతో జరిగిన చివరి సూపర్ ఫోర్ మ్యాచ్‌లో బ్లూ టీమ్ ఒక సంచలన విజయాన్ని నమోదు చేసుకుంది. ఈ మ్యాచ్ సూపర్ ఓవర్‌కు దారితీసింది, అక్కడ భారత్ మూడు పరుగులు ఛేదించి విజయం సాధించింది. శ్రీలంకపై భారత్ సాధించిన ఈ విజయంలో ప్రధాన హైలైట్‌లలో ఒకటి స్టార్ స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ అద్భుత ప్రదర్శన. నాలుగు ఓవర్లు బౌలింగ్ చేసిన కుల్దీప్, 31 పరుగులు ఇచ్చి ఒక వికెట్ పడగొట్టాడు. ఈ ప్రదర్శనతో 30 ఏళ్ల కుల్దీప్, ప్రస్తుత ఆసియా కప్ 2025లో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా నిలిచాడు.ఈ మ్యాచ్‌కు ముందు కుల్దీప్, అబ్జద్ జావేద్ చెరో 12 వికెట్లతో టోర్నమెంట్‌లో సంయుక్తంగా అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌లుగా ఉన్నారు. అయితే, శ్రీలంక మ్యాచ్‌లో కుల్దీప్ తీసిన ఒక వికెట్‌తో అతని మొత్తం వికెట్ల సంఖ్య 13కి చేరుకుంది, దీంతో అతను ఇప్పుడు ఒంటరిగా టాప్ స్థానంలో ఉన్నాడు. ఫైనల్‌లో కూడా కుల్దీప్ మాయాజాలం కొనసాగితే, భారత్‌కు తిరుగుండదు.2025 ఆసియా కప్ చివరి గేమ్ అయిన శ్రీలంకపై సూపర్-ఓవర్ విజయం సాధించిన తర్వాత, భారత కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ తన జట్టు ప్రదర్శనపై మాట్లాడారు. ఇరు జట్లు చెరో 202 పరుగులు చేసిన తర్వాత, మ్యాచ్ సూపర్ ఓవర్‌కు దారితీసింది. అక్కడ భారత్ మూడు పరుగులు ఛేదించి విజయం సాధించింది.మ్యాచ్ అనంతరం జరిగిన ప్రెజెంటేషన్ వేడుకలో సూర్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ.. "ఇది ఫైనల్ మ్యాచ్ లా అనిపించింది. రెండవ ఇన్నింగ్స్‌లో ఫస్ట్ హాఫ్ తర్వాత మా అబ్బాయిలు చాలా అద్భుతమైన నైపుణ్యాన్ని చూపించారు. దీన్ని సెమీ-ఫైనల్ లాగా ఆడమని వారికి చెప్పాను. అందరినీ దగ్గరగా ఉంచండి, మంచి ఎనర్జీతో ఆడండి, ఆపై ఏం జరుగుతుందో చూద్దాం అన్నాను. విజయం సాధించినందుకు సంతోషంగా ఉంది" అని అన్నారు. సూర్యకుమార్ మాటలు జట్టులో ఉన్న ఆత్మవిశ్వాసాన్ని, చివరి వరకు పోరాడే స్ఫూర్తిని స్పష్టం చేస్తున్నాయి.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609